




# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 100 వెల : 4 మంగళవారం 25 మార్చి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


## ఎంపిలకు భారీగా పెరిగిన వేతనాలు

### కనీసం నెలకు లక్ష పెంచిన కేంద్రం

**న్యూఢిల్లీ,మార్చి24:** పార్లమెంటు సభ్యుల వేతనాలను భారీగా పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే రోజువారీ భత్యాలను, ఎంపిల పెన్షన్లు కూడా భారీగానే పెంచారు. ఈ మేర కు నోటిపికేసన్ విడుదలయ్యింది. ఇప్పటికే ఎంపిల జీతభత్యాలపై విమర్శలు వస్తున్నా మరోమారు జీతాలను పెంచడం విశేషం. ద్రవ్యోల్బణ సూచీ ఆధారంగా ఎంపీల జీతాన్ని దాదాపు 24శాతం మేర పెంచారు. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే ప్రతి నెలా అందే వేతనాలు, పెన్షన్లను కూడా కేంద్రం పెంచింది. దీంతో ఒక్కో ఎంపీ వేతనం నెలకు రూ.లక్ష నుంచి రూ.1.24లక్షలకు పెరగనుంది. సిట్టింగ్ సభ్యుల రోజువారీ భత్యాన్ని రూ.2వేల నుంచి 2,500కు పెంచుతున్నట్లు అందులో పేర్కొంది. మాజీ పార్లమెంటు- సభ్యులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌ను రూ.25వేల నుంచి రూ.31వేలకు పెంచుతున్నట్లు నోటిఫికేషన్‌లో వెల్లడించింది. పెంచిన ఈ వేతనాలను 2023 ఏప్రిల్ 1 నుంచి వర్తింపజేస్తున్నట్లు తెలిపింది. పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో పెట్టుకని ఈ పెంపును వర్తింప చేశారు. దీంతో ఖజానాపై భారీగానే భారం పడనుంది.

## తానా సదస్సుకు

### సిఎం రేవంత్‌కు ఆహ్వానం



**హైదరాబాద్,మార్చి24:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా కాన్ఫరెన్స్ అమెరికాలో జూలై 3 నుంచి 5 వరకు జరగనున్నది. ఇందుకోసం ప్ర ముఖులను ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు సిఎం రేవంత్‌ను కూడా తానా ప్రతినిధులు ఆహ్వా నిం చారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి 24 వ తానా సదస్సుకు ఆహ్వానించారు.

### స్థానిక సంస్థ ఎమ్మెల్సీ ఉన్నిక

## షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్,మార్చి24:** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదలైంది. ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీ కాలం మే 1తో ముగియనున్న నేపథ్యంలో ఎన్ని కల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. మార్చి 28న నోటిఫికేషన్ విడుదలకానుంది. ఏప్రిల్ 4 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. అదే నెల 7న నామినేషన్లను పరిశీలించనున్నారు. నా మినేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 9 వరకు గడు వు ఉంటుంది. అదే నెల 23న పోలింగ్ నిర్వహించనున్నారు. 25న ఫలితాలు ప్రకటిస్తారు.

### అక్రిడేషన్లు మరో 3నెలలు

## పొడిగింపు

**హైదరాబాద్,మార్చి24:**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువును మరో మూడు నెలల పాటు పొడిగించారు. ఈ మేరకు సమాచారశ్ళాఖ కమిషనర్ హరీశ్ ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 30వ తేదీతో ముగి యనున్న అక్రిడేషన్ కార్డుల కాల పరిమితిని జూన్ 30వ తేదీ వరకు పొడిగించారు. అక్రిడేషన్ కార్డుల గడువును పొడిగించడం ఇది నాలుగోసారి. ఇప్పటికే అక్రిడేషన్ల పరిమితి, విధివిధానాలపై ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి ఓ నివేదిక సమర్పించారు.

## బెట్టింగ్ యాప్

### ఓనర్లపై కేసునమోదు

**హైదరాబాద్,మార్చి24 :** సంచలనం సృష్టిస్తోన్న బెట్టింగ్ యాప్స్ కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. యాప్ యజమానులే టార్గెట్‌గా పోలీసుల చర్యలు చేపట్టారు. ఇప్పటికే 19 మంది యాప్ ఓనర్లపై కేసులు నమోదు చేశారు. జం గిల్ రమ్మి డాట్ కామ్, ఏ 23, యోలో 247 ఫెయిర్ ప్లే, జీత్‌విన్, విబుక్, తాజ్ 77, వివి బుక్, ధనిబుక్ 365, మామ247, తెలుగు365, ఎస్365 జై365, జెట్‌ఎక్స్, పరిమ్యాచ్, తాజ్777బుక్, ఆంధ్రా365 యజ మానులపై కేసులు ఫైల్ అయ్యాయి. ఇల్లీగల్ బెట్టిoగ్‌కు నిర్వాహకులే బాధ్యులని ప్రాథమిక ఆధారాలు సేకరించారు.

## ఆర్ఎస్ఎస్ నీడలో దేశీయ విద్య

### జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో రాహుల్

**లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు**

**న్యూఢిల్లీ,మార్చి 24:** భారతీయ విద్యావ్యవస్థను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ నాశనం చేస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ఎన్ఇపి 2020, యుజిసి ముసాయిదా నిబంధనలు, పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా ఎన్ఎస్‌యుఐ సోమ వారం ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో చేపట్టిన నిరసనలో రాహుల్‌గాంధీ పాల్గ న్నారు. విద్యార్థులనుద్దేశించి రాహు ల్‌గాంధీ మాట్లాడారు. మన విద్యావ్యవస్థ ఆర్ఎస్ఎస్ చేతుల్లోకి వెళితే దేశం నాశన మౌతుందని, ఉపాధి అంతరించిపోతుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ నామినేట్ చేసిన అభ్యర్థులే ఇప్పుడు దేశమంతటా యూనివర్శిటీ-ల్లో వైస్ ఛాన్సలర్లుగా ఉన్నారని, ప్రస్తుతం రాష్ట్ర యూనివర్శిటీ-ల్లోనూ విసిలను ఆర్ఎస్ఎస్




నామినేట్ చేస్తోందని అన్నారు. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం అతిపెద్ద సమస్యగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని రోజుల క్రితం ప్రధాని కుంభమేళా గురించి ప్రస్తావించారు, కానీ ఉపాధి గురించి మాత్రం మాట్లాడలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ యువతను నిరుద్యోగులుగా మార్చిందని మండిపడ్డారు.

## కోర్టుకెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

### మూల్యాంకనంలో నాణ్యత లేదని పిటిషన్

**పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు నోటీసులు**

**హైదరాబాద్,మార్చి 24:** గ్రూప్-1 అభ్యర్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష పేపర్లను రీవాల్యుయేషన్ జరిపించాలంటూ హైకోర్టులో అభ్యర్థులు పిటిషన్ వేశారు. మూల్యాంకనం లోపభూయిష్టంగా జరిగిందని పిటిషనర్లు తెలిపారు. 18 రకాల సబ్జక్టులుంటే 12 సబ్జక్టుల నిపుణులతోనే దిద్దించారన్నారు. 3 భాషల్లో పరీక్ష జరిగినా తగిన నిపుణులతో దిద్దించలేదని వెల్లడించారు. ఒకే మాధ్యమంలో నిపుణులైన వారితో రెండు భాషల పేపర్లు దిద్దించచారని.. దీంతో మూల్యాం కణంలో నాణ్యత కొరవడిందన్నారు. వివిధ ప్రభు త్వ శాఖల్లో 563 పోస్టుల భర్తీకి గాను.. గత ఏడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు గ్రూప్-1 పరీక్షలు జరిగాయి. ఈ మెయిన్స్‌కు 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ క్రమంలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని



పిటిషనర్లు తెలిపారు. పిటిషనర్ల వాదనలు విన్న హైకోర్టు.. టీ-జీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ వేయాలని టీజీపీఎస్సీని హైకోర్టు ఆదేశించింది. గ్రూప్-1 మెయిన్స్‌పై తదుపురి విచారణను హైకోర్టు ధర్మాసనం నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈనెలలోనే గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలతో పాటు- గ్రూప్-2, గ్రూప్-3 ఫలితాలను కూడా టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే.

# ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయకచర్యలు

## సిఎస్‌ను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి24:** ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనలో సహాయక చర్యలను కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు జరిగిన సహాయక చర్యల్లో పురోగతిపై సీఎం రేవంత్ సోమవారం మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టన్నెల్ వద్ద ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. అనంతరం అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. టన్నెల్ వద్ద సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని ప్రభుత్వ



ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. నిపుణుల కమిటీ సూచనలను తీసుకుంటూ కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు తీసుకుని రెస్క్యూ ఆపరేషన్‌లో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గర ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రిటైనింగ్ వాల్ కడుతుండగా 14వ కిలో మీటర్ వద్ద 3 మీటర్ల మేర పైకప్పు కుంగిపోయింది.. రిటైనింగ్ వాల్ కూలి టన్నెల్‌లో రింగులు విరిగిపడడంతో.. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ ఘటనలో 8 మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకుపోయారు. భారీగా బురద, నీరు ఉబకడంతో పాటు- ధ్వంసమైన టన్నెల్ బోరింగ్ మిషన్ పరికరాలు రెస్క్యూ ఆపరేషన్ ఛాలెంజింగ్‌గా మారాయి. అయినప్పటికీ సహాయక బృందాలు తీవ్రంగా కృషి చేసి ఘటన స్థలం వద్దకు చేరుకున్నాయి. టన్నెల్ వద్ద దాదాపు నెల రోజులుగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఎట్టకేలకు 16వ రోజు ఓ కార్మికుడి డెడ్ బాడీని వెలికితీశాయి.

## కాంగ్రెస్ అగ్రనేతలతో తెలంగాణ నేతల భేటీ

### మంత్రివర్గ విస్తరణ తదితర అంశాలపై చర్చ

**సిఎం రేవంత్, భట్టి తదితరుల రాక**

**న్యూఢిల్లీ,మార్చి 24:** కాంగ్రెస్ అగ్రనేతలతో సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తదితరులు భేటీ అయ్యారు. కాంగ్రెస్ ముఖ్య నేతలు ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఆ పార్టీ అగ్రనేతలతో భేటీ అయ్యారు. ఢిల్లీకి వెళ్లిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ కూడా ఉన్నారు. తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, కేబినెట్ విస్తరణపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించించినట్లు సమాచారం. మరోవైపు, తెలంగాణలో అమలవుతున్న కార్యక్రమాల పైనా ఏఐసీసీ అధిష్ఠానంలోని పెద్దలతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన



హామీలు, అమలు చేసినవి, పెండింగ్‌లో ఉన్నవాటిపై ఈ భేటీలో చర్చకు వచ్చినట్లు తెలుసతోంది. పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేస్తోందని వివరించినట్లు తెలుస్తోంది. ప్రధా నంగా మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల పందేరంపై ఢిల్లీ పెద్దలకు వివరించినట్లు తెలుస్తోంది. ఏడాదికి పైగా ఈ అంశం పెండింగ్‌లో ఉంది.

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిశాక ఉగాది నాటికి మంత్రివర్గ విస్తరణ పూర్తయ్యే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

## ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించేది లేదు

### నెలాఖరు వరకు 25శాతం రాయితీతో అమలు

- త్వరలోనే భూముల విలువ పెంపు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,మార్చి24:** ఎల్ఆర్ఎస్ గడువు పొడగించే ఆలోచన లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ పర్మిషన్ ఇప్పుడు కాకుండా ఇళ్ళు కట్టేటప్పుడు కావాలంటే అప్పుడు వందశాతం ఎల్ఆర్ఎస్ కట్టాల్సి ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్‌కు ఆశించిన మేర స్పందన ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ స్కీమ్‌పై మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎల్ఆర్ఎస్ స్కీమ్ గడువు మార్చ్ 31 వరకు ఉందని.. ఆలోపు చేసుకున్న వారికి 25 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని తెలిపారు. సోమవారం మీడియా ప్రతినిధులతో మంత్రి చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో భూవిలువలను పెంచబోతున్నామని తెలిపారు. త్వరలో భూ సర్వే కోసం ప్రతీ మండలానికి సర్వేయర్, డిప్యూటీ- సర్వేయర్‌ను నియమిస్తామని.. అలాగే లైసెన్డ్ సర్వేయర్‌లకు అవకాశం ఇస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది లైసెన్డ్ సర్వేయర్లు ఉన్నారని వీరికి శిక్షణ ఇచ్చి అవకాశం కల్పిస్తామన్నారు. సాదాబైనామాల విషయంలో కొత్త దరఖాస్తు లను స్వీకరించమని తేల్చి చెప్పారు. పాత దరఖాస్తులలో 13 లక్షల అప్లికేషన్లను గత ప్రభుత్వం తరస్కరించిందని దరఖాస్తు తిరస్కరణకు గురైనవారు అప్పిలేట్ ఆథారిటిలో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. కేంద్రం ప్రధాని అవాస్ యోజన కింద అర్బన్ ఏరియాలో 1 లక్ష 13 వేల ఇళ్లను మంజూరు చేశామని చెప్పారు. అర్బన్ ఏరియాలో కట్టే ఇళ్లకు కేంద్రం రూ.1.50 లక్షలు మాత్రమే ఇస్తుందని.. మిగతాది రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని తెలిపారు.

# పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీపై అధికారుల విచారణ

## పరీక్షా కేంద్రం చీఫ్ గోపాల్, డిపార్ట్‌మెంట్ అధికారి సస్పెండ్

**హైదరాబాద్,మార్చి24:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 21 నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే తొలి పరీక్ష రోజే.. ఎగ్జాం ప్రారంభమైన 10 నిమిషాలకే తెలుగు ప్రశ్నపత్రం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లీకేజ్ వ్యవహారంపై పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. నకిరేకల్ గురుకుల పాఠశాలలో తెలుగు ప్రశ్నపత్రం లీకైనట్లు అధికారులు ఇప్పటికే గుర్తించారు కూడా. అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని తొలుత తేల్చినా.. పోలీసులు విద్యాశాఖ అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకున్నప్పటికీ పరీక్ష సెంటర్లోకి ఫోన్ ఎలా వచ్చిందనే దానిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనలో ఇద్దరు అధికారులను విధుల నుంచి తొలగించారు. పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిం టెండెంట్ గోపాల్‌ను, డిపార్ట్ మెంటల్ అధికారి రామ్మో హన్‌రెడ్డిని సస్పెండ్ చేశారు. పరీక్ష కేంద్రం ఇన్విజిలేటర్‌గా ఉన్న టీజీటీ సుధారాణిని కూడా సస్పెండ్ చేశారు. అంతేకాకుండా ప్రశ్నాపత్రం ఇచ్చిన విద్యా ర్థిని కూడా



డీబార్ చేశారు. ఇప్పటికే ప్రశ్నపత్రం లీక్ కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. నిందితుల్లో ఓ బాలుడు, జిరాక్స్ కేంద్రం నిర్వాహకుడు ఉన్నా రు. పరీక్ష జరుగుతున్న గది వద్దకు బాలుడు గోడ దూకి వచ్చినట్లు తెలుస్తుంది. అనంతరం విద్యార్థి పరీక్ష రాస్తుండగా కిటికీలో నుంచి ప్రశ్నపత్రం ఫొటో తీసి, అనంతరం ఈ ప్రశ్నపత్రం కాపీని ఆ బాలుడు జిరాక్స్ కేంద్రంలో ఇచ్చినట్లు సమా చారం. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుల నుంచి 5 సెల్‌ఫోన్లు, జిరాక్స్ యంత్రం, కంప్యూటర్ స్వాధీనం చేసుకున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## పెండింగ్లో ఉన్న గ్రామ పంచాయతీ వర్కర్ల వేతనాలు

### చెల్లించాలని ప్రజావాణిలో వినతి పత్రం ఇచ్చిన ఐ ఎఫ్ టీ యు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**మార్చి 24.** గత మూడు నెలలుగా గ్రామపంచాయతీ వర్కర్ల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని వాటిని విడుదల చేయాలని కోరుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్ డిపిఓ వినతిపత్రం సమర్పించడం జరిగింది. గత మూడు నెలలుగా వేతనాలు లేకపోవడంతో గ్రామపంచాయతీ వర్కర్లు అర్ధ ఆకలితో అలమటిస్తున్నారని పరీక్షలు కావడంతో పిల్లల ఫీజులు కట్టాలని స్కూల్స్ ఒత్తిడి చేస్తున్నాయని వారన్నారు. అలాగే గ్రామ పంచాయతీ వర్కర్ల సమయపాలన కూడా మార్చాలని ఎండలు ఎక్కువ కావడంతో పని చేయలేక అలసిపోతున్నారని సమయపాలన మార్చాలని వారు కోరారు. అనంతరం డిపిఓ జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ సమస్యను తక్షణమే పరిష్కరిస్తామని ఇది మా దృష్టిలో కూడా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వర రావు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు సామెల్, రామ్ శెట్టి నరసింహారావు,ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కుంజ కృష్ణ లు పాల్గొన్నారు

## మతిస్థిమితం లేని యువకుడిని వాళ్ళ కుటుంబానికి అప్పజెప్పిన ముదిగొండ వినయ్ కుమార్

**గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**మార్చి 24.** నెల్లిపాక కు చెందిన సుపరిచితుడు ఎక్కడ ఆపద ఉన్న అక్కడ నేనుంటానంటూ ఈ సమాజానికి నా వంతు చేయగలిగింది నేను చేస్తానంటూ మంచి స్వభావం కలిగిన ముదిగొండ వినయ్ కుమార్ లక్ష్మీపురం అటవీ ప్రాంతం గుండా ప్రయాణిస్తున్న సమయంలో ఒక మతిస్థిమితం లేని యువకుడు నడిచి వస్తుండగా అతన్ని ఆపి పలకరించి ఎక్కడ మీది అని అడగగా మాది తిరుమల నేను భద్రాచలం రామయ్య దర్శనానికి వచ్చి తప్పిపోయాను అని చెప్పగా నీ దగ్గర ఫోన్ ఏమైనా ఉందా అని అడిగి ఫోన్ తీసుకొని వాళ్ళ అమ్మగారికి ఫోన్ చేయడం జరిగింది వాళ్ళ అమ్మగారు మరియు వాళ్ళ అన్నయ్య వీడియో కాల్ ద్వారా మాట్లాడి అతను మా తమ్ముడే నేను ఇప్పుడే బయలుదేరుతున్నాను అని చెప్పి బయలుదేరి తెల్లవారేసరికి భద్రాచలం చేరుకున్న వాళ్ళ బ్రదర్ ముని ప్రసాద్ వినాయక ఫోన్ చేసి భద్రాచలం నేను వచ్చాను అని చెప్పగా అక్కడ అంబేద్కర్ సెంటర్లో మా అన్న జీవి రామిరెడ్డి సిటీ స్టైల్ జిమ్ సెంటర్ ఉన్నది అక్కడ ఉండు నేను మీ తమ్ముడిని తీసుకొని వస్తానని చెప్పి తీసుకొని వచ్చి స్థానిక సిటీ స్టైల్ జిమ్ సెంటర్ నందు వాళ్ల బ్రదర్ ను అప్పగించడం జరిగింది. మతిస్థిమితం లేని యువకుడి పేరు బద్రి ముని దిలీప్ కుమార్, తండ్రి పేరు ముని కుమార్, తల్లి పేరు, అమ్ములు రాణి, వాళ్ల బ్రదర్ పేరు ముని ప్రసాద్ వీళ్ళు తిరుమల పైన డోర్ నెంబర్ 500 బాలాజీ నగర్ తిరుమలలో నివాసం ఉంటున్నారు కాగా వీరి షాప్ నెంబర్ కూడా పిఎసి 2 లో 3,4,11 షాపులు కూడా కలవని తెలిపారు. కాగా వినయ్ కుమార్ చేసిన మంచి పనికి స్థానిక ప్రజలందరూ కూడా ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## టీబీ నియంత్రణలో అందరూ భాగస్వాములు కావాలి:కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల** ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జిల్లాలో క్షయ (టీ.బీ.) నియంత్రణలో అందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. ప్రపంచ టీ.బీ దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలో సోమవారం నిర్వహించిన కార్య క్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై ప్రారంభించారు. ముందుగా టీబీ నియంత్రణ ప్రతిజ్ఞను ఉద్యోగుల అందరితో చేయించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు, నర్సింగ్ కళాశాలలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలకు కలెక్టర్ ప్రశంస పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. టీబీ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి టీబీ లక్షణాలు ఉన్నవారిని గుర్తించాలని, వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించాలని పేర్కొన్నారు. టీబీ పేషెంట్ల పేషెంట్ల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వైద్యం, మందులు ఇప్పించాలని కలెక్టర్ ఆదేశించారు. టీబీ రహిత గ్రామాలుగా శివంగాలపల్లె, అనంతపల్లి, రామన్నపేట, కంచర్లను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని కలెక్టర్ వెల్లడించారు. ఇందుకు కృషి చేసిన వైద్యులు, సిబ్బందిని అభినందించారు. మిగతా వైద్యులు, సిబ్బంది వీరిని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని పిలుపు ఇచ్చారు
కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్ ఓ రజిత, జీజీహెచ్ సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారిని మర్యాదపూర్వకంగా కలసిన జిల్లా ఎస్పీ.



**రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రిన్సి పాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ప్రేమలత గారిని సోమవారం రోజున కోర్ట్ ప్రాంగణంలో మర్యాదపూ ర్వకంగా కలిసి పులమొక్క అందజేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపీఎస్ గారు. ఈ సందర్భంగా ఇరువ్రురు అధికారులు పెండింగ్లో ఉన్న కేసుల వివరాలతో పాటు గా ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కరించి నేరస్థులకు శిక్షలు పడే దిశగా కృషి చేయాలని చర్చించుకున్నారు

# దేశవ్యాప్తంగా ఏప్రిల్ 9న,జైల్ భరోసా ఆందోళన కార్యక్రమంను విజయవంతం చేయాలి

**బహుజన ముక్తి పార్టీ జాతీయ అధ్యక్షుడు దాస్ రామ్ నాయక్, ఉపాధ్యక్షుడు మహమ్మద్ మొయిద్దీన్,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు హంసల్ లక్ష్మణ్ బహుజనులకు మరియు కార్యకర్తలకు పిలుపు.**





**మిర్యాలగూడ 24 మార్చి,( న్యూస్: )** భారత్ ముక్తి మోర్చా,రాష్ట్రీయ పిచడా వర్గ్ మోర్చా,బహుజన క్రాంతి మోర్చా,రాష్ట్రీయ పరివర్తన్ మోర్చా సంఘాలు ఏప్రిల్ 9న,దేశ వ్యాప్తంగా తలపెట్టిన జైల్ భరోసా ఆందోళన కార్యక్రమంకు బహుజన ముక్తి పార్టీ సంపూర్ణ మద్దతు తోపాటుగా ఆందోళన కార్యక్రమంలో వామన్ మేశ్రాం పాల్గొంటున్నట్లు పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 23వ,తారీఖున తెలంగాణ రాష్ట్ర బి.ఎం.పి పార్టీ కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు తెలియజేయడం జరిగింది. అనంతరం మీడియా ప్రతినిధులతో బహుజన ముక్తి పార్టీ జాతీయ అధ్యక్షుడు దాస్ రామ్ నాయక్,జాతీయ ఉపాధ్యక్షుడు మహమ్మద్ మోహిద్దీన్,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు హంసోల్ లక్ష్మణ్, నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య,ఉప కార్యదర్శి శిరీషాల శ్రీనయ్య,నల్లగొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు చేన్నబోయిన వెంకట నరసమ్మ,నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ,మాట్లాడుతూ తెలియజేయడం జరిగింది.ఈ ఆందోళన కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం దేశంలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు బహుజన ప్రజల పట్ల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై నిరసిస్తూ,అలాగే ఈవీఎం వల్ల ట్యాంపరింగ్ జరుగుతుందని దీనివలన అవినీతిపరులు రాజ్యం వెళుతున్నారని తీవ్రంగా విమర్శిస్తూ దీనిని వెంటనే అమలులో ఉన్న ఓటింగ్ విధానాన్ని రద్దు పరచాలనే అంశాలపై ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, నియోజకవర్గ,మండల అధ్యక్షులు,కార్యదర్శులు, నియోజకవర్గ ఇంచార్జ్ ల తోపాటుగా తదితరులు పాల్గొనడం జరిగింది

# నేటి సమాజంలో స్వంత పనులకు ఇచ్చే సమయం ఇతరులు గురించి ఇవ్వడం చాలా అరుదు





**సంగారెడ్డి జిల్లా** తన పనులకంటే ఇతరులకు సేవ చేయడంలో చాలా ఆనందంగా ఉందని అంటున్నారు సంగారెడ్డి జిల్లా హైటెక్ టీవీ స్టాఫ్ రిపోర్టర్ చాంద్ పాషా. నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం తపన పడి ఎక్కడ ఎవరికి ఆపద వచ్చినా తను ఉన్న అంటూ తన వంతు సాయం చేస్తుంటాడు. ప్రజా సేవలో నిమగ్నమై అనేక విధాలుగా సహాయం అందిస్తున్నాడు. ఇప్పటికే నిరుపేదలకు బియ్యం, బట్టలు మరియు కొంత డబ్బులు ఇచ్చి వారికి సహాయం అందిస్తున్నాడు. సంగారెడ్డి జిల్లాలో పటాన్ చెరువు, సంగారెడ్డి, సదాశివపేట ఇలా అనేక ప్రాంతాలలో దాదాపు 2వేల మందికి పైగా నిరాశ్రయులను ఆదుకుంటున్నారు. తనతో పాటు తన స్నేహితుడు మనన్ కూడా చాంద్ పాషా చేసే సహాయంలో ఆయన కూడా పాలు పంచుకుంటున్నారు. ఒక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గా ఉండి ప్రజలకు సేవ చెయ్యడం చిన్న విషయమేమీ కాదు... నిరంతరం ప్రజా శ్రేయస్సుకు కృషి చేస్తున్న చాంద్ పాషా గారికి లబ్ధిపోందిన వారు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఇప్పటికే అనేకమందికి సహాయం చేసిన చాంద్ పాషా ఇంకా ముందుముందు అనేక కార్యక్రమాలు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ విధంగా సహాయం చేస్తూంటే కొందరికి నచ్చక అసూయ పడుతున్నారు అని చాంద్ పాషా అన్నారు. అంతే కాకుండా ప్రజా క్షేత్రంలో ఉండి నిత్యం అధికార ప్రతినిధులను నిలదీస్తున్నారు

## అకాల వర్షంతో దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించాలి : మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

**బెజ్జంకి, మార్చి 24 :** అకాల వర్షంతో పంటలు దెబ్బతిన్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పంట నష్టపరిహారం అందించాలని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ డిమాండ్ చేశారు. మండల



కేంద్రానికి చెందిన కల్లూరి రమేశ్, రాంసాగర్కు చెందిన అడుకని రమేశ్, రవి, వడిజే కనుకయ్యలకు చెందిన మొక్కజొన్న పంట అకాల వర్షంతో పూర్తిగా దెబ్బతినడంతో వాటిని ఇవాళ ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా రసమయ బాలకిషన్ మాట్లాడుతూ.. అకాల వర్షంతో పంటలు దెబ్బతిని రైతులు తీవ్ర దుఖంలో ఉండగా.. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కనీసం పంటలను పరిశీలించి, రైతులకు మనోధైర్యం కల్పించడంలో విఫలమయ్యారన్నారు. రైతులకు రైతు భరోసా, రుణమాఫీ చేస్తామని ప్రకటించి రైతులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందన్నారు. వరి పంటకు బోనస్ ఇస్తామని చెప్పి రైతులను నిలువునా ముంచారన్నారు.నియోజక వర్గంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి, వెంటనే పరిహారం అందించాలని కోరారు. అనంతరం రసమయి బాలకిషన్ బేగంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మామిడాల లక్ష్మణ్ ఇటీవల మరణించగా.. అతని కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్రెడ్డి, నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, చింతకింది శ్రీనివాస్గుప్తా, బండి రమేశ్, ఎల శేఖర్బాబు, నరేశ్, మల్లేశం, మహేశ్, రాములు, తిరుపతి, శంకర్, రమేశ్, లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి, తిరుపతిరెడ్డి, స్వామి, కిష్టయ్య, పర్శరాములు తదితరులున్నారు.

## అత్యాచారమా లేక సామూహిక అత్యాచారమా?.. ఆర్జీ కర్ కేసుపై స్పష్టత కోరిన హైకోర్టు

**కోల్కతా:** సంచలనం రేపిన కోల్కతాలోని ఆర్జీ కర్ (%=+ ఖుతీ ఖుంవ%) ప్రభుత్వ హాస్పిటల్లో ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసుపై కోల్కతా హైకోర్టు కీలక ప్రశ్నలు లేవనెత్తింది. బాధితురాలిపై జరిగిన దారుణం అత్యాచారమా లేక సామూహిక అత్యాచారమా అన్నది స్పష్టత ఇవ్వాలని కేసు దర్యాప్తు చేస్తున్న సీబీఐని కోరింది. అలాగే తదుపరి విచారణ నాటికి కేస్ డైరీని కూడా సమర్పించాలని ఆదేశించింది. సోమవారం కలకత్తా హైకోర్టు సింగిల్ బెంచ్ న్యాయమూర్తి తీర్థంకర్ ఘోష్ ఈ కేసుపై విచారణ జరిపారు. ట్రైనీ డాక్టర్పై హత్యాచారానికి సంబంధించి నిందితుడు సంజయ్ రాయ్ను సీబీఐ ప్రత్యేక కోర్టు దోషిగా నిర్ధారించి జైలు శిక్ష విధించడాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు.ఈ నేపథ్యంలో ఈ నేరంలో ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది ప్రమేయం ఉన్నదా అనే విషయాన్ని కేంద్ర ఏజెన్సీ స్పష్టం చేయాలని న్యాయమూర్తి కోరారు. 'ఇది 'రేప్' లేదా 'గ్యాంగ్ రేప్' కేసా అన్నది కోర్టుకు సీబీఐ స్పష్టం చేయాలి' అని జస్టిస్ ఘోష్ అన్నారు. తదుపరి విచారణ తేదీలోగా కేసు డైరీని కోర్టుకు సమర్పించాలని సీబీఐని ఆదేశించారు. అయితే ఈ కేసుపై తమ దర్యాప్తు ఇంకా కొనసాగుతున్నదని సీబీఐ తరుపు న్యాయవాది కోర్టుకు తెలిపారు.



# సింగరేణి రాణులు

**జయశంకర్ భూపాలపల్లి :** ఒకప్పుడు బొగ్గుగనుల్లో పని చేయాలంటేనే జంకేవారు. భూమి పొరల్లో బొగ్గు వెలికి తీయడం ఆషామాషీ వ్యవహారం కాదు. గాలిసక్రమంగా అందక కార్మికులు ఉక్కిరిబిక్కిరి అయ్యేవారు. గని ప్రమాదాల్లో చనిపోయిన వారెందరో ఉన్నారు. ఇక ముందుతరం ఈ పనులు చేయలేరు అని కార్మికులు అభిప్రాయపడేవారు. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. గనుల్లో సాంకేతికత అభివృద్ధి చెందింది. సంస్థలో యువరక్తం చేరుతున్నది. కేసీఆర్ కల్పించిన కారుణ్య నియామకాల హక్కుతో కార్మికుల పిల్లల భవిష్యత్తుకు భరోసా ఏర్పడింది. ఇప్పుడు సింగరేణి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అమ్మాయిలు సైతం బొగ్గు గనుల్లో అడుగుపెట్టారు. క్లిష్టమైన పనుల్లోనూ రాణిస్తున్నారు. అధికారులుగా, కార్మికులుగా, టెక్నీషియన్లుగా విధులు నిర్వహిస్తూ.. చరిత్రను తిరగరాస్తున్నారు.అతివ నడుం బిగిస్తే.. అసాధ్యమనేదే ఉండదు అని నిరూపిస్తున్నారు ఈ సింగరేణి రాణులు. నల్లబంగారు గనుల్లో సత్తా చాటుతున్నారు. సింగరేణి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బొగ్గు ఉత్పత్తిలో అమ్మాయిలు సైతం కదం తొక్కుతున్నారు. ప్రస్తుతం సంస్థలో 1,960 మంది మహిళలు పనిచేస్తున్నారు. మజ్దూర్ నుంచి మేనేజర్ స్థాయి దాకా వివిధ కొలువుల్లో కొలువుదీరి మగవారికి దీటుగా రాణిస్తున్నారు. పురుషులే భారంగా భావించే మైనింగ్ విభాగంలో నారీ శక్తి నానాటికీ పెరుగుతున్నది. ఈ నేపథ్యంలో వారికోసం అధికారులు ప్రత్యేక గనులను ఏర్పాటుచేసే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కేటీకే 5 ఇంక్లయిన్ను మహిళా గనిగా మార్చేందుకు యాజమాన్యం ప్రణాళికలు సిద్ధం చేసింది. మొదట ఒక సెక్షన్లో, అనంతరం ఒక షిఫ్టులో, తర్వాత ఫలితాలను బట్టి గనిలో పూర్తిస్థాయిలో మహిళా శక్తిని వినియోగించుకునేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కల్పించిన కారుణ్య నియామకాలతో అమ్మాయిలకు బొగ్గుగనుల్లో ఉద్యోగం చేసే అవకాశం లభించింది.మైనింగ్లో మహిళా శక్తిఒకప్పుడు సింగరేణి కార్యాలయాల్లో మినహా ఇతర విభాగాల్లో మహిళలు పనిచేసిన దాఖలాలు లేవు. 2018లో కేసీఆర్%ొ% సింగరేణిలో కారుణ్య నియామకాల హక్కును కల్పించి కార్మికుల పిల్లలకు భరోసా అందించారు. దీంతో కార్మికుడు చనిపోతే భార్య లేదా కుమారుడు, కుమార్తెకు ఉద్యోగం ఇచ్చే అవకాశం ఏర్పడింది. అలాగే కార్మికుడు అనారోగ్యంతో అన్ఫిట్ అయితే కుటుంబసభ్యులకు ఉద్యోగం ఇచ్చే హక్కును మళ్లీ తీసుకువచ్చారు. కేవలం కారుణ్య నియామకాల ద్వారానే కాకుండా టెక్నికల్ విద్యను అభ్యసించిన అమ్మాయిలు అండర్ మేనేజర్లుగా, ఓవర్మెన్లుగా బొగ్గుగనుల్లో ఉద్యోగం చేస్తున్నారు. సింగరేణిలోని 11 డివిజన్లలో 1,960 మంది మహిళా కార్మికులు పనిచేస్తున్నారు. ఇందులో 144 మంది ఎగ్జిక్యూటివ్ హోదాలో, 1,816 మంది నాన్ ఎగ్జిక్యూటివ్ హోదాలో విధులు నిర్వర్తిస్తున్నారు.మహిళా గని..మహిళా కార్మికులకు అండగా నిలవడానికి సింగరేణి సంకల్పించింది. కొత్తగూడెంలోని పీవీకే 5, భూపాలపల్లిలోని కేటీకే 5 ఇంక్లయిన్, గోదావరిఖనిలో ఒకదాన్ని మహిళా గనులుగా ఎంపిక చేయాలని నిర్ణయించారు. మొదటగా భూపాలపల్లిలోని కేటీకే 5 ఇంక్లయిన్లో ప్రయోగాత్మకంగా దీనిని అమలు చేస్తున్నారు. ఇక్కడ రోజుకు సుమారు 700 టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతుంది. ప్రస్తుతం బీటెక్ మైనింగ్ చేసిన అమ్మాయిలు అండర్ మేనేజర్ ట్రైనీలుగా పనిచేస్తున్నారు. ఇప్పుడు ఒక షిఫ్ట్ మొత్తం మహిళా కార్మికులు ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. మహిళా అండర్ మేనేజర్లు, మహిళా ఓవర్మెన్ల పర్యవేక్షణలో బ్యాచ్ల వారీగా విధులు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అనంతరం దీనిని పూర్తిస్థాయి మహిళా గనిగా మార్చే యోచనలో ఉన్నారు. ఈ ప్రయత్నం విజయవంతమైతే.. సింగరేణి చరిత్రలో కొత్త అధ్యాయం మొదలైనట్టే అని భావించొచ్చు. అతివ రాజ్యమేలుతున్న ఎన్నెన్నో రంగాల్లో భూగర్భం కూడా వచ్చి చేరుతుంది అనడంలో సందేహం లేదు!

# తెలంగాణ భక్తులకు శ్రీవారి దర్శనాలు ప్రారంభం తొలిరోజు ఎంతమందో తెలుసా




**తిరుమల:**కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరుడిని తెలంగాణ నుంచి వచ్చే భక్తులు సిఫార్సు లేఖలపై దర్శించుకునే విషయంలో అడ్డంకులన్నీ తొలగిపోయాయి. దీంతో ముందుగా చెప్పినట్లే టీటీడీ ఇవాల్టి నుంచి తెలంగాణ నుంచి సిఫార్సు లేఖలతో వస్తున్న భక్తులకు శ్రీవారి దర్శన భాగ్యాన్ని కల్పిస్తోంది. తిరుమలకు తెలంగాణ భక్తులు వెళ్లే విషయంలో అక్కడి సీఎం రేవంత్ రెడ్డి తాజా వ్యాఖ్యల నేపథ్యంలో వీరి దర్శనాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.తెలంగాణా ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై మొదటిరోజు శ్రీవారిని భక్తులు దర్శనం చేసుకున్నట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఇవాళ ఓ ట్వీట్ చేశారు. తొలిరోజు 550 నుండి 600 మంది వరకు తెలంగాణా లెటర్స్ పై విఐపీ బ్రేక్ దర్శనాలను కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. శ్రీవారి దర్శనభాగ్యం కల్పించిన సీఎం చంద్రబాబు, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు గారికి ఉన్నతాధికారులకు భక్తులు ధన్యవాదాలు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. మంచి దర్శనం, వసతి కల్పిస్తున్న టీటీడీ అధికారులకు భక్తులు కృతజ్ఞతలు తెలుపుతున్న వీడియోను కూడా ఆయన షేర్ చేశారు.తెలంగాణా ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై మొదటిరోజు శ్రీవారిని దర్శనం చేసుకున్న భక్తులుతొలిరోజు 550 నుండి 600 మంది వరకు తెలంగాణా లెటర్స్ పై విఐపీ బ్రేక్ దర్శనాలు కేటాయించిన టీటీడీవాస్తవానికి తెలంగాణ ప్రభుత్వ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై శ్రీవారి దర్శనానికి భక్తుల్ని టీటీడీ అనుమతించే సంప్రదాయం ఎప్పటి నుంచో ఉంది. కానీ ఈసారి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వీటిని నిలిపేసింది. ఆ తర్వాత తెలంగాణ ప్రభుత్వ సంప్రదింపుల తర్వాత దీన్ని పునరుద్ధరించింది. ఇప్పుడు వారానికి రెండు రోజుల్లో ఇలా సిఫార్సు లేఖలపై దర్శనాలకు టీటీడీ అనుమతిస్తోంది. ఆదివారం, సోమవారం సిఫార్సు లేఖలను తీసుకుని, సోమ, మంగళవారాలు భక్తులకు స్వామి వారి దర్శనం కల్పించనుంది. అది కూడా ఒక ప్రజా ప్రతినిధి ఒక సిఫార్సు లేఖను మాత్రమే అనుమతించనుంది. ఒక లేఖపై ఆరుగురికి మించకుండా శ్రీవారి దర్శనం కల్పించనుంది.

# రేషన్ కార్డులపై బిగ్ అప్డేట్ అవి రద్దు, పథకాలు దక్కాలంటే

**అమరావతి :**ఏపీ ప్రభుత్వం రేషన్ కార్డు దారులకు బిగ్ అప్డేట్ ఇచ్చింది. కొత్త రేషన్ కార్డుల జారీ పైన ఇప్పటి కే ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇదే సమయంలో బోగస్ కార్డుల ఏరివేతకు నిర్ణయించింది. ఇక, కార్డుల జారీతో పాటుగా.. పథకాలకు రేషన్ కార్డులు ప్రామాణికం కావటంతో కొనసాగింపు.. కొత్తవి జారీ పైన ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తోంది. ఇదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డుదారులు ఈ నెల 31లోపు ఇకెవైసి ప్రక్రియ పూర్తి చేయాలని అన్ని జిల్లాల యంత్రాంగానికి ప్రభుత్వం తాజా ఆదేశాలు జారీ చేసింది.
ప్రభుత్వం తాజా ఆదేశాలుఏపీలో కొత్త రేషన్ కార్డుల కోసం లక్షలాది మంది నిరీక్షిస్తున్నారు. గత ఏడాది కాలంలో రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు మంజూరు కాలేదు. ప్రభుత్వం అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలకు రేషన్ కార్డు ప్రాతిపదిక కావటంతో.. పథకాల లబ్ది దారులు



ఈ కార్డుల మంజూరు కోసం ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తున్నారు. అదే సమయంలో కార్డుల్లో మార్పుల చేర్పుల కోసం పెద్ద సంఖ్యలో లబ్ది దారులు నిరీక్షిస్తున్నారు. అర్హత లేకుండా కార్డులు పొందిన వారివి తెలిగించేలా ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో సర్వే చేస్తోంది. ఇక, ఇప్పుడు రేషన్ కార్డుల లబ్దిదారులు ఈ కేవైసీ తప్పని సరిగా చేసుకొనేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాలశాఖ కమిషనరు సౌరబ్‌గౌర్ ఆదేశించారు.ఈ కేవైసీ డెడ్ లైన్ఇకెవైసి యూనిట్లు రేషన్ డీలర్లు, తహశీల్దార్లు, డిఎస్ఒల లాగిన్‌లలో యూనిట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లోని మొబైల్ యాప్, రేషన్ షాపుల్లోని ఈ పోస్ పరిక రాల ద్వారా అప్‌డేట్ చేసుకోవచ్చన్నారు. ఐదేళ్లలోపు పిల్లలకు ఇకెవైసి నుంచి మినహాయింపు ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలో రేషన్ కార్డుల ఈకేవైసీ ప్రక్రియ జోరుగా సాగు తున్నది. ఈకేవైసీ ప్రక్రియతో ప్రస్తుతం ఉన్న రేషన్‌కార్డుల ప్రక్షాళనతో పాటు బోగస్ ఏరివేతకు అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. రేషన్‌కార్డుల్లోని లబ్ధిదారులందరి బయోమెట్రి క్ నమోదు చేయడంతో దాదాపుగా కార్డులు ప్రక్షాళన జరిగి వాస్తవ లబ్ధిదారులకు మాత్రమే రేషన్ పంపిణీ చేసేందుకు అవకాశం కలుగుతుందని డీలర్లు అంటున్నారు.ప్రస్తుతం ప్రభుత్వ యంత్రాంగం చేపడుతున్న ఈకేవైసీని లబ్ధిదారులు చేయించకుంటే వారి కార్డు రద్దే అవశాలున్నాయని ప్రచారం సాగుతోంది. ఈకేవైసీ జరగని కారణంగా ఆ రేషన్‌కార్డు రద్దు జాబితాలో చేరుతుందని చెబుతున్నారు. దీంతో, రేషన్‌కార్డు లబ్ధిదారులు విధిగా ఈకేవైసీ చేయిం చుకోవాలని పౌర సరఫరాల శాఖ అధికారులు కోరుతున్నారు. దాదాపు 30 శాతం కార్డులకు ఇప్పటి కీ ఈ కేవైసీ పూర్తి కాలేదని సమాచారం. దీని కారణంగానే జిల్లా యంత్రాంగానికి తాజాగా ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయి. వచ్చే మే నెల నుంచి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలు దిశగా కసరత్తు చేస్తోంది. ముందుగా లబ్ది దారుల ఖరారులో భాగంగా రేషన్ కార్డులను ప్రామాణికం గా భావిస్తున్నారు. దీంతో.. ఇప్పుడు రేషన్ కార్డుల కొనసాగింపు.. పథకాల లబ్దిదారుల ఎంపికలో ఈ కార్డులు – ఈ కేవైసీ ప్రక్రియ కీలకంగా మారుతోంది.

# తెలంగాణలో మంత్రివర్గం విస్తరణ కన్ఫార్మ్ ఛాన్స్ దక్కించుకునేది వీరే



**ఢిల్లీ :**తెలంగాణలో గత కొంతకాలంగా హాట్ టాపిక్ గా నడుస్తున్న మంత్రివర్గం విస్తరణ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తవుతుండగా.. 40వ సారి ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి పయణమయ్యారు. ఈ క్రమంలోనే ఉగాది సందర్భంగా మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారు చేసినట్టు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డితో పాటు తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేతలు హస్తినకు వెళ్లారు. ముందుగా కేసీ వేణు గోపాల్ తో నేతలంతా సమావేశం కానున్నారు. దీంతో ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కొత్త కార్యవర్గం, నామినేటెడ్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ వస్తుందని భావిస్తున్నారు.
భారత రాజ్యాంగం ప్రకారం, రాష్ట్ర క్యాబినెట్‌లో మంత్రుల సంఖ్య అసెంబ్లీ సభ్యుల మొత్తం సంఖ్యలో 15 శాతం ఉండాలి. ఈ ప్రకారం తెలంగాణలో 18 మందికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశం ఉంది. కానీ ప్రస్తుతం రాష్ట్ర క్యాబినెట్‌లో 12 మంది మాత్రమే ఉన్నారు. దీంతో ఖాళీగా ఉన్న 6 మంత్రి పదవులను ఈసారి అనౌన్స్ చేస్తారని పొలిటికల్ వర్గాల్లో జోరుగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికే మంత్రివర్గ విస్తరణ.. పదవుల పైన ఢిల్లీ నేతలు ప్రతిపాదనలు కోరగా రాష్ట్ర నేతలు సమర్పించారు. ఇప్పుడు ఆ పేర్ల పైన సామాజిక – ప్రాంతీయ సమీకరణాలతో కూర్పు దిశగా కసరత్తు పూర్తి అయ్యిందని సమాచారం.అయితే ఇప్పుడు ఎవరికి మంత్రి పదవులు దక్కుతాయోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# లేటు వయసులో ఆ ప్రపంచ కుబేరుడి మరో పెళ్లి

**ఇటలీ :**మనవళ్లు, మునిమనవళ్లు తిన్నా తరగని ఆస్తి సంపాదించాడు. అమెరికా నుంచి ఇండియా దాకా 'అమెజాన్'ను బ్రాండ్ లా తీర్చిదిద్దాడు. ఒక రోజు వ్యాపారానికే కోట్లు వచ్చిపడుతాయి. అంత డబ్బుతోనే ప్రపంచ కుబేరుల్లో టాప్ 10లో జెఫ్ బెజోస్ ఉన్నారు. ఈ అమెజాన్ అధినేతకు అన్నీ ఉన్నాయి. కానీ విడాకులతో భార్య లోటు ఏర్పడింది. అందుకే 61 ఏళ్ల వయసులో మరో పెళ్లికి రెడీ అయ్యాడు ఈ కుబేరుడు.. కోటీశ్వరుడు మరీ.. ఎన్నైనా పెళ్లి చేసుకుంటాడు అంటూ అందరూ కామెంట్స్ చేస్తున్నారు.పపంచంలోనే రెండో అత్యంత సంపన్నుడు, ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ మరోసారి వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నట్లు తెలుస్తోంది. 2023లో తన ప్రియురాలు లారెన్ శాంచెజ్‌తో నిశ్చితార్థం చేసుకున్న ఆయన త్వరలోనే ఆమెను పెళ్లాడనున్నారని సమాచారం. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.., ఈ వేసవిలో ఇటలీలో వీరి వివాహ వేడుక అంగరంగ వైభవంగా జరగనుంది.వెనిస్ నగరంలో ఈ వేడుక జరగనుందని తెలుస్తుండగా, మరికొన్ని వర్గాలు మాత్రం బెజోస్‌కు ఇటలీ తీరంలో ఉన్న 500



మిలియన్ డాలర్ల విలువైన విలాసవంతమైన నౌకలో జూన్‌లో వివాహం జరగవచ్చని పేర్కొంటున్నాయి. గత ఏడాది ఫ్రాన్స్‌లో విహారయాత్రకు వెళ్లిన సమయంలో బెజోస్ లారెన్‌కు దాదాపు 2.5 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో సుమారు రూ. 21 కోట్లు) విలువైన గులాబీ రంగు వజ్రాల ఉంగరం ఇచ్చి ప్రపోజ్ చేసినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి.54 ఏళ్ల లారెన్ శాంచెజ్ గతంలో జర్నలిస్టుగా పనిచేశారు. ప్రస్తుతం ఆమె పలు దాతృత్వ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. బెజోస్ – లారెన్ 2018 నుండి డేటింగ్ చేస్తున్నట్లు సమాచారం. అయితే వారి సంబంధం 2019 వరకు బహిరంగంగా వెల్లడి కాలేదు. అదే సంవత్సరం జెఫ్ బెజోస్ తన భార్య మెకంజీ స్కాట్‌తో 25 ఏళ్ల వైవాహిక బంధానికి ముగింపు పలుకుతూ విడాకులు తీసుకున్నారు. వారికి నలుగురు పిల్లలు ఉన్నారు. లారెన్‌తో తన బంధం అధికారికంగా వెల్లడించే వరకు బెజోస్ విడాకుల ప్రక్రియ పూర్తి కాలేదు.మరోవైపు, లారెన్ శాంచెజ్‌కు గతంలో పాట్రిక్ వైట్‌సెల్‌తో వివాహం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. అంతేకాకుండా ఆమెకు మాజీ ఎన్‌ఎఫ్‌ఎల్ ఆటగాడు టోనీ గోంజలెజ్‌తో ఒక కుమారుడు కూడా ఉన్నాడు.
ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఈ జంట వివాహం గురించిన వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇటలీలోని అత్యంత రమణీయమైన ప్రదేశాలలో ఒకటైన వెనిస్‌లో లేదా ఆయన విలాసవంతమైన నౌకలో వీరి వివాహం ఎలా జరగనుందో చూడటానికి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ వేడుకకు సంబంధించిన మరిన్ని అధికారిక ప్రకటనలు త్వరలోనే వెలువడతాయని భావిస్తున్నారు.

# మనుషులంత తెలివైనవి.. డాల్ఫిన్ల క్యూరియాసిటీ 'క్రూ డ్రాగన్'



**హైదరాబాద్:**ఫ్లోరిడా తీరానికి సమీపంలోని నీలిరంగు సాగర జలాల్లో ఒక అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్‌తో సహా నలుగురు వ్యోమగాములను సురక్షితంగా భూమికి చేర్చిన క్రూ డ్రాగన్ వ్యోమనౌక మెల్లగా సముద్రంలో దిగింది. ఆ వ్యోమనౌకను ఒడ్డుకు తీసుకురావడానికి వేగంగా దూసుకొస్తున్న స్పీడ్‌బోట్ల సందడి మొదలైంది. ఇంతలో ఊహించని అతిథులు అక్కడికి చేరుకున్నారు. అవే ఒక డాల్ఫిన్ల గుంపు..ఆ నీటి గుర్రాలు ఉత్సాహంగా క్రూ డ్రాగన్ చుట్టూ తిరుగుతూ గెంతుతూ సందడి చేశాయి. వాటి మెరిసే చర్మాలు సూర్యకాంతిలో తళతళలాడుతుండగా, అవి వ్యోమనౌకను పరిశీలిస్తున్నట్లుగా కనిపించాయి. స్పీడ్‌బోట్లు దగ్గరవుతుంటే వాటి ముందు దూసుకుపోతూ తమదైన శైలిలో స్వాగతం పలికాయి. ఆ దృశ్యం అక్కడున్న వారందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.
డాల్ఫిన్లు ఎప్పుడూ అంతే! అవి సంఘజీవులు, చాలా తెలివైనవి. కొత్తగా ఏదైనా కనిపిస్తే వాటికి చూడాలనే కుతూహలం ఎక్కువ. అందుకే సముద్రంలో నౌకలు వెళుతుంటే వాటిని అనుసరిస్తూ, వాటితో ఆడుకుంటూ ఉంటాయి. ఈసారి అంతరిక్షం నుంచి వచ్చిన ఒక వింత నౌకను చూడటానికి అవి ఎంతగానో ఆసక్తి చూపించాయి.స్పీడ్‌బోట్లు వేగంగా కదులుతుండటంతో వాటి ముందుభాగంలో నీటి అలలు ఏర్పడ్డాయి. వాటిని 'బౌ వేవ్' అంటారు. డాల్ఫిన్లకు ఆ అలల మీద ప్రయాణించడం అంటే చాలా సరదా. అది వారికి ఒక రకమైన సర్ఫింగ్ లాంటిది. పెద్దగా కష్టపడకుండానే ఎక్కువ దూరం ప్రయాణించవచ్చు. అందుకే ఆ డాల్ఫిన్ల గుంపు ఆడుతూ పాడుతూ ఆ అలల వెంట సాగిపోయింది. వాటిలో కొన్ని డాల్ఫిన్లు అయితే ఆ ఒత్తిడి తరంగంలో తమకు అనువైన స్థానం కోసం ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నట్లుగా కనిపించాయి. ముఖ్యంగా బాటిల్‌నోస్ డాల్ఫిన్లు ఇలా బౌ వేవ్‌లో ప్రయాణించడానికి చాలా ఇష్టపడతాయి.
క్రూ డ్రాగన్ ల్యాండింగ్ సమయంలో నీటిలో ఏర్పడిన అలజడి, ఆ తర్వాత స్పీడ్‌బోట్ల హడావుడి ఆ డాల్ఫిన్ల దృష్టిని ఆకర్షించి ఉండవచ్చు. వాటి వెంట సునాయాసంగా ప్రయాణించాలనే ఉద్దేశంతోనే అవి అక్కడికి వచ్చి సందడి చేసి ఉంటాయి.
ఈ డాల్ఫిన్ల ప్రవర్తన కొత్తేమీ కాదు. అనాదిగా సముద్రాల్లో వేగంగా ప్రయాణించే నౌకలను డాల్ఫిన్లు అనుసరించడం మానవులు గమనిస్తూనే ఉన్నారు. ప్రాచీన గ్రీకు నావికులు అయితే డాల్ఫిన్లను పవిత్రమైన జీవులుగా భావించేవారు. సముద్ర దేవుడైన పొసైడాన్‌కు అవి దూతలుగా వచ్చేవని, తమకు అదృష్టాన్ని కలిగిస్తాయని నమ్మేవారు. కష్టమైన సముద్ర ప్రయాణాల్లో అవి తమను కాపాడతాయని వారి విశ్వాసం.
కొందరు శాస్త్రవేత్తలు మరో కారణం కూడా చెబుతున్నారు. బోట్లు సృష్టించే అలజడి వల్ల చేపలు, ఇతర చిన్న సముద్రజీవులు భయపడి అటూఇటూ పరుగులు తీస్తాయి. అప్పుడు డాల్ఫిన్లకు వాటిని వేటాడటం సులువు అవుతుంది. అందుకే డాల్ఫిన్లు నౌకలను వెంబడిస్తుంటాయని వారు అంటారు.కానీ ఆ రోజు ఫ్లోరిడా తీరంలో కనిపించిన డాల్ఫిన్ల ఉత్సాహం చూస్తుంటే, అవి కేవలం సరదాగా విహరించడానికి, తమ కుతూహలాన్ని తీర్చుకోవడానికే వచ్చాయని అనిపించింది. ఆ అంతరిక్ష నౌకను, దానిని తీసుకెళ్లడానికి వచ్చిన స్పీడ్‌బోట్లను చూసి అవి ఎంతగానో ఆనందించాయి.డాల్ఫిన్లు నిజంగా ప్రత్యేకమైన జీవులు. క్షీరదాలైనప్పటికీ అవి నీటిలో జీవిస్తాయి. తమ పిల్లలకు పాలిచ్చి పెంచుతాయి. గుంపులుగా కలిసి ఉంటాయి. ఒక్కో గుంపులో కొన్ని డజన్ల డాల్ఫిన్లు ఉంటాయి. కొన్నిసార్లు వేల సంఖ్యలో కలిసిపోయి 'సూపర్‌పాడ్'గా ఏర్పడతాయి. అప్పుడు అవి కలిసి వేటాడుతాయి. చేపల్లా కాకుండా డాల్ఫిన్లు నీటి అడుగున ఊపిరి పీల్చుకోలేవు. ఆక్సిజన్ కోసం అవి తరచూ నీటి ఉపరితలానికి రావాల్సి ఉంటుంది.నిద్రపోయే సమయంలో కూడా డాల్ఫిన్లు చాలా తెలివిగా ప్రవర్తిస్తాయి. వాటి మెదడులోని ఒక భాగం విశ్రాంతి తీసుకుంటుంటే, మరో భాగం చుట్టూ ఏం జరుగుతుందో కనిపెడుతూ ఉంటుంది. ప్రమాదం వస్తే వెంటనే మేల్కొంటాయి. అంతేకాదు, డాల్ఫిన్లు ఒకదానికొకటి ప్రత్యేకమైన పేర్లతో పిలుచుకుంటాయి. ఆ పేర్లు ఈలల్లాంటి శబ్దాల రూపంలో ఉంటాయి.ఆ రోజు క్రూ డ్రాగన్ చుట్టూ సందడి చేసిన డాల్ఫిన్ల గుంపు కూడా తమదైన శైలిలో ఆనందం వ్యక్తం చేసింది. సునీతా విలియమ్స్‌తో సహా ఆ నలుగురు వ్యోమగాములు సురక్షితంగా భూమికి చేరుకోవడం ఒక గొప్ప విషయం. ఆ క్షణాన్ని మరింత ప్రత్యేకంగా మార్చాయి ఆ డాల్ఫిన్ల సందడి. ఆ దృశ్యం ఎప్పటికీ అందరి మదిలో ఒక మధురమైన జ్ఞాపకంగా నిలిచిపోతుంది. సముద్రపు లోతులనుంచి వచ్చిన ఆ ప్రత్యేక అతిథులు తమ ఉనికితో ఆ ల్యాండింగ్‌కు ఒక అద్భుతమైన ముగింపునిచ్చారు.

# సెగ్మెంట్ ముచ్చట: ఆ ఎమ్మెల్యేలు హాట్ బ్రో

**నరసరావుపేట:**ఏపీలో ఎమ్మెల్యేల తీరు ఒక్కొక్క చోట ఒక్కొక్క విధంగా ఉండడం గమనార్హం. అన్ని వేళ్లూ ఒకేలా ఉండన ట్టుగా.. టీడీపీ, జనసేన ఎమ్మెల్యేలు కూడా అలానే ఉన్నారు. కొన్నినియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారు. దీంతో వివాదాలకు వారు కేరాఫ్‌గా మారుతున్నారు. తిరువూరు ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావు ఈ జాబితాలో ముందున్నారు. ఈ వరుసలోనే నరసరావుపేట ఎమ్మెల్యే చదల వాడ అరవిందబాబు కూడా చేరిపోయారు.ఇక, మరికొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు పైకి శాంత స్వభావులుగా ఉన్నా.. చాపకింద నీరులా సొమ్ము లు పోగేసుకుంటున్నారు. వీరిని ప్రశ్నించే నాయకులు కూడా లేకపోవడం గమనార్హం. ఎవరైనా ప్రశ్నిస్తే.. వారికి కూడా అంతో ఇంతో ముట్టజెప్పి.. దారిలోకి తెచ్చుకుంటున్నారు. ఈ జాబితాలో విజయవాడ కు చెందిన ఓ ఎమ్మెల్యే పేరు జోరుగా వినిపిస్తోంది. ఇక, అనంతపురం నేతల విషయానికి వస్తే.. ఆధిపత్య రాజకీయాలకు పెద్దపీట వేస్తున్నారు.నియోజకవర్గాల్లో తమ మాటే చెల్లుబాటు కావాలని చాలా మంది నేతలు తపిస్తున్నారు. దీంతో వారి కారణంగా నిరంతరం.. నియోజకవర్గాల్లో అధికార-విపక్ష నాయకుల మధ్య, అధికార-అధికార నాయకుల మధ్య కూడా రగడ తెరమీదికి వస్తోంది. ఇదిలావుంటే.. ఒకరిద్దరు ఎమ్మెల్యేల తీరు మరింత భిన్నంగా ఉంది. వారు తినరు.. ఎవరినీ తిననివ్వరు.. అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇది మంచి పరిణామమే అయినప్పటికీ.. ఎక్కడో తేడా కొట్టి.. ఎమ్మెల్యేలు రోడ్డున పడుతున్నారు.కడప ఎమ్మెల్యే మాధవీ రెడ్డి ఈ జాబితాలోకే వస్తున్నారు. కానీ, ఆమెకు అధికారులు ఎవరూ సహకరించడం లేదని తెలుస్తోంది. అవినీతి ఎవరు చేసినా ఊరుకునేది లేదని మాధవీ రెడ్డి చెబుతున్నారు. దీంతో అధి కార పార్టీకే చెందిన కొందరు నేతల



ప్రాజెక్టులు అనుమతులకు నోచుకోక ఇబ్బందులు పడుతున్నారు. ఇక, గతంలో ఫైర్‌బ్రాండ్ ముద్ర వేసుకున్న చింతమనేని ప్రభాకర్ వంటివారు.. ఇప్పుడు ప్రజలకు చేరువ అవుతున్నారు. ఇలా.. ఎమ్మెల్యేల తీరు.. వ్యవహార శైలి కూడా ఒక్కొక్క చోట ఒక్కొక్క విధంగా ఉండడం గమనార్హం.

# ఖతార్ లో టెక్ మహీంద్రా ఉద్యోగి అరెస్టు..



**గుజరాత్ :**గుజరాత్ కు చెందిన ఒక ఐటీ ఉద్యోగి ఖతార్ లో పని చేస్తున్నాడు. ఆయన్నుఅక్కడి పోలీసులు డేటా చౌర్యం కేసులో అరెస్టు చేశారు. ఇదంతా జరిగి మూడు నెలలు కావటం.. ఇటీవల అతడి తల్లిదండ్రుల పుణ్యమా అని విషయం బయటకు రావటం.. ఆ అంశంపై వారు పోరాడుతున్న వేళలో.. సంస్థ స్పందించిన వైనం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అరెస్టు జరిగి మూడు నెలలు తర్వాత టెక్ మహీంద్రా సంస్థ ఈ విషయాన్ని బయటకు వెల్లడించటం గమనార్హం. కష్టసమ యంలో తమ ఉద్యోగికి.. వారి కుటుంబానికి తాము మద్దతుగా ఉంటామని టెక్ మహీంద్రా హామీ ఇచ్చింది. ఈ అంశంపై తాజాగా ఖతార్ లోని భారత రాయబారి కార్యాలయం స్పందించింది. ఇంతకూ అసలేం జరిగిందన్న అంశానికి సంబంధించి బాధితుడు తల్లి చెప్పిన వివరాల్ని చూస్తే.. ఆమె కొడుకు అమిత్ గుప్తా ఖతార్ లోని టెక్ మహీంద్రా కంపెనీలో మేనేజర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. డేటా చౌర్యం ఆరోపణలతో తన కొడుకును ఖతార్ పోలీసులు జనవరి 1న అదుపులోకి తీసుకున్నారు. 48 గంటల పాటు నీళ్లు.. ఆహారం ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. మూడు నెలలుగా దోహాలో బంధించి ఉంచారన్న ఆమె.. 'నా కొడుకు నిర్దోషి. ఎవరో కావాలనే తప్పుడు కేసులో అతడ్ని ఇరికించారు. సంస్థలో ఎవరో తప్పు చేస్తే ఖతార్ – కువైట్ రీజియన్ కు హెడ్ స్థానంలో ఉన్న నా కొడుకును ఎలా అరెస్టు చేస్తారు? ఈ విషయాన్ని ఎవరూ కూడా మాకు చెప్పే ప్రయత్నం చేయలేదు. గడిచిన కొద్ది రోజులుగా మాకు మా అబ్బాయి ఫోన్ చేయటం లేదు. దీంతో అనుమానం వచ్చిన అతడి స్నేహితుడికి ఫోన్ చేస్తే అసలు విషయం తెలిసింది' అని జరిగిన వివరాల్ని వెల్లడించారు.తమ కొడుకును అరెస్టు చేశారన్న విషయం తెలిసినంతనే తాము దోహాకు వెళ్లి ఎంబసీ అధికారుల్ని కలిశామని.. అయినా లాభం లేకపోయిందన్నారు. తమ కొడుకును విడిపించేందుకు సాయం కోసం వడోదర ఎంపీ హేమాంగ్ జోషిని సాయం కోరగా.. ఆయన ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారన్నారు. ఈ అంశంపై భారత విదేశాంగ అధికారులు మాట్లాడుతూ.. గుప్తా అరెస్టుపై ఖతార్ విదేశాంగ శాఖతో చర్చలు జరుపుతున్నామని.. అతడ్ని విడుదల చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అంశంపై టెక్ మహీంద్రా స్పందిస్తూ.. తమ ఉద్యోగితో తమకు మంచి సంబంధాలు ఉన్నాయని.. ఉంటామన్న హామీ ఇచ్చింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పంజాబ్ మతబోధకుడి గురించి తెలిస్తే నోట మాట రాదంతే

**పంజాబ్ :**ఒక వైరల్ చూసిన తర్వాత.. గుడ్డిగా నమ్మినోళ్ల విషయంలో ఒక మతబోధకుడి తీరుకు ఒళ్లు మండటంతో పాటు.. ఇలాంటివారిపై కఠినంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్న భావన వ్యక్తమవుతోంది. పంజాబ్ లోని జలంధర్ కు చెందిన ఒక మతబోధకుడి చేష్టలు షాకింగ్ గా మారాయి. అతడిపై లైంగిక ఆరోపణలతో పాటు.. మోసం చేశారన్న ఫిర్యాదును పోలీసులు అందుకున్నారు. తన ఆఫీసుకు వచ్చిన వారిపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేయటం.. వారిపై వస్తువుల్ని విసిరేయటంతో పాటు.. చేయి చేసుకునే వైనం చూస్తే.. వీడు అసలు మత బోధకుడేనా? అన్న సందేహం కలుగకమానదు. ఇంతకూ ఇతగాడి పేరేమిటో చెప్పలేదు కదా? అతడి పేరు బాజిందర్ సింగ్.ఒక జాట్ కుటుంబంలో పుట్టిన ఈ పంజాబ్ వ్యక్తి.. పదేళ్ల క్రితమే మగబోధకుడిగా మారాడు. జలంధర్.. మొహాలిలలో ప్రార్థనా మందిరాల్ని ఏర్పాటు చేసిన ఇతగాడికి స్వల్ప వ్యవధిలో సోషల్ మీడియాలో లక్షలాది పాలోవర్లు ఉన్నారు. అయితే.. ఇతడి పాపులార్టీకి తగ్గట్లే బోలెడన్ని నేరారోపణలు ఇతడిపై తరచూ వస్తుంటాయి. తనను ఈ మతబోధకుడు వేధింపులకు గురి చేసినట్లుగా కపుర్తలాకు చెందిన 22 ఏళ్ల మహిళ పోలీసులకు కంప్లైంట్ చేశారు.2017 నుంచి 2022 వరకు అతడి ప్రార్థనా మందిరాలకు తాను వెళ్లేదానినని.. తన తల్లిదండ్రులతో వెళ్లిన సమయంలో తన మొబైల్ నెంబరును తీసుకున్నాడని చెప్పారు. అప్పటి నుంచి తనకు ఫోన్లు చేసి ఇబ్బంది పెట్టేవాడని.. ఆదివారాల్లో తన క్యాబిన్ కు పిలిపించుకొని ఒంటరిగా కూర్చోబెట్టేవాడని.. ఆ టైంలో చాలా అసభ్యకరంగా ప్రవర్తించేవాడని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.లైంగిక వేధింపులతో పాటు.. డబ్బులు తీసుకొని తిరిగి ఇవ్వలేదన్న ఆరోపణలు ఉన్నాయి. తన కుమార్తె ఆరోగ్యాన్ని బాగు చేస్తానని డబ్బులు తీసుకొని మోసం చేసినట్లుగా మరో కేసు కూడా ఇతడిపై



ఉంది. తాజాగా తన ఆఫీసులో తీవ్ర ఆగ్రహాన్ని ప్రదర్శించటం.. టేబుల్ మీద ఉన్న బ్యాగుల్ని సందర్శకుల పైకి విసిరేయటం.. చెంప మీద కొట్టటంతో పాటు.. మహిళా భక్తురాలిపై కూడా చేయి చేసుకోవటం.. వాటికి సంబంధించిన వీడియో వైరల్ కావటంతో.. ఈ మతబోధకుడి వ్యవహారం మరోసారి చర్చకు వచ్చిందని చెప్పాలి.

# జనసేన ఎమ్మెల్యేల బాధ అదేనా



**విజయవాడ :**జనసేనకు చెందిన ఎమ్మెల్యేలు రహస్యంగా భేటీ అయ్యారు అన్న వార్తలు ఏపీ రాజకీయాల్లో కలవరం రేపుతున్నాయి. ఇంతకీ వారు ఈ విధంగా ఎందుకు సీక్రెట్ మీటింగ్ పెట్టుకున్నారు. ఈ మీటింగ్ అజెండా ఏమిటి వారి సమస్యలు ఏమిటి అసలు వారికి కావాల్సింది ఏమిటి అన్న చర్చ అయితే సాగుతోంది.ఇదిలా ఉంటే ఏపీ శాసనసభ సమావేశాలు ముగిసీ ముగియడంతోనే జనసేన ఎమ్మెల్యేలు అంతా కలసి విజయవాడలో ఈ మీటింగ్ పెట్టుకున్నారని అంటున్నారు. ఈ సమావేశంలో జనసేన నంబర్ టూ నాయకుడు మంత్రి అయిన నాదెండ్ల మనోహర్ కూడా హాజరయ్యారని తెలుస్తోంది.ఆయనకే ఈ విషయాలు అన్నీ జనసేన ఎమ్మెల్యేలు చెప్పుకున్నారని అంటున్నారు. తన నియోజకవర్గాలలో తగిన గౌరవం లేదని తమ మాట ఏ మాత్రం చెల్లుబాటు కావడం లేదని ఎమ్మెల్యేలుగా తాము ఉత్సవ విగ్రహాలుగా మిగిలి పోతున్నామని జనసేన ఎమ్మెల్యేలు వాపోయినట్లుగా చెబుతున్నారు.తాము ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాలలో టీడీపీ ఇంచార్జిలు ఉన్నారని వారిదే హవాగా సాగుతోందని అధికారుల వద్ద వారి మాటే చెల్లుతోందని కూడా చెప్పుకుని ఆవేదన వ్యక్తం చేశారని అంటున్నారు. జనసేన బలంగా ఉన్న చోట టీడీపీ ఎమ్మెల్యేలుగా నెగ్గిన వారు అక్కడ తమదే అంతా అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని, కానీ జనసేన ఎమ్మెల్యేలు ఉన్న చోట మాత్రం టీడీపీ ఇంచార్జిలదే పెత్తనం అంటే ఇదెక్కడి న్యాయం అని అంటున్నారు.నిజంగా ఈ విధంగా జరుగుతోందా అంటే జనసేనలో ఉన్న సీనియర్ నేతలు మాజీ మంత్రులు ఎమ్మెల్యేలుగా నెగ్గి కూడా ఏమీ చేయలేని స్థితిలో ఉన్నారు. ఉత్తరాంధ్రాలో చూస్తే అలాగే ఉంది. ఒక మాజీ మంత్రి జనసేన టికెట్ మీద ఎమ్మెల్యే అయ్యారు. కానీ అక్కడ అంతా టీడీపీ ఇంచార్జిదే పెత్తనంగా సాగుతోంది అని అంటున్నారు.ఇంకో వైపు చూస్తే మాజీ మంత్రిగా పనిచేసిన ఒక టీడీపీ నేత నియోజకవర్గం మారారు కానీ తన సొంత సీటులో జనసేన ఎమ్మెల్యే గెలిచినా తనదే చెల్లుబాటు కావాలని చూస్తున్నారు అని అంటున్నారు. ఇక గోదావరి జిల్లాలలోనూ ఇదే రకమైన వాతావరణం ఉందిట.దాంతో వారంతా ఈ విషయం మీద అధినాయకత్వం జోక్యం చేసుకుని సరి దిద్దకపోతే తాము ఇబ్బందులో పడతామని అంటున్నారుట. ఇదిలా ఉంటే ఈ సీక్రెట్ మీటింగ్ జరిగింది అన్న ప్రచారం ఉంది కానీ దాని మీద బయటపడి మాట్లాడేందుకు మాత్రం ఎమ్మెల్యేలు నిరాకరిస్తున్నారు. ఇక జనసేన అధినాయకత్వానికి ఈ విషయాలు అన్నీ తెలియచేసి ఒక మంచి పరిష్కారం కోసం వారు కోరుకుంటున్నారుట.

# నాకేం తెలియదు.. చావే శరణ్యం అంటున్న డిబార్ అయిన టెన్త్ స్టూడెంట్

**నల్గొండ జిల్లా :**నల్గొండ జిల్లా నకిరేకల్ లో పదవ తరగతి పరీక్ష పత్రం లీక్ అయిన వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా మారింది. స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పరీక్షాకేంద్రంలో ప్రశ్నాపత్రం లీక్ అయ్యింది. గోడ దూకి పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించిన కొంతమంది వ్యక్తులు ప్రశ్నాపత్రాన్ని ఫోటో తీసుకుని వెళ్లారు. ఆపై జవాబులను జిరాక్స్ తీయించి పరీక్ష రాస్తున్న కొందరు విద్యార్థులకు అందించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే పోలీసులు వారిని పట్టుకున్నారు.ఈ వ్యవహారంలో విద్యార్థినిని డిబార్ చేయగా.. పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్ మెంటల్ ఆఫీసరును విధుల నుంచి తప్పించారు. అయితే పేపర్ లీక్ ఘటనలో తనకు ఏ పాపం తెలియదని విద్యార్థిని బల్లెం ఝాన్సీలక్ష్మీ వాపోతుంది. ఎగ్జామ్ సెంటర్ లో కిటికీ పక్కన కూర్చుని పరీక్ష రాస్తుండగా.. ఇద్దరు యువకులు తనను బెదిరించి ఫోటో తీసుకున్నారని చెబుతోంది. ప్రశ్నాపత్రం





చూపించకపోతే రాయితో కొడతామని బెదిరించారని వెల్లడించింది. అందుకే ఆ సమయంలో భయం వేసి, ఏం చేయాలో అర్థం కాక క్వశ్చన్ పేపర్ చూపించానని చెప్పింది. పేపర్ ను ఫొటో తీసుకుని యువకులు అక్కడి నుంచి వెళ్లిపోయారని వివరించింది. పక్కన ఉన్నవారు కూడా ఏం కాదులే చూపించు అన్నారని.. ఇందులో తన ప్రమేయం ఏమిలేదని కన్నీటి పర్యంతం అవుతోంది. దయచేసి తనను పరీక్ష రాసేందుకు అనుమతించాలని.. ఎవరో చేసిన దానికి తనను బలి చేయొద్దంటూ వేడుకుంటుంది. దయచేసి మళ్లీ పరీక్షలు రాసే అవకాశం కల్పించాలని కోరుతుంది. పరీక్షల్లో చూసి రాయాల్సిన అవసరం 5 తనకు లేదని విద్యార్థిని ఝాన్సీ లక్ష్మి స్పష్టం చేసింది.ఎగ్జామ్ రాయనియ్యకపోతే తనకు చావే శరణ్యం అంటూ ఆవేదన వ్యక్తం చేస్తోంది.

తమ కూతు రుని పరీక్ష రాయనివ్వాలని విద్యార్థిని తల్లిదండ్రులు సైతం కోరు తున్నారు. కూలీ పనులు చేసుకుంటూ బిడ్డను చదివి స్తున్నావ ఎని.. తన భవిష్యత్తును అంధకారం చేయొద్దని వేడుక ఎంటు న్నారు. ఇక ఈ ఘటనలో పోలీసులు 11 మందిపై కేసు నమో దు చేయగా.. ఇప్పటికే ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు సమాచారం.

# హైదరాబాద్ ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం

**హైదరాబాద్ :**హైదరాబాద్ పరిధిలో మరో దారుణం చేసుకుంది. ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచార యత్నం కలకలంగా మారింది. సికింద్రాబాద్-మేడ్చల్ వెళ్లే ఎంఎంటీఎస్ రైలులో ఈ ఘటన చోటు చేసుకుంది. తప్పించుకునే క్రమంలో రైలు నుంచి బయటకు దూకిన యువతికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గుర్తించి వెంటనే 108కు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది క్షతగాత్రురాలిని గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.సికింద్రాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. సికింద్రాబాద్ నుంచి మేడ్చల్ వెళ్లే ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం ఘటన వెలుగులోకి వచ్చింది. రైలు బోగీలో ఒంటరిగా ఉన్న యువతిపై ఓ యువకుడు అత్యాచారానికి యత్నించడంతో తప్పిం చుకునే క్రమంలో రైలు నుంచి బయటకు దూకిన యువతికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మేడ్చల్?లోని ఓ వసతి గృహంలో ఉంటూ



ప్రైవేట్?గా పని చేస్తున్న ఓ యువతి (23) ఈ నెల 22వ తేదీ సాయంత్రం మేడ్చల్ రైల్వేస్టేషన్?కు వెళ్లి అక్కడి నుంచి ఎంఎంటీఎస్ ట్రైన్?లో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్?కు చేరుకుంది.ఆ యువతి తన సెల్?ఫోన్ రిపేరింగ్ చేయించుకుని తిరిగి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్?కు వచ్చింది. ఎంఎంటీఎస్?లో మేడ్చల్ కు మహిళల కోచ్?లో బయలుదేరింది. అప్పటికే ఆ బోగీలో ప్రయాణిస్తు న్న ఇద్దరు మహిళలు మార్గమధ్యంలోని అల్వాల్ రైల్వే స్టేషన్?లో దిగిపోయారు. అనంతరం ఆ కోచ్?లో ఆమె ఒక్కరే మిగిలిపోయారు. ఇది గమనించిన ఓ యువకుడు (25) ఆమె వద్దకు వచ్చి అత్యాచా రయత్నానికి పాల్పడ్డాడు. అతడి నుంచి తప్పించుకునే ప్రయత్నంలో యువతి నడుస్తున్న రైలు నుంచి బయటకు దూకేసింది.కొంపల్లి సమీప ప్రాంతంలోని రైలు బ్రిడ్జి వద్ద రైలు నుంచి కింద పడి, గాయపడి ఉన్న ఆమెను గుర్తించిన స్థానికులు 108కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వటం తో ప్రథమ చికిత్స అందించి ఆమెను చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి వద్ద నుంచి స్టేట్?మెంట్?రికార్డు చేసిన పోలీసులు, ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# హైడ్రా పేరుతో దందా చేస్తే జైలుకే హైడ్రా చీఫ్ రంగనాథ్ వార్నింగ్

**హైదరాబాద్:** హైడ్రా పేరుతో ఇక సెటిల్‌మెంట్లు చేస్తే ఊరుకునేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. వంశీరామ్ బిల్డర్స్‌పై ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన ఫిర్యాదు అందిందని తెలిపారు. ఈ విషయంపై చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు. నేడు ఆయన తన కార్యాలయంలో మీడియాతో



మాట్లాడుతూ, ఒక్క వంశీరామ్ బిల్డర్స్ మాత్రమే గాకుండా, రాజ్‌పుష్ప వంటి బిల్డర్స్‌కు కూడా బఫర్ జోన్లలో డంపింగ్ చేశారని రంగనాథ్ తెలిపారు. వారందరికి ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. హై డ్రా పేరుతో సెటిల్ మెంట్లు చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే చాలా కేసులు నమోదయ్యాయని అలాంటి అధికారులు ఉంటే ఉద్యోగం నుంచి తొలగిస్తామని రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు.

# బోధన సిబ్బందికి బకాయిలు విడుదల చేయండి కేంద్ర ఆర్థిక మంత్రికి ఈటల వినతి



**న్యూఢిల్లీ :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధన సిబ్బందికి కేంద్రం నుంచి రావలసిన ఏడవ వేతన సవరణ సంఘం అరియర్స్ ను విడుదల చేయించవలసిందిగా కోరుతూ బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ నాయకత్వంలో పార్లమెంట్ సభ్యుల ప్రతినిధి బృందం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.వ్యవసాయ వర్సిటీ బోధన సిబ్బంది ఏడవ వేతన సవరణ సంఘం అరియర్స్ విషయంలో సహకరించమని కోరుతూ, వారికి కేంద్రం నుంచి రావలసిన 17.5 కోట్ల రూపాయలను సెంట్రల్ గ్రాంట్ గా రిలీజ్ చేయాలని విన్నవించారు.

ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం వినతి పత్రాన్ని కూడా జతచేస్తూ నిర్మలా సీతారామన్ కు అందజేశారు. ఆర్థిక మంత్రిని కలసిన బృందంలో ఈటెల తో పాటు ఇతర పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, నగేష్ లు ఉన్నారు.యూనివర్సిటీ బోధన సిబ్బంది కి, సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఈ పీ ఆర్ సి ఆరియర్స్ సెంట్రల్ గ్రాంట్ విషయంలో చొరవ తీసుకున్నందుకు ఈటల రాజేందర్ బృందానికి వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం కృతజ్ఞతలు తెలియజేసింది.

# శ్రవణ్ కుమార్ కు ముందస్తు బెయిల్



**న్యూఢిల్లీ :** ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడ శ్రవణ్ కుమార్ కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది.. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టు ఆయన వేసిన పిటిషన్ పై నేడు తుది విచారణ జరిగింది.. ఇరు వర్గాల వాదనలు విన్న అనంతరం కొన్ని షరతులతో ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్వర్వులు జారీ చేసింది.. ఈ కేసులో విచారణకు ఎప్పుడు పిలి చినా పోలీసుల ఎదుట హాజరుకావాలని శ్రవణ్ సూచించింది.. ఈ కేసు గురించి ఎక్కడా మాట్లాడవద్దంటూ ఆదేశాలిచ్చింది.. ఈ కేసు విచారణ ప్రారంభమైనప్పటి నుంచి శ్రవణ్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు.. అటు తర్వాత ఆయన అమెరికాకు చేరుకున్నారు.. దీంతో ఇప్పటికే ఆయనపై పోలీసులు రెడ్ కార్నర్ నోటీస్ జారీ చేశారు.. ఈ నేపథ్యంలోనే ఆయనకు ముందస్తు బెయిల్ సుప్రీం కోర్టు మంజూరు చేసింది.ప్రభాకర్ రావు బెయిల్ పై విచారణ వాయిదా..ఇక ఈ కేసులో ప్రధాన నిందితుడు ఎస్ఐబీ మాజీ చీఫ్ టి.ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్ విచారణను తెలంగాణ హైకోర్టు రెండు వారాల పాటు వాయిదా వేసింది.. నేడు జరిగిన విచారణలో పేర్కొంది.

# దర్శన వేళలు, వసతి పై పాలక మండలి కీలక నిర్ణయాలు

**హైదరాబాద్:** టీటీడీ పాలక మండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. 2025-26వ సంవత్సరం వార్షిక బడ్జెట్‌ను రూ.5258.68 కోట్లతో పాలకమండలి ఆమోదించింది. ముంతాజ్ హోటల్ నిర్మాణానికి కేటాయించిన భూములను రద్దు చేసారు. మన దేశంలోనే కాక ఇతర దేశాల్లో కూడా శ్రీవారి ఆలయాలను నిర్మించాలని నిర్ణయించారు. బ్రేక్ దర్శనాల మార్పు తో పాటుగా భక్తుల వసతి కోసం వసతి సముదాయాల పునరుద్ధరణకు నిర్ణయం తీసుకున్నారు. టీటీడీలో అన్యమత ఉద్యోగస్తులను పూర్తిగా తెలిగించాలని నిర్ణయించారు.ముంతాజ్ భూముల రద్దుటీటీడీ పాలకవర్గ నిర్ణయాలను ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. ముంతాజ్ హోటల్ నిర్మాణానికి వేరేచోట భూమి కేటాయించాలని నిర్ణయం తీసుకున్నారు. అలిపిరి వద్ద ఉన్న 35.24 ఎకరాలతో పాటు 15ఎకరాల టూరిజం భూమిని టీటీడీ స్వాధీనం చేసుకొని.. ప్రత్యామ్నాయంగా 50ఎకరాల భూమిని మరో ప్రదేశంలో ప్రభుత్వానికి కేటాయిస్తామని చైర్మన్ బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. మన దేశంలోనే కాక ఇతర దేశాల్లో కూడా శ్రీవారి ఆలయాలను నిర్మిస్తామని వెల్లడించారు. శ్రీవాణి ట్రస్టుతో పాటు నూతనంగా ఏర్పాటు చేయబోయే మరో ట్రస్టు ద్వారా వచ్చే విరాళాలతో ఈ ఆలయాలను నిర్మిస్తామని చెప్పారు.ప్రత్యేక కమిటీశ్రీవారి ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ప్రత్యే కంగా కమిటీని నియమిస్తున్నామని చెప్పా రు. శ్రీవారి ఆస్తులకు సంబంధించి న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను



త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. టీటీడీలో అన్యమత ఉద్యోగస్తులను తొలగిస్తామని ప్రక చారు. దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాలు నిర్మిస్తామని చెప్పుకొచ్చారు. ఏపీ లో పలు చోట్ల నిలిచిపోయిన దేవాలయాలను పునర్ నిర్మించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. పోటు కార్మికులకు జీఎస్టీ భారం లేకుండా జీతం రూ.43 వేలు చెల్లించేలా నిర్ణ తీసుకున్నారు. న్స్ సిటీకి టీటీడీ కేటాయించిన 20 ఏకరాల స్థలాలను రద్దు చేశామన్నారు. టీటీడీ ఉద్యోగులకు మూడు నెలలకు ఒక్కసారి సుపథం ద్వారా దర్శనం కల్పిస్తామని ప్రకటించారు.బ్రేక్ దర్శనాల టైమింగ్స్తిరుమలలో లైసెన్స్ లేని హ్యాకర్ల నిర్మూలనకు రెవెన్యూ, విజిలెన్స్ శాఖ ఆధ్వర్యంలో టాస్క్ ర్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు. టీటీడీ ఉద్యోగుల నేమ్ బ్యాడ్జిలు ఏర్పాటుపై అధ్యయనం చేశామని తెలిపారు. వీఐపీ బ్రేక్ దర్శనాలు గతంలో మాదిరిగానే ఉదయం 6 గంటలకు ప్రారంభించాలని సూచించామని చెప్పారు. తిరుపతి గంగమ్మ, తలకోన, కర్నూల్ జిల్లాలో బుగ్గ, అనకాపల్లిలోని ఉపమాక, ధర్మవరం, తెలంగాణలోని కొడంగల్, సికింద్రాబాద్, నిర్మిస్తున్నామని ప్రకటించారు.

## ఉగాది జాతర నల్లమలలో భక్తజన ప్రవాహం



**నంద్యాల** : భానుడు భగభగ మండు తున్నాడు. దప్పికతో గొంతు ఎండిపోతోంది. రాత్రి లేదు.. పగలు లేదు. అడవిలో కాలినడకతో అష్టకష్టాలతో పని లేదు. కానీ తమ పుట్టినింటి ఆడబిడ్డను దర్శిం చుకో వాలి. ఆమె నుదుటిన మిరియాల బొట్టు దిద్దాలి. గాజులు తొడిగి చీరెసారెలు సమర్పి ంచాలి. అప్పుడు కలిగే దివ్యా నుభూతి వర్ణనాతీతం. ఇదీ శ్రీశైలంపై వేంచేసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో కన్నడ భక్తుల అనుభూతి. ఉగాది పర్వదినం సందర్భంగా నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఈనెల 27నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఏపీ, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు శ్రీశైలం దివ్యక్షేత్రానికి తరలి వస్తున్నారు. మరీ ముఖ్యంగా నల్లమల అడవి మార్గంలో కాలినడకన భక్త జనజాతర కనువిందు చేస్తోంది.ఆడపడుచుకు సారె సమర్పణకుఅపర శబరిమలైగా పేరొందిన శ్రీశైలం పుణ్యక్షేత్రంలో తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ రోజున .. శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామిని ప్రత్యేకంగా దర్శించుకునేందుకు కన్నడ భక్తులు తండోపతండాలుగా తరలిరావటం విశేషం. వీరందరూ కాలినడక మొక్కుతో శ్రీశైలం చేరుతారు. ఇందుకు ఓ ప్రత్యేకత ఉంది. పురాణ శాస్త్రం ప్రకారం, శ్రీ భ్రమరాంబిక దేవీ కన్నడిగుల ఆడపడుచు. తమ ఇంట్లో అఖండ దీపం వెలిగించి.. పిల్లాజెల్లా.. చిన్నా పెద్ద, ఆడమగ ఇలా ఇంటిల్లిపాది నెలరోజుల పాటు కాలినడకన శ్రీశైలం చేరుకుంటారు. అడవి మార్గంలో మల్లన్న, భ్రమరాంబికను తలచుకుంటూ ఆలయానికి చేరుతారు. ఇక్కడ శ్రీ భ్రమరాంబికను దర్శించుకుని.. తొలుత మిరియాల బొట్టు పెడతారు. దీంతో భ్రమరాంబికకు అంటిన మరక పోతుందని కన్నడిగుల నమ్మకం. ఇక గాజులు, చీరె సారెలు సమర్పిస్తారు. ఇలా ఆది దంపతుల దర్శనం అనంతరం తిరిగి తమ ఇళ్లకు చేరుతారు. ఇలా తమ పుట్టినింటి ఆడపడుచుకు చీరెసారెలు సమర్పించటం కన్నడిగుల ఆచారం, సంప్రదాయం. ఈ ప్రత్యేక పూజలే ఆనవాయితీగా భావిస్తారు. ఇక ఇంట్లో అఖండ దీపం వెలుగుతూనే ఉంటే.. తమ కష్టాలు తీరినట్టేనని సంబరం చేసుకొంటారు.కన్నడిగుల జాతరతమ పుట్టింటి ఆడపడుచు శ్రీ భ్రమరాంబిక దేవీకి తమ ఊరి నుంచి పసుపు కుంకుమ, గాజులు, చీరెసారెలు సమర్పించటానికి కన్నడిగులు బయలుదేరారు.

## హాస్టల్ లో జూనియర్స్ పై సీనియర్స్ దాడి.. ఆందోళనకు దిగిన బంధువులు



**కర్నూలు** : కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలోని ప్రీ మెట్రిక్ హాస్టల్ లో పదవ తరగతి చదువుతున్న కర్నూలు షరీఫ్ నగర్ కు చెందిన మహేష్ అనే విద్యార్థి తోటి ఏడు, ఎనిమిదో తరగతులు చదువుతున్న విద్యార్థులపై వారం క్రితం విచక్షణా రహితంగా దాడి చేయడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తమవుతుంది. కింది స్థాయి విద్యార్థులను ఇలా విచక్షణారహితంగా కొట్టడానికి గల కారణాలు ఏవైనప్పటికీ సంబంధిత బాధిత విద్యార్థులపై దాడి అమానుషం. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా హాస్టల్లో వసతి పొందుతున్న విద్యార్థుల రక్షణ బాధ్యతను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించే విధంగా, ఆయా హాస్టల్లో సంబంధిత అధికారులు రాత్రిపూట నిద్ర చేసే విధంగా జిల్లా కలెక్టర్ తగిన ఆదేశాలు జారీ చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.పదవ తరగతి విద్యార్థి మహేష్ ప్రస్తుతం అక్కడే హాస్టల్ లో అడ్మిషన్ లేకుండా పాలకుర్తికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకుల సిఫార్సుతో హాస్టల్ లోనే వసతి పొందుతూ తోటి విద్యార్థుల పట్ల అమానవీయంగా ప్రవర్తించినట్లు పోలీసుల విచారణలో వెలుగు చూసింది. సంబంధిత విద్యార్థి మహేష్ వేష భాషలు మిగతా విద్యార్థుల కన్నా భిన్నంగా ఉంటాయని తెలిసింది. అయితే గతవారం 7, 8వ తరగతి చదువుతున్న తోటి విద్యార్థులు తన మాటవినడం లేదని ఆ విద్యార్థులపై విచక్షణ రహితంగా బెల్టుతో, కాలుతో తన్నిన సంఘటన చోటుచేసుకుంది.సంబంధిత హాస్టల్ కు ఇన్చార్జి వార్డెన్ గా వ్యవహరిస్తున్న రాముడికి ఈ విషయం చెబితే మీ గొంతు కోస్తానని మహేష్ బాధిత విద్యార్థులను బెదిరించాడని తెలిసింది. అయితే ఈ విషయం ఆదివారం విద్యార్థుల తల్లిదండ్రులు హాస్టల్ ను సందర్శించినప్పుడు బయటికి తెలిసింది. దీంతో బాధిత బాలుర తల్లిదండ్రులు హాస్టల్ నిర్వాహకులతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. జరిగిన సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంతో విషయం బయటకు తెలిసింది.పైన తెలిపిన వివరాలు పరిగణలోకి తీసుకొని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల సంక్షేమం, రక్షణ కోసం జిల్లా కలెక్టర్ హోదాలో తమరు సమగ్ర విచారణ జరిపించి విద్యార్థులపై దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధిత విద్యార్థులకు న్యాయం జరిగేలా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన ఆదేశాలు సంబంధిత అధికారులకు జారీ చేయాలని, అవసరమైతే ఆయా సంబంధిత వార్డెన్లతో సమావేశం నిర్వహించి ప్రక్షాళన చర్యలు చేపట్టాలని రాష్ట్ర అధ్యక్షుడు, బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు పి.ఆనంద్ బాబుతో పాటు పలు విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

## పార్లమెంట్ లో అరకు కాఫీ ఘుమఘుమలు

**అమరావతి** :ఏపీ బ్రాండ్ అరకు కాఫీ ఘుమఘుమలు ఇకపై పార్లమెంట్ లోనూ ఎంపీలకు ఆహ్లాదాన్ని పంచబోతున్నాయి. అరకు లోయలో పండే కాఫీ రుచిని పార్లమెంట్ లో ఎంపీలకు పరిచయం చేసేందుకు అవకాశం ఇవ్వాలన్న ఏపీ ఎంపీల వినతిని లోక్ సభ స్పీకర్ తాజాగా అనుమతించారు. దీంతో పార్లమెంట్ ప్రాంగణంలో ఇవాళ రెండు స్టాల్స్ ను ప్రారంభించారు. కేంద్రమంత్రులు కిరణ్ రిజిజు, పీయూష్ గోయల్ తో పాటు ఏపీకి చెందిన ఎంపీలు, రాష్ట్రమంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



పార్లమెంట్లో ఇవాళ రెండు అరకు కాఫీ స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఇందులో లోక్సభ క్యాంటీన్లో అరకు స్టాల్ ను పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రారంభించారు. అలాగే రాజ్యసభ క్యాంటీ న్లో అరకు కాఫీ స్టాల్ ను వాణిజ్య వ్యవహా రాల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రారంభించారు. అరకు లోయలో కాఫీ సువాసన పార్లమెంట్ లో గుబాళిం చబోతోందని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ట్వీట్ చేశారు.మన గిరిజన సంపద అరకు కాఫీని ప్రచారం చేస్తూ ఆంధ్రప్రదేశ్ గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ కాఫీ స్టాళ్లను గర్వంగా ప్రారంభించారని, ఇప్పుడు, మన పార్లమెంటేరియన్లు మన స్థానిక ప్రజల సాధికారత, స్థిరమైన వ్యవసాయాన్ని సూచించే ఈ స్థానిక పానీయం రుచి చూడవచ్చని ఆయన తెలిపారు. ఇది బ్రాండ్ భారత్కు పెద్ద ప్రోత్సాహం అన్నారు. అలాగే సీఎం చంద్రబాబు కూడా పార్లమెంట్లో అరకు కాఫీ స్టాల్స్ ప్రారంభాన్ని స్వాగతిస్తూ ట్వీట్ చేశారు.పార్లమెంట్లో కాఫీ ప్రియులకు శుభవార్త! మీరు ఇప్పుడు ఆవరణలోనే తాజాగా తయారుచేసిన అరకు కాఫీ కప్పును ఆస్వాదించవచ్చని చంద్రబాబు తెలిపారు. 'మన్ కీ బాత్'లో అరకు కాఫీని ప్రోత్సహించినందుకు గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్రమోడీకి, ఈ స్టాల్ను ఏర్పాటు చేయడానికి దయతో అనుమతి ఇచ్చినందుకు లోక్సభ స్పీకర్ ఓం బిర్లాకు, తెలిపారు.

# ఉద్యోగులకు పండుగలాంటి అప్డేట్ ఖాతాల్లో చెక్ చేసుకోండి



**అమరావతి** :ఏపీ ఉద్యోగులకు ఉగాది ముందే పండుగ లాంటి వార్త. ప్రభుత్వం ఉద్యోగుల బకాయిల చెల్లింపు ప్రక్రియ మొదలు పెట్టింది. తాజాగా ఉద్యోగులకు రూ 6,200 కోట్లు బకాయిలు విడుదల చేసేలా సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు నేడు వారి ఖాతాల్లో నిధుల జమ మొదలు అయింది. వరుస క్రమంలో ఒకటి, రెండు రోజుల్లోనే నిర్ణయించిన బకాయిలు ఉద్యోగుల ఖాతాల్లో జమ ప్రక్రియ పూర్తి చేస్తామని ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు.బకాయిల విడుదలఏపీ ప్రభుత్వ ఉద్యోగుల బకాయిల చెల్లింపు ప్రక్రియ మొదలైంది. ఉద్యోగుల ఖాతాల్లో బకాయిల చెల్లింపు చేస్తున్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సి ఉన్న ఏపీజీఎల్ఐ, జీపీఎఫ్ బకాయిలను చెల్లింపు కు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మొత్తం రూ. 6 వేల 200 కోట్లు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రానికి పూర్తి స్థాయిలో నిధులు విడుదల అవుతాయని ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. బకాయిలు జమ విషయాన్ని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నేతలు ధృవీకరించారు.తాజాగా ఉద్యోగ సంఘాల నేతల అభ్యర్థన మేరకు సీఎం చంద్రబాబు బకాయిల చెల్లింపు పైన నిర్ణయం తీసుకున్నారు. దీంతో, ఇప్పుడు ఉద్యోగుల సీపీఎస్, జీపీఎఫ్, ఏపీజీఏఐ కింద ఆర్థిక శాఖ రూ.6,200 కోట్లు విడుదల చేసింది. కాగా జనవరిలోనూ రూ.1,033 కోట్ల బకాయిలను ప్రభుత్వ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం చెల్లించింది. ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయటం.. తమ ఖాతాల్లో జమ కావటం పైన ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగుల కు అండగా ఉంటుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఇదే సమయంలో పెండింగ్ డీఏల గురించి చర్చ జరుగుతోంది. కాగా, కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం తరువాత డీఏల విషయం పైన ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.ఖాతాల్లో జమఇక, పీఆర్సీ కమిషన్ ఏర్పాటు పైన ఉద్యోగ సంఘాల నేతలు ప్రస్తావన చేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల కారణంగా కొంత సమయం తీసుకునే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తం అవు తోంది. ముందుగా గత ప్రభుత్వం నుంచి ఉద్యోగులకు ఉన్న బకాయిల చెల్లింపు పైన ప్రభుత్వం ఫోకస్ చేసింది. అందులో భాగంగా తొలి విడతలో రూ 1,033 కోట్లు, రెండో విడతగా రూ 6,200 కోట్లు చెల్లించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో, విడతల వారీగా పెండింగ్ ఉన్న మిగిలిన బకాయిల పైన ప్రభుత్వం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

# ఏపీ ప్రజలకు హెచ్చరిక... ఈ రైళ్లకు సికింద్రాబాద్ స్టాప్ ఎత్తివేత




**సికింద్రాబాద్** :దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పై తీవ్రస్థాయిలో ఒత్తిడి పెరిగిపోతుండటంతో రూ.450 కోట్లతో ప్రత్యామ్నాయ టెర్మినల్ గా చర్లపల్లి రైల్వేస్టేషన్ ను తీర్చిదిద్దారు. నగరంలో హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడతోపాటు లింగంపల్లి స్టేషన్ కూడా ఉంది. ఇవి కాకుండా చర్లపల్లిని అభివృద్ధి చేసి 9 ప్లాట్ ఫామ్స్ తో దాన్ని పూర్తిస్థాయిలో నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. అందులో భాగంగానే హైదరాబాద్ నుంచి, సికింద్రాబాద్ నుంచి బయలుదేరే రైళ్లను, సికింద్రాబాద్ మీదుగా నడిచే రైళ్లను చర్లపల్లి మీదుగా దారి మళ్లించారు. కొన్నింటిని అక్కడి నుంచి నడిపిస్తున్నారు.తాజగా ఏపీలోని విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వరకు నడిచే కొన్ని రైళ్లకు సికింద్రాబాద్ స్టాప్ ఎత్తేశారు. రద్దీని నియంత్రించేందుకు నాలుగు రైళ్లను సికింద్రాబాద్ స్టేషన్ జాబితా నుంచి తప్పించారు.లోకమాన్య తిలక్ నుంచి విశాఖపట్నం వెళ్లే రైలు ఏప్రిల్ 22 నుంచి చర్లపల్లి మీదుగా రాకపోకలు సాగిస్తుంది.విశాఖపట్నం నుంచి లోకమాన్య తిలక్ వెళ్లే రైలు ఏప్రిల్ 24 నుంచి చర్లపల్లి మీదుగా రాకపోకలు సాగిస్తుంది.సంబల్పూర్-నాందేడ్ సూపర్ ఫాస్ట్ రైలు ఏప్రిల్ 25 నుంచి చర్లపల్లి మీదుగా రాకపోకలు సాగిస్తుంది.నాందేడ్-సంబల్పూర్ సూపర్ ఫాస్ట్ రైలు ఏప్రిల్ 26 నుంచి చర్లపల్లి మీదుగా రాకపోకలు సాగిస్తుంది. ఇవి వారానికి మూడు రోజులు మాత్రమే నడుస్తాయి.విశాఖపట్నం-నాందేడ్ రైలు ఏప్రిల్ 26 నుంచి చర్లపల్లి మీదుగా రాకపోకలు సాగిస్తుంది.
నాందేడ్-విశాఖపట్నం రైలు ఏప్రిల్ 27 నుంచి చర్లపల్లి మీదుగా రాకపోకలు సాగిస్తుంది.విశాఖపట్నం-సాయినగర్ షిర్డీ సూపర్ ఫాస్ట్ ఏప్రిల్ 24 నుంచి చర్లపల్లి మీదుగా రాకపోకలు సాగిస్తుంది.సాయినగర్ షిర్డీ-విశాఖపట్నం సూపర్ ఫాస్ట్ ఏప్రిల్ 25 నుంచి చర్లపల్లి మీదుగా రాకపోకలు సాగిస్తుంది.
ఇప్పటికే విశాఖ-లింగంపల్లి జన్మభూమిని చర్లపల్లికి మార్చారు. ప్రతిరోజు సికింద్రాబాద్,
హైదరాబాద్ నుంచి 12 రైళ్లు విశాఖపట్నంకు ప్రయాణిస్తాయి. అయినా ప్రయాణికుల నుంచి ఇంకా డిమాండ్ ఉంటూనే ఉంది. రెండు వందేభారత్ రైళ్లు నడుస్తున్నా 150 శాతం ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయి. చర్లపల్లిమీదుగా మార్చిన రైళ్లకు బదులుగా సికింద్రాబాద్ నుంచి వేరే రైళ్లను ప్రకటించాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

# విడదల రజనీకి ఎంపీ లావు దిమ్మదిరిగే కౌంటర్ నువ్వు మొదలుపెట్టింది నేను



**అమరావతి** :ఏపీలో పల్నాడు రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. వైసీపీ మాజీ మంత్రి విడదల రజనీపై తాజాగా ఏసీబీ కేసు నమోదు చేసిన నేపథ్యంలో ఆమె కూటమి ప్రభుత్వాన్ని, అందులోనూ టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయల్ని టార్గెట్ చేస్తూ నిన్న చేసిన ఫోన్ ట్యాపింగ్ విమర్శలు సంచలనంగా మారాయి. దీంతో విడదల రజనీకి లావు ఇవాళ ఘాటు కౌంటర్ ఇచ్చారు. మీరే మొదలుపెట్టారు.. ఇప్పుడు మేము ముందుకి తీసుకెళ్తామంటూ ఆమెకు వార్నింగ్ ఇచ్చారు.విడదల రజినీ వేధింపులు ఎదుర్కొన్న స్టోన్ క్రషర్స్ సంస్థ కేసు పెడితే తనపై ఎందుకు ఆరోపణలు చేస్తున్నారంటూ టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రశ్నించారు. ఏసీబీ నమోదు చేసిన కేసులో ఐపీఎస్ అధికారి పల్లె జాషువాతో పాటు ఇతర అధికారుల వాంగ్మూలాలు ఉన్నాయని గుర్తుచేశారు. అలాగే తానేదో కాల్ డేటా తీసుకున్నానని ఆరోపించారని, తమ ఇంట్లోనూ మహిళలు ఉన్నారని, మా వాళ్ళకు ఒక న్యాయం, బయటి వారికి ఒక న్యాయం ఉండదని లావు గుర్తుచేశారు.
ఫోన్ డేటా, భూములపై విడదల రజనీ చేసిన ఆరోపణలపై స్పందిస్తూ , 40 ఏళ్లుగా విజ్ఞాన్ విద్యాసంస్థలు నడుపుతున్నామని, ఏపీలో ఏ ఒక్క ప్రాంతంలో తమకు భూమి కావాలని ప్రభుత్వాన్ని అడగలేదన్నారు. అమరావతిలో అనేక విద్యాసంస్థలు భూమికోసం దరఖాస్తు చేసుకున్నాయని, అయినా తాము మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి దరఖాస్తు చేయలేదన్నారు. 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వేలం వేస్తే మిగతా వారితో పాటు పాల్గొని ఎక్కువ రేటు చెల్లించి మరీ భూమి తీసుకున్నట్లు తెలిపారు. వేలానికి, కేటాయింపుకు మధ్య చాలా తేడా ఉందని రజనీకి గుర్తుచేశారు. ఇదంతా రజినీతో ఎవరు మాట్లాడించారో తనకు బాగా తెలుసన్నారు.
ఒకరిని విమర్శించే ముందు వివరాలు తెలుసుకోవాలని నిజాలు తెలుసుకోకుండా మాట్లాడితే నవ్వులపాలవుతారంటూ విడదల రజనీకి లావు కృష్ణదేవరాయుల సూచించారు. విడదల రజిని మాదిరిగా తాను అబద్ధాలు చెప్పలేనన్నారు. ఐపీఎస్ జాషువా సర్వీసు 2040 వరకు ఉందని, జాషువా స్టేట్మెంట్లో లక్ష్మీబాలాజీ స్టోన్ క్రషర్స్కు, తనకు ఎలాంటి బంధుత్వం లేదని చెప్పాలని లావు తెలిపారు. బాలినేని శ్రీనివాస్ రెడ్డి దగ్గరకు సాక్షి రిపోర్టర్ మాధవరెడ్డిని రజినీయే తీసుకువెళ్లారని ఐపీఎస్ జాషువాను బెదిరించి ఒత్తిడి తీసుకొచ్చారని.. దీంతో జాషువా ఈ అంశాన్ని మైన్స్ అధికారులకు ఫిర్యాదు చేస్తే వారు భారీగా ఫైన్ వేశారని గుర్తుచేశారు. రజనీ రెడ్ బుక్ రాజ్యాంగం విమర్శల్ని లావు కొట్టిపారేశారు.

# విజయవాడలో హొటల్స్ రెస్టారెంట్స్ కు సర్కార్ శుభవార్త



**విజయవాడ:**ఏపీలో రాజధాని అమరావతి పరిధిలోకి వచ్చే విజయవాడ నగరంలో అర్ధరాత్రి ఫుడ్ లవర్స్ కు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ముఖ్యంగా రాత్రి వేళల్లో బస్సులు, రైళ్లలో నగరానికి చేరుకుని తిండి కోసం అల్లాడు తున్న ప్రయాణికులకు ఊరటని చ్చేలా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత కొంతకాలంగా నగరంలోని హొటళ్లు, రెస్టారెంట్ల యజమానుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల్ని సర్కార్ అంగీకరించింది.
విజయవాడలో గతంలో అర్ధరాత్రి కూడా పనిచేసేలా ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేశారు. కానీ వాటి వల్ల ఎదురవుతున్న సమస్యలతో వీటి ప్రభావం తగ్గిపోయింది. అదే సమయంలో విజయవాడ నగరంలో ఫుడ్ కోర్టులకు వెళ్లాలంటే ఆటోలు, ఇతర వాహనాలు దొరకని పరిస్థితి. దీంతో అర్ధరాత్రి నగరానికి వచ్చే వారు ఇబ్బందులు పడే వారు. ఈ నేపథ్యంలోనే తమకు అర్ధరాత్రి 12 గంటల వరకూ హొటళ్లు, రెస్టారెంట్లు నడుపుకునేందుకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని వాటి యజమానులు కోరుతున్నారు.దీనికి ప్రభుత్వం తాజాగా ఆమోద ముద్ర వేసింది. అర్ధరాత్రి 12 గంటల వరకూ విజయవాడ నగరంలో హొటళ్లు, రెస్టారెంట్లు నడుపుకునేందుకు అనుమతి ఇస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విజయవాడ నగరంతో పాటు ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఈ అనుమతులు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఎన్టీఆర్ జిల్లా పరిధిలో ఎక్కడైనా అర్ధరాత్రి కూడా హొటళ్లు, రెస్టారెంట్లు తెరిచి ఉంచబోతున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తూప్రాన్ లో మైనంపల్లి హన్మంతరావు కు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు



**తూప్రాన్, మార్చి24,** కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కు తూప్రాన్ లోని నర్సాపూర్ చౌరస్తాలో తాజా మాజీ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చిట్కుల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. మైనంపల్లి హన్మంతరావు తూప్రాన్ మండలం యావాపూర్ లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన వారికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు నాయిని యాదగిరి, తూప్రాన్ కాంగ్రెస్ నాయకులు నాగులపల్లి వెంకట్ రెడ్డి, పడాల్ పల్లి గౌతం గౌడ్, జీడిపల్లి గణేష్ గౌడ్, కౌన్సిలర్ కుమ్మరి రఘుపతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ అఫ్సర్ భాయ్, కుమ్మరి రమేష్, గరిగే నర్సింగ్ రావు, బల్ రాంరెడ్డి, పోతరాజు దన్ రాజు తో పాటు సుమారు వంద కార్ల కాన్వాయ్ తో రాగా రహదారి పై ఒక పెద్ద ర్యాలీగా బయలుదేరి వెళ్లారు.

# గంగమ్మ తల్లి జాతరలో పాల్గొన్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి





**మెదక్ మార్చ్ 24** మెదక్ మండలం కొంటూరు చెరువు వద్ద ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గంగమ్మ తల్లి జాతరలో పాల్గొని గంగమ్మ తల్లి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి అనంతరం మహిళలతో కలిసి అమ్మవారికి ఓడిబియ్యం పోశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఎం లావణ్య రెడ్డి, తాజా మాజీ వైస్ ఎంపీపీ మార్గం ఆంజనేయులు, నాయకులు కిష్టయ్య, రవీందర్, యాదగిరి, శ్రీనివాస్ గౌడ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు పుట్టిన రోజు సందర్భంగా మెదక్ పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాలకు 7 అంబులెన్సులు ప్రభుత్వ ఆస్పత్రికి కానుకగా ఇచ్చిన మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు



**మార్చి 24 మెదక్** అందులో భాగంగా సోమవారం నాడు మెదక్ నియోజికవర్గం మెదక్ ప్రభుత్వ ఆస్పత్రికి అంబులెన్సు రఘునందన్ రావు ఆదేశం మేరకు మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధమల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మెదక్ గవర్నమెంట్ హాస్పిటల్ సూపరిండెంట్ శివదయల్ డాక్టర్ సునీత మరియు కిరణ్ కీ అంబులెన్సు ను అందించడం జరిగింది. పేద ప్రజల సేవలకు ఉపయోగించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సుభాష్ గౌడ్, రాగి రాములు జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ ఎం ఎన్ ఎల్ రెడ్డి జిల్లా ఉప అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సత్యనారాయణ ఓబీసీ జిల్లా మోర్చా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ అసెంబ్లీ కన్వీనర్ మధుసూదన్ పట్టణ మండల అధ్యక్షులు నా యిని ప్రసాద బెండల వీణ, శ్రీనివాస్, నవీన్ గౌడ్, బీకొండ రాములు బిజెపి నాయకులు శేఖర్, కల్కి నాగరాజు, రంజిత్ రెడ్డి, విటలేష్, రాము,సుంకోజ్‌రాజు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు

# మండల ఆర్యవైశ్య సంఘం ఎన్నిక

**పాపన్నపేట,మార్చి,24,** మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీని సోమవారం పాపన్నపేటలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా,అధ్యక్షులుగా కొత్తలింగాయిపల్లికి చెందిన కొత్త వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా బెజుగం విఠలేశ్వర్, కోశాధికారిగా గడ్డం రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల మహిళా సంఘం కమిటీ అధ్యక్షురాలిగా కొత్త సరస్వతి, పధాన కార్యదర్శిగా స్వప్న, కోశాధికారిగా జ్యోతి ఎన్నికయ్యారు. సంఘం నాయకులు నూతన కమిటీని సన్మానించారు. అధ్యక్షుడు వెంకటేశం మాట్లాడుతూ,సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. కొత్తపల్లి, పాపన్నపేట, చీకోడ్ సొసైటీ అధ్యక్షులు రమేష్ గుప్త, మల్లేశం, దత్తరాజు, పాపన్నపేట గ్రామ సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్ గుప్త, సంఘం నాయకులు అశోక్, రాజ్ కుమార్, రవీందర్, శ్రీనివాస్, రాములు, తదితరులున్నారు.





# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే

## ప్రజావాణి కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు



**మెదక్ మార్చి 24** ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికేప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ప్రజావాణికి 85 దరఖాస్తులు వచ్చాయి. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియ ంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఆయా శాఖలకు వచ్చిన అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని సూచించారు. ధరణి సమస్యలు- 30, పెన్షన్-03, ఇందిం ˇమ్మ ఇల్లు-03, ఉద్యోగ ఉపాధి పై-02, ఇతర సమస్యలు-47 మొత్తం ఈరోజు 85 దరఖాస్తులు ప్రజల నుంచి అందాయి ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# చదవడమనే కళ జీవితకాల అలవాటు కావాలి !

నేటి డిజిటల్ యుగంలో "లుకింగ్ కల్చర్ పెరుగుతూ, రూడింగ్ కల్చర్ సన్నగిల్లుతోంది". చదవడం అనే కళ క్రమంగా కళావిహీనం అయిపోతున్నది. చదవడం అంటే తెలియని విషయాలను తెలుసుకోవడం, అజ్ఞాన చీకట్ల నుంచి నుంచి జ్ఞాన వెలుగుల వైపు అడుగులు వేయడం. చదవడానికి ఏకాగ్రత కావాలి. చదవడాన్ని అమితంగా ఇష్టపడితే ఏకాగ్రత దానంతట అదే వస్తుంది. స్మార్ట్ ఫోన్ వచ్చాక సామాజిక మాధ్యమాల్లోంచి బయట పడడం అసాధ్యంగా తోస్తున్నది. ప్రతి నెల లేదా సంవత్సరంలో ఇన్ని పుస్తకాలు చదవాలనే నియమం పెట్టుకొండి. పుస్తకాలు కొనడం అలవాటు చేసుకోవాలి. ప్రపంచ పోకడలకు అనుగుణంగా మనం ఎదగడానికి అవసరమైనది చదువు మాత్రమే. విద్యార్థులు పాఠ్య పుస్తకాల చదువుకు తప్పనిసరిగా సమయం ఇస్తారు. వారు ఇతర పుస్తకాలను కూడా చదవడం అలవాటు చేసుకోవాలి. ఇతరులు కూడా జీవితాంతం పుస్తక పఠనాన్ని నిరంతరం కొనసాగించాలి. ఇతరుల అనుభవాలతో నేర్చుకున్న వారు తెలివైన విజ్ఞానవంతులు ! "స్వానుభవంతో నేర్చుకున్న వారు మూరు?లు, ఇతరుల అనుభవాలతో నేర్చుకున్న వారు విజ్ఞానవంతులు" అనే తర్వాత డబ్బు మిగిలితేనే తినుబండారాలు కొంటాను" అనే విధంగా పుస్తకాలు కొనడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. చదివితే తెలివి పెరుగుతుంది. తెలివితో సరైన ఉద్యోగం దొరుకుతుంది. ఉద్యోగంతో జీవితంలో స్థిరత్వం పెరుగుతుంది. స్థిరత్వంతో సమాజంలో మంచి గౌరవం లభిస్తుంది. పుస్తకాలు కొనడం, చదవడానికి సమయం ఇవ్వడం మంచి ప్రతిఫలాలను ఇస్తుందని తెలుసుకోవాలి. పుస్తకాలు కొని చదవకపోతేనే మనం వెచ్చించిన ధనం వృథా అవుతుంది. ఇంట్లో పుస్తకాలు ఉంటే రోజు ఒక గంటైనా చదవడం మంచిదని గమనించాలి. ప్రతి ఏట వంద లేదా ఆ పైన పుస్తకాలు చదువే విధంగా మన జీవనశైలి ఉండాలి. వారాంత సెలవుల్లో చదవడానికి కొంత ఎక్కువ సమయాన్ని కేటాయించాలి. చదవడానికి సమయం, సందర్భం అవసరం ఉందా !మీ జీవనశైలిని బట్టి చదవడానికి సమయం కేటాయించాలి. మీరు ఎక్కువగా ప్రయాణాలు చేసినట్లయితే ప్రయాణ సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించవచ్చు. బిడ్డకు పాలు పట్టే తల్లి కూడా పుస్తకాలను చదవవచ్చు. మనం తినేటప్పుడు, కార్యాలయాల్లో, పని ప్రదేశంలో, చివరికి వాష్ రూమ్‌లో కూడా ఆసక్తిగల వారు చదవవచ్చు. వారానికి 6 నుంచి 8 గంటలు చదివే అలవాటు ఉన్న వారు ఏడాదికి దాదాపు వంద పుస్తకాలు చదవవచ్చు. స్మార్ట్ ఫోన్ లేదా ల్యాప్టాప్ తెరలపై సమయాన్ని వృథా చేయడం కన్న పుస్త పఠనానికి సమయం ఇవ్వడం సముచితంగా ఉంటుంది. ఏ రకమైన పుస్తకాలు చదవాలి ! అందరు అన్ని రకాల పుస్తకాలను చదువలేరు. మనకు ఆసక్తి ఉన్న రంగాలకు సంబంధించిన పుస్తకాలను చదవడం మనకు ఇష్టంగా ఉంటుంది. ప్రముఖుల జీవిత చరిత్రలు, వ్యక్తిత్వ వికాస పుస్తకాలు, సమకాలీన సమస్యల గూర్చి చర్చించే పుస్తకాలు, మనం ఎంచుకున్న రంగానికి లేదా వృత్తికి సంబంధించినవి, ప్రముఖ నవలలు, పేరెన్నికగన్న రచనలు లాంటివి ఏవైనా చదవవచ్చు. కౌమార దశ నుంచే చదవడాన్ని ముఖ్య అలవాటుగా చేసుకోవాలి. విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలను చదవడం ఒక మంచి కళ. పుస్తకాలు చదివేటప్పుడు ముఖ్యమైన విషయాలను నోట్ చేసుకోవడం మరువరాదు. పాక్షికంగా చదివిన పుస్తకం పేజీని పేపర్ పెట్టి గుర్తుంచుకోండి. మనకు నచ్చిన కొటేషన్లను నోట్ చేసుకోవాలి. చదవడానికి నియమ నిబంధనలు, సరైన సమయం సందర్భం అనేవి ఉండవు. పాఠకుడికి ఆసక్తి ఉంటే ఎడారిలో లేదా ఎండల్లో కూడా చదవవచ్చు. చదవడం వల్ల మనో విస్తృతి పెరుగుతుంది. సమాజం అర్థం అవుతుంది. ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. ప్రజాదరణ పెరుగుతుంది. పేరు ప్రఖ్యాతులు సాధిస్తారు. చదివి అర్థం చేసుకున్న విషయాలను ఆచరణలో పెడితే మీ వ్యక్తిత్వం మరింత ఇనుమడిస్తుంది. పుస్తకం హస్తభూషణమే కాదు మస్తిష్క వికాస సాధనం కూడా అని గుర్తుంచుకోవాలి. చదువును దుకాణంలో కొనడాని వీలు కాదు కాని పుస్తకాన్ని కొని జ్ఞానాన్ని ఆర్జించవచ్చుని మరిచి పోరాదు.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# తూప్రాన్ లో 40 మంది ఆశా వర్కర్ల అరెస్టు



## పోలీస్ స్టేషన్ కు తరలింపు టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీలు.. ఆశా వర్కర్ల అరెస్ట్

**తూప్రాన్,మార్చి 24,** నిజామాబాద్, నిర్మల్, అదిలాబాద్ జిల్లా ఇందల్ వాయి, సిరికొండ నుండి సి.ఐ.టి.యు పిలుపు మేరకు చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళుతున్న ఆశా వర్కర్లను తూప్రాన్ పట్టణ 44వ జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన టోల్ ప్లాజా వద్ద ఎస్.ఐ శివానందం ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు చేసి దాదాపు 40 మందిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. అనంతరం వారిని తూప్రాన్ పోలీస్ స్టేషన్ కు తరలించి సాయంత్రం స్వంత పుచిక పై విడుదల చేసి వారి స్వగ్రామాలకు పంపించారు. సీఐటీయూ పిలుపు మేరకు ఆశా వర్కర్లు హైదరాబాద్ తరలి వెళ్తుండడంతో వాహనాల తనిఖీ చేపట్టారు. మరి కొంత మంది ఆశా వర్కర్లను గుర్తించి వెల్దుర్తి, శివంపేట పోలీస్ స్టేషన్లకు తరలించారు. సాయంత్రం వారిని స్వంత పుచ్చిక పై విడుదల చేసి తిరిగి వారి వారి స్వంత ఉర్లకు పంపించారు.

# శ్రీ కోదండ రామాలయం పున ప్రారంభించిన నిజాం షుగర్ ఫ్యాక్టరీ మేనేజ్మెంట్





**మెదక్ మార్చి 24** మంబోజి పల్లి నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ ఆవరణలోని కోదండరామలయం గత తొమ్మిది సంవత్సరాలుగా మూసివేయబడినది సోమ వారం ఉదయం 10గంటలకు నిజాం షుగర్ ఫ్యాక్టరీ మేనేజ్మెంట్ శ్రీ కోదండరామలయం ద్వారం తెరచి దేవాలయం యొక్క భాద్యతలను కాశి సత్యనారాయణ రెడ్డి భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యదర్శి ర్యాలమడుగు కి ఫ్యాక్టరీ యాజమాన్య ఉద్యోగి బుల్ రెడ్డి మరియు ఉమాపతి కి అందజేయడం జరిగింది అ దేవిధంగా కాశి సత్యనారాయణ రెడ్డి తన మిత్రబృందం సభ్యులైన మల్లెం నారాయణ, గంజి నవీన్, కుమ్మరి నర్సింలు,మేకల గంగాధర్, దమ్ము యాదగిరి, గురజాల తిరుపతి రెడ్డి, జి. కిషన్, నల్ల ప్రశాంత్, శ్రీధర్ రావు, సచిన్ బన్సాల్, భోల మహెందర్లను దేవాలయం పరిరక్షణ కార్యకారణి సభ్యులుగా సంఘ్ పరివార్ అధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంబోజి పల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# బానిసత్వ రహిత భారత నిర్మాణం అసాధ్యమా

(25 మార్చి "అంతర్జాతీయ బానిస వ్యాపార బాధితుల జ్ఞాపకార్థ దినం" సందర్భంగా)ప్రపంచ చరిత్రలో 16 - 18వ శతాబ్ద కాలంలో ఆఫ్రికా నుంచి సెంట్రల్/మిడిల్ అమెరికాకు బలవంతంగా అమాయక ఆఫ్రికన్లను తరలించి బానిసలుగా సంకెళ్లు వేసి, వెట్టిచాకిరీ చేయించిన దుర్మార్గపు ఉదంతాలు అనేకం ఉన్నాయి. ఈ దుర్ఘటన "ట్రాన్స్అట్లాంటిక్ బానిసత్వ వ్యాపారం"గా చరిత్ర పుటల్లోకి చేరింది. ఈ విషాదకర ఘటన ప్రభావం నేటికీ ఆఫ్రికన్ల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. యూఎస్‌లో 01 ఫిబ్రవరి 1865న బానిసత్వాన్ని నిషేధించడం జరిగినప్పటికీ జాతి వివక్ష, బానిస బతుకుల ప్రభావం నేటికీ ఆఫ్రికన్ సమాజంపై పడుతూనే ఉంది. 2007లో ఐరాస తీసుకున్న నిర్ణయం ప్రకారం ప్రతి ఏట 25 మార్చిన "అంతర్జాతీయ ట్రాన్స్అట్లాంటిక్ బానిస వ్యాపార బాధితుల జ్ఞాపకార్థ దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. అమానవీయ బానిసత్వం నేరమని, మానవ హక్కుల ఉల్లంఘనలు ఆక్షేపణీయం అని, జాతి వర్ణ వర్గ వివక్ష దురాచారమని, మనిషిని మనిషిగా చూడడం మన కనీస బాధ్యత అని అవగాహన కల్పించడం జరు గుతోంది. అగ్రదేశాల హోటల్స్, రెస్టారెంట్లు, సెలూన్లు, వ్యవసాయ పనులు, సంగీత కార్యక్ర మాల్లో బానిసత్వ దురాచారం నేటికీ కొనసాగు తున్నది. భారతంలో బానిసత్వ దురాచారం: ప్రపంచంలోనే అత్యధికంగా 39 శాతం ఆధునిక బానిసలు భారత్‌లోనే ఉన్నారని తెలుస్తోంది. ముస్లిమ్ పాలనలో బానిసత్వం పెరగడం, నేటి డిజిటల్ వెలుగుల్లో కూడా బానిసత్వ చీకట్లు కమ్ముడం సోచనీయం. 1843లో భారత్ బానిసత్వ చట్టం అమలులోకి రావడం జరిగినా దాని ప్రభావం అంతగా పౌర సమాజంపై పడకపోవడం దురదృష్టకరం. 2018 నివేదిక వివరాల ఆధారంగా ప్రపంచంలో 46 మిలియన్ల బానిసలు ఉండగా, అందులో 8 మిలియన్లు భారత్‌లోనే ఉండడం విచారకరం. వెట్టిచాకిరీ, మానవ అక్రమ రవాణా, బలవంతపు భిక్షాటన, బాల్య వివాహాలు, బలవంతపు పడుపు వృత్తి, బాల కార్మిక వ్యవస్థ లాంటివి నేటికీ మన సమాజంలో కనిపించడం బాధాకరం. ఇండి యాలో ప్రతి వెయ్యి మందిలో ఆరుగురు బానిస చీకటి బతుకులు బతుకుతున్నట్లు తేలింది. ఇటుక బట్టీలు, చిరు పరిశ్రమలు, వ్యవసాయం, అసంఘటిత రంగాలు, గృహ సంబంధిత పనులు, బాల్య బానిసత్వ దురాచారాల్లో ఆధునిక బానిసత్వ కదలికలు కనిపిస్తున్నాయి. ఆధునిక బానిసత్వానికి అడ్డుకట్ట వేయడానికి కఠినంగా చట్టాల అమలు, ప్రజల్లో చైతన్యం, బడాబాబుల ఆలోచనల్లో మార్పు రావలసి ఉన్నది. ప్రజల ఆకలిని ఆసరాగా తీసుకొని అమానవీయ బానిసత్వ బంధీఖానాలో కట్టిపడేయడం మూర?త్వం, నేర సమానం. అందరం చేయి చేయి కలిపి మానవ హారం పట్టి బానిసత్వ కోరల్లో చిక్కి విలవిల్లాడుతున్న అమాయక జీవులకు స్వేచ్ఛను కల్పించి బానిసలు కానరాని ప్రపంచాన్ని నిర్మించుకుం దాం, అందరి ముఖాల్లో ఆనంద హరివిల్లులు వికసింపజేద్దాం. డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# మల్లన్న స్వామి కళ్యాణం లో పాల్గొన్న మెదక్ మాజీ ఎమ్మెల్యే యం పద్మదేవేందర్ రెడ్డి



**మెదక్ జిల్లా పాపన్నపేట మండలం మార్చి 24** పాపన్నపేట మండలం తమ్మాయిపల్లి గ్రామంలో సోమవారం అంగరంగ వైభవంగా నూతనంగా నిర్మించిన మల్లికార్జున స్వామి , కళ్యాణ మహోత్సవానికి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ ఛైర్మెన్ లావణ్య రెడ్డి మాజీ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు తాడేపు సోములు, ఏడుపాయల దేవస్థానం మాజీ ఛైర్మెన్ బాలగౌడ్ , మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ పోలీస్ వెంకట్రాంరెడ్డి రెడ్డి, మండల మాజీ సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు జగన్, మాజీ ఎంపీపీ దుర్గయ్య,తాజా మాజీ సర్పంచ్ లు శ్రీనాథ్ లింగారెడ్డి, మల్లేశం, గ్రామ అధ్యక్షులు సుభాష్ రెడ్డి, నాయకులు అనిల్ రెడ్డి, శ్రీశైలం, సాయిలు, మనోహర్, రాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కడప మేయర్ అవినీతిపై విచారణ

**కడప, మార్చి24:**పలు ఆరోపణల నేపథ్యంలో కడప మేయర్, వైసీపీ నేత సురేశ్ బాబుపై విజిలెన్స్ విచారణ పూర్తయింది. దీంతో ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది.మేయర్ పదవి నుంచి ఎందుకు తొలగించకూడదో 15 రోజుల్లో సమాధానం చెప్పాలని ఆ నోటీసుల్లో మేయర్ సురేశ్ బాబుకు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఈ షోకాజ్ నోటీసులపై సమాధానం చెప్పాలంటూ మేయర్ సురేష్ బాబును టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆ క్రమంలో సోమవారం విలేకర్ల సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. నగరంలో మేయర్ సురేష్ బాబు తన ఇష్టా రీతిగా కాంట్రాక్ట్‌లు కేటాయించారనే ఆరోపణలు ఉన్నాయి.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజావాణి ఫిర్యాదులు :169



**కరీంనగర్, మార్చి 24** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లతో కలిసి కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, ఎన్నో వ్యయ ప్రయాసలతో ఇక్కడికి వస్తున్న వారి దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అన్నారు. సంబంధిత అధికారులు శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులతో పాటు పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 169 దరఖాస్తుల స్వీక రించగా వాటిని వెంటనే సంబంధిత అధికా రులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదే శించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయి, మున్సిపల్ కమిష నర్ చాహత్ భాజ్ పాయి, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీఓలు రమేష్, మహేశ్వర్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ గౌస్ అలం కలిసిన కాంగ్రెస్ నేతలు



**కరీంనగర్, మార్చ్ 24 :** కరీంనగర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా నూతనంగా నియమితులైన గౌస్ అలం ని మర్యాదపూ ర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి మొక్క తొట్టినీ తెలంగాణా రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ పడాల రాహుల్ మరియు యువజన కాంగ్రెస్ నేతలు కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అసెంబ్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల కృప సాగర్, జిల్లా అధికార ప్రతినిధి మాడుగుల ప్రవీణ్, కరీంనగర్ పట్టాన యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పరీ విశాల్, కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు గట్టు ప్రశాంత్ గౌడ్, యువజన కాంగ్రెస్ నేతలు అర్జున్ గౌతం రెడ్డి, జప శ్రవణ్ రెడ్డి, తదితరుల ఉన్నారు.

## అధికారం కోల్పోయిన తగ్గని అహంకారం

### జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అజీమ్



**కరీంనగర్, మార్చ్ 24:** బి ఆర్ ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన కార్యకర్తల అం కరం తగ్గలేదని జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అజీమ్ అన్నారు. కరీంనగర్ లోని సోమవారం ఆయన విలే కరులతో మాట్లాడుతూ కేటీఆర్ సభ సంద ర్భంగా బందోబస్తులో ఉన్న కానిస్టేబుల్ పద్మజ పైకి బైకు దూసుకెళ్లేన సంఘటనలో ఆమెకు గాయపడినన్నారు బి ఆర్ ఎస్ కార్యకర్తలు నిర్లక్ష్యం వల్లే ఈ సంఘటన చోటు చేసుకుందని ఆరోపించారు. దీని కేటీఆర్ పూర్తిగా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రోడ్డుపై నిరంతరం డ్యూటీ చేసే పోలీసుల పైకి వాహనాలను తీసుకెళ్లడం అహంకారానికి నిదర్శనం అన్నారు. కానిస్టేబు ల్పద్మజా కుపూర్తిస్థాయిలోచికిత్య అందిం చి ఆకుటు ంబాని కిన్యాయం చేయాలనీ ఆయనకోరారు.

## కేరళ రాష్ట్రం తరహాలో పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీ పని కల్పించాలి.




### మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాలకు గ్రామీణ ఉపాధి హామీ యధావిధిగా కొనసాగించాలి.

**కరీంనగర్, మార్చ్ 24 :** కరీంనగర్ కలెక్టరేట్ ముందు మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాలకు ఉపాధి హామీ పని కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం 100 మంది కార్మికులతో కలిసి వ్యవసాయ కార్మిక సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కవ్వంపల్లి అజయ్ వడ్ల రాజులు మాట్లాడుతూ కేరళ రాష్ట్రం తరహాలో జిల్లాలో పట్టణాలలో గ్రామాలలో గ్రామీణ ఉపాధి హామీ యధావిధిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ కార్పొరేషన్ చుట్టుపక్కల ఉన్న గ్రామాలలో పని లేక కార్మికులు కుటుంబాలను వీధిన పడే పరిస్థితికి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పని చేసి జీవనోపాధి పొందే కార్మికులు పని లేక రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి పని కల్పించాలని టెక్నికల్ గా కార్మికులు పట్టణ ప్రాంతాలలో ఉన్నారు. కాబట్టి అధికారులు మీకు ఉపాధి హామీ లేదని అంటున్నారు. విలీనమైన గ్రామాలలో ఉపాధి హామీ పని వెంటనే కల్పించాలని లేనియెడల రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాయి కంటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి సుంకర సంపత్, మహిళా కూలీల జిల్లా కన్వీనర్ గుండాల సరిత, కో-కన్వీనర్ జి. విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి ప్రమీల ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

## సలాబత్పూర్ ఆలయ కమిటీ ఏర్పాటు

**కామారెడ్డి,మార్చి 24:** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలో ప్రసిద్ధిగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రం సలాబత్పూర్ ఆంజనేయస్వామి ఆలయానికి నూతన కమిటీని ఏర్పాటు- చేస్తూ సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మండలంలోని పెద్ద శక్కర్గ గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ లింగప్ప పటేల్, మాజీ ఎంపీపీ అనుసుయబాయి కుమారుడు రామ్‌పటేల్ ను చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయ ధర్మకర్తల సభ్యులుగా శ్రీనివాస్, -కై-లాష్, నాగనాథ్, కుశాల్ రావు, పండరి, లక్ష్మీబాయిని నియమించారు.

## టీబీ వ్యాధి ఉన్నవారు తుమ్మినప్పుడు వచ్చే తుంపిర్లను పిల్చడం వల్ల టీబీ వ్యాధి వచ్చే అవకాశం ఉంది



**కరీంనగర్, మార్చ్ 24** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం మీటింగ్ హాల్లో వరల్డ్ టీబి డే సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అధ్యక్షతన రి ఓరియంటేషన్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ టీబీ వ్యాధి వ్యాప్తికి కారణమయ్యే మైక్రో బ్యాక్టీరియం టుబర్కులోసిస్ క్రిములు కలిగి ఉన్న వ్యక్తితో క్లోజ్ గా ఉన్న మరియు వారు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు వచ్చేటువంటి తుంపర్లను పీల్చడం వల్ల ఆరోగ్యవంతులకు ఈ వ్యాధి వ్యాపించే అవకాశం ఉంది. కాబట్టి ఈ వ్యాధి సోకకుండా టీబీ పేషెంట్లు దగ్గినప్పుడు తుమ్మినప్పుడు తుంపర్లు ఇతరులకి సోకకుండా కవర్ చేసుకోవాలి మరియు ఎవరు దగ్గినా తమ్మిన మనము ఆ తుంపర్లను పీల్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎవరైతే పోషకాహారం లోపం కలిగి ఉన్న మరియు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి ఉన్నటువంటి వారు ఎక్కువగా ఈ జబ్బుకు గురయ్యే అవకాశాలున్నాయి. అదేవి ధంగా ఎక్కడైతే గుంపులు గుంపులుగా అపరిశుభ్రమైన వాతావ రణంలో ఉండే వారికి కూడా ఈ క్షయ వ్యాధి తొందరగా సోకే అవకాశం ఉంటుందని ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ దగ్గు, దగ్గినప్పుడు కళ్లే లో రక్తం పడటం, జ్వరము, బరువు తగ్గడము, తొందరగా అలసిపోవడం, ఛాతిలో నొప్పి లక్షణాలు ఉన్నటువంటి వారు తప్పకుండా టీబి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని టీబీ నిర్ధారణ అయితే 6 నుంచి 12 నెలల వరకు డాట్స్ ద్వారా పూర్తి చికిత్స ఉచితంగా అందించబడుతుందని మరియు వారికి మందులు వాడుతున్న కాలంలో నెలకు ?1000 చొప్పున పోషకాహారం కొరకు నగదు వారి బ్యాంక్ అకౌంట్ కి జమ చేయడం జరుగుతుంది. ఈ టీబి వ్యాధి రాకుండా పిల్లలకి పుట్టిన వెంటనే బీసీజీ వ్యాక్సినేషన్ సార్వత్రిక వ్యాధినిరోధక టీకా కార్యక్రమంలో ఇస్తున్నాం. ఈ బీసీజీ వ్యాక్సిన్ ఇవ్వడం వల్ల టీబీ వ్యాధి రాకుండా ఉంటుంది. టీబీ వ్యాధి లక్షణాలు ఉన్నవారికి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మరియు సామాజిక ఆరోగ్య కేంద్రంలోనూ, జిల్లా ఆస్పత్రిలోనూ ఉచితంగా పరీక్షలు చేస్తున్నాం. వ్యాధి లక్షణా లున్నవారు తొందరగా పరీక్షించుకొని టీబి నిర్ధారణ అయితే మందులు డాట్స్ ద్వారా క్రమ పద్ధతిలో వాడినట్లయితే పూర్తిగా తగ్గించుకోవచ్చు, సక్రమంగా వాడకపోయినట్లు అయితే ఇది మొండి క్షయ వ్యాధిగా మారే అవకాశం ఉంటుంది. కాబట్టి టీబీ వ్యాధిగ్రస్తులు ప్రభుత్వము ఉచితంగా అందిస్తున్న ఒకటి నుంచి రెండు లక్షల రూపాయల విలువగల మందులను సక్రమంగా వాడుకొని టీబీ పూర్తిగా తగ్గించుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా టీబి వ్యాధి నివారణ కార్యక్రమంలో ఉత్తమ సేవలందించిన వైద్యాధికారులకి, టీబీ నోడల్ పర్సన్స్ కు, ఆశ నోడల్ పర్సన్స్ కు, ఇతర వైద్య సిబ్బందికి ప్రశంస పత్రాలు బహూకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్టేట్ టీం అధికారులు హేపోజిబా, ఉష, సంపత్ మరియు జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సాజిద్, డాక్టర్ విప్లవ శ్రీ, డాక్టర్ సన జ వేరియా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, టీబీ కోఆర్డినేటర్లు, టీబీ నోడల్ పర్సన్స్ మరియు ఆశ ఫెసిలిటేటర్స్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## చొప్పదండి మండల పంట నష్టపోయిన రైతులను

### ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం సందర్శించి భరోసా కల్పించాలి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి



**కరీంనగర్/చొప్పదండి, మార్చి 24** చొప్పదండి మండలంలో పంట నష్టపోయిన రైతులను ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం పరామర్శించి భరోసా కలుగ చేసి నష్టపరిహారం ఇప్పించిఆదుకోవాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మండల ఎంపిటిసి ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు పంట నష్టపోయిన రైతులను, రాష్ట్ర మంత్రులు గాని, శాసనసభ్యులుగాని పరామర్శించక పోవడం విడ్డూరమని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకునే ఆలోచనలో లేదని రైతులు ఆందోళన చెందుతున్నారని సింగిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. చొప్పదండి మండలం కాట్నపల్లి, మల్లన్నపల్లి గ్రామాల్లో అకాల వర్షం, గాలి దుమారాల ధాటికి దెబ్బ తిన్న వివిధ రైతుల మొక్కజొన్న, వరి పంటలను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మి నారాయణ, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డితో కలసి పరిశీలించి ప్రభుత్వం దృష్టికి రైతుల సమస్యను తీసుకు వెళ్తామని భరోసా కల్పించారు. అనంతరం సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఒక్క కాట్నపల్లి, మల్లన్నపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోనే సుమారు మూడు వందల ఎకరాల పంట నష్టం జరిగిందని ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టం అంచనాలు రూపొందించి నివేదిక పంపమని క్షేత్ర స్థాయి ఆదికారులను అదేశించలేదనిదీనితో గతంలో మాదిరే ఎలాంటి నష్ట పరిహారం అందదనే ఆందోళన లో రైతులు ఉన్నారనిఅందుకే స్థానిక శాసన సభ్యులు ఒక్కసారి నియోజక వర్గం పర్యటించి రైతుల్లో భరోసా నింపాలని ఆయన కోరారు. వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు తయారు చేస్తున్న పంట నష్ట పరిహార నివేదికలు ఏ రోజుకారోజు గ్రామ, మండల పంచాయతీ నోటీసు బోర్డులో అంటించాలని ప్రజల అభ్యం తరాలను పరిష్కరించాలని సర్వే పారదర్శకంగా సాగాలనిఅంతే కాని అధికార పార్టీ నాయకుల దొడ్ల లో కూర్చుని నివేదికలు రూపొందించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఒకవైపు భూగర్భ జలాలు తగ్గిపోయి రైతులు ఆందోళన లో ఉంటే మరోవైపు చేతికి అందివచ్చిన పంటలు అకాల వర్షాలతో నెలమట్టమవడం చూసి రైతులు ఆవేదన చెందుతున్నా రన్నారు.ప్రకృతీ వైపరీత్యాలను తట్టుకోడానికి పంటల భీమాను అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన చేతిగుర్తు ప్రభుత్వం ఇప్పుడు రైతులకు మొండి చేయి చూపడం వలననే ఇలాంటి విపత్తు సంభవించినప్పుడు రైతులు నష్ట పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు తోట కోటేష్, గొల్ల గట్టయ్య ,మొగిలి సారయ్య,, గన్ను నరసింహారెడ్డి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు, దొంతి సారపు సంపత్, గుమ్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ విలసాగరం అంజయ్య, సాదుల రమేష్ వెంకటరమణ, బండారి సంపత్ రైతులు చీకటి శ్రీనివాస్, ఎడవల్లి లచ్చయ్య, దొంతి సారపు కనకయ్య ,గన్ను బుచ్చి రామ్ రెడ్డి, వెంకటస్వామి, మల్లేశం పాల్గొన్నారు

## టీబీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి.

### వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడాలి.టి.బి కో ఆర్డినేటర్ అశోక్.



**కరీంనగర్, మార్చి 24** నెహ్రూ యువ కేంద్ర కరీంనగర్, యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వరల్డ్ టీబీ డే కార్యక్రమాన్ని ట్రైబల్ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిబి జిల్లా కో- ఆర్డినేటర్ అశోక్ హాజరై వరల్డ్ టీబి డేని ఉద్దేశించి మాట్లాడారు. టీబీ వ్యాధి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, అనుమానం ఉన్న వారంతా టీబి పరీక్ష చేయించుకోవాలన్నారు. ప్రాథమిక దశలోనే టీబీని గుర్తించి మందులు వాడితే సులభంగా నయమవుతుందని అన్నారు. ప్రభుత్వాసుపత్రి లోనూ టీబీ పరీక్ష అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి టీబీ తొందరగా వ్యాపిస్తుందని, అందువల్ల సమతుల పోషకాహారం తీసుకోవాలని సూచించారు. టీబీ వ్యాధి పరీక్షలకు ప్రైవేట్ ఆసుపత్రిలో రూ.15 వేల వరకు ఖర్చు అవుతుందని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ పరీక్ష ఉచితంగా చేయడంతో పాటు మందులు అందిస్తారని తెలిపారు.

ప్రభుత్వం తరపున ప్రతి నెలా టీబీ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న రూ.500 పోషకాహారానికి వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల కు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, యువశక్తి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమిద్దాం



### ఐద్వా జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి

**కరీంనగర్, మార్చ్ 24**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముకుందలాల్ మిశ్రా భవన్ లో భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో నేను సైతం అంటూ చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణాలర్పించిన యోధుడు అని, ఉరి కంబాన్ని సైతం చిరునవ్వుతోనే ఆహ్వానించిన మహోన్నతమైన వ్యక్తులు భగత్ సింగ్, సుక్ దేవ్ రాజుగూర్ లా స్ఫూర్తితో పోరాటం ఉదృతం చేయాల్సిన అవసరం ఉంది అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం మహిళల కోసం అనేక రూపాల్లో పోరాటం చేసిన వ్యక్తి భగత్ సింగ్ వారి స్ఫూర్తితో ఐద్వా పోరాటంలో ముందుండాలని పిలుపునిచ్చార ు. ముకుం దలాల్ మిశ్రా భవన్ లో భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో నేను .అనంతరం 10 వ డివిజన్ కమిటీ 17 మందితో వేయడం జరిగింది. అధ్యక్షురాలుగా ఎం నాగమణి, ప్రధాన కార్యదర్శిగా యు లక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా జి రజిని, ఉపాధ్యక్షులుగా ఎం.లక్ష్మి సహాయ కార్యదర్శిగా జి శారద సహాయ కార్యదర్శిగా బి సుగుణ కమిటీ సభ్యులుగా బి తిరుమల జి భూలక్ష్మి పి వనిత ఏం స్వర్ణ యు శైలజ ఎం శారద ఎం కీర్తన కే కనకలక్ష్మి ఎం గీత బి రమణమ్మ కే సుజన కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు ద్యావ అన్నపూర్ణ లక్ష్మి సువర్ణ మనము వీణ సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో చలివేంద్రం ప్రారంభం



**కరీంనగర్, మార్చ్ 24** కరీంనగర్ రెవెన్యూ క్లబ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ మెయిన్ గేట్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ పనుల కోసం, ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించేందుకు కలెక్టరేట్ కు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మహేశ్వర్, ఉద్యోగుల సంఘం నాయకులు దారం శ్రీనివాస్ రెడ్డి, కాళీ చరణ్ తదితరులు పాల్గొన్నారు

## బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

**కరీంనగర్/కొత్తపల్లి, మార్చి 24 :** కొత్తపల్లి మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు కొత్తపల్లి మండల బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసినట్లు డిసిపియు పిఓ శాంత తెలిపారు. సోమవారం కొత్తపల్లి ఎంపీడీవో జై శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేసి సమావేశం నిర్వహించామని అన్నారు. బాల కార్మికులు లేని మండలం గా తీర్చిదిద్దాలని సభ్యులు తీర్మానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిసిపియు సిబ్బంది బాల కార్మిక చట్టాలు, బాల్య వివాహాలు, చైల్డ్ హెల్ప్ లైన్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ నరసింహయ్య, ఎంఈఓ ఆనందం, ఎస్ హెచ్ ఓ మహేష్, ఏ ఎల్ వో రఫీ, సూపర్వైజర్ అరుణ, డి సి పి యు సిబ్బంది స్వప్న, ప్రియాంక పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## రంజాన్ పండుగకు విస్తృత ఏర్పాట్లు చేపట్టండి

**అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 24. కొత్తగూడెం రంజాన్ పండుగ సందర్భంగా బస్తీలు, గ్రామాల్లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాల్లో ఆయన సోమవారం మున్సిపల్, పోలిసు, పంచాయతి రాజ్ శాఖల సబ్ డివిజన్, మండల స్థాయి అధికారులకు సోమవారం ఫోన్ చేసి పలు సూచనలు చేశారు. ఉపవాస దీక్షలు, రంజాన్ పండుగ సందర్భంగా మజీదులు, బస్తీలు, గ్రామాల్లో ఇఫ్తార్ విందులు, ప్రేత్యేక ప్రార్థనలు జరుగుతున్నా యని ఈ ప్రాంతాల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, విధుల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈద్గాలు, మజీదులు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సౌకర్యం, పారిశుధ్యం చేపట్టాలని సూచించారు. అదేవిధంగా పండుగ రోజు ప్రార్థనలు నిర్వహించే ఈద్గాలు వద్ద జరిగే ప్రార్థనల సందర్భంగా త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలనీ, పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి పండుగ ఉత్సవాలు ప్రశాంతగా జరిగేలా చర్యలు తీసుకోవాల ఆదేశించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన రామన్న పల్లె,చిన్న లింగాపూర్ కాంగ్రెస్ నాయకులు





తంగళ్ళపల్లి మార్చి 24 రామన్నపల్లె గ్రామానికి చెందినా పన్యాల రంగారెడ్డి రూ.41 000,కోయడ సంధ్య రూ .20000 సిఎంఆ ర్ఎఫ్ చెక్కులను చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులుచిన్నలింగాపూర్ గ్రామానికి చెందిన మహిమల రాజయ్య 60,000 రూపాయలు గుర్రం ప్రసాద్ రెడ్డి 45.000 సీఎంఆ ర్ఎఫ్ చెక్కుల ను, లబ్ధిదరులకు కు అందజే సిన స్థానిక నాయ కులు, నిరుపేద కుటుంబాల వైద్యానికి సీఎంఆ ర్ఎఫ్ ఎంతగానో అండగా ఉంటుందని మాట్లా డిన నాయకులు, సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,మండల అధ్యక్షుడు ప్రవీణ్ జె కె లకు కృత^జ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముందటి తిరుపతి యాదవ్,గ్రామ శాఖ అధ్యక్షుడు ఆత్మకూరి నాగరాజు, యూత్ అధ్యక్షులు మందాటి రమేష్,నక్క రవి, నక్క సురేష్ మందాటి దేవయ్య,నాగండ్ల స్వామి గుండి శ్రీనివాస్,తక్కల వేగం,గౌరె రాజు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. చిన్న లింగాపూర్ గ్రామంలో ప్యాక్స్ డైరెక్టర్ మంద నారాయణ గౌడ్,బోలవేని అనిల్ ,రెగుల ఎలయ్య,పిట్ల పర్శరములు,వంతడుపుల బాల రాజు,బోలవేనీ హరీష్,తదితరులు పాల్గొన్నారు.

## చర్ల గ్రామపంచాయతీ సంత వేలం పాటలో గిరిజన ముసుగులో పాల్గొనే బినామీ వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి




**చర్ల సోమవారం నాడు ఎంపీడీవో ఆఫీసులో చర్ల పంచాయతీ సెక్రటరీ సురేష్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
. చర్ల గ్రామపంచాయతీలో ది 26/ 3/ 2025 నాడు బహిరంగ సంత వేలం పాట నిర్వహించుటకు సంబంధిత అధికారులు షెడ్యూల్ విడుదల చేశారని ఈ యొక్క సంత వేలంపాట షెడ్యూల్ ఏరియా పీసా చట్టం రూల్స్ ప్రకారంగా నిర్వర్తించి ఆదివాసి నిరుద్యోగులకు అవకాశం కల్పించి ఉపాధి పొందే విధంగా అధికారులు కృషి చేయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ సూచించా రుప్రతి సంవత్సరం పాట సమయంలో అదే బుడే అమాయక గిరిజనులను పట్టుకొని వారి ద్వారాగా గిరిజనుల తరుపున డీడీలు కట్టించి పాటలో పాల్గొని బినామీలుగా చలామనీ అవు తున్నారని అలాంటి వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈసారి బినామీలు సంతలో ప్రవేశిస్తే మాత్రం ఆదివాసులు తిరగబడి వారిని కట్టడి చేస్తారని అధికారులు కూడా ఏజెన్సీ రూల్స్ ప్రకారంగా సంత వేలంపాట నిర్వర్తించి పూర్తిగా ఆదివాసులు ఉపాధి పొందే విధంగా పాటను నిర్వర్తించి వాళ్ళకి న్యాయం చేయాలని కోరారు వినతి పత్రం ఇచ్చిన వారిలో పూనెం వరప్రసాద్ జీవిస్పి వర్కింగ్ ప్రెసిడెంట్ ఇర్పా ప్రకాష్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర నాయకులు శరమ్‌రవీంద్ర

## ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా కృషి చేసిన

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ని అభినందించిన సిఆర్పిఎఫ్ అధికారులుసిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ చారుసిన్హా ఐపిఎస్ చేతుల డీజి డిస్క్ మరియు ప్రశంసా అందుకున్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 24.
జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది మరియు ఇతర శాఖల అధికారులను సమన్వయం చేస్తూ గడచిన పార్లమెంటు ఎన్నికలను సజావుగా జరిగేలా కృషిచేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సిఆర్పిఎఫ్ ఐజిపి చారుసిన్హా ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపి డీజి డిస్క్ మరియు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ రోజు హైదరాబాదులోని సిఆర్పిఎఫ్ సౌత్ సెక్టార్ కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ వీటిని స్వీకరించారు. నిషేధిత మావోయిస్టు ప్రభావిత జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకు ఒడా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేసి సమర్థవంతంగా పార్లమెంట్ ఎన్నికలను పూర్తి చేసినందులకు గాను ఈ గుర్తింపు లభించింది. జిల్లాలో విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులు,సిబ్బంది సమిష్టి కృషి వల్లనే పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమర్థవంతంగా పూర్తి చేయగలిగామని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.

## సీతారామ ప్రాజెక్టు వాస్తవ పరిస్థితిని అధ్యయనం చేసిన సిపిఎం జిల్లా బృందం





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 24. సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణ పనుల వాస్తవ స్థితిగతులను సిపిఎం జిల్లా నాయకత్వ బృందం అధ్యయనం చేసింది. ప్రాజెక్టు నిర్మాణ కేంద్రమైన అశ్వాపురం మండలం కుమ్మరిగూడెం వద్ద ప్రారంభమైన ప్రాజెక్టు సందర్శన కార్యక్రమం ప్రాజెక్టు నిర్మాణంలోని కీలక ప్రాంతాలైన పంపు హౌస్ లు బి జీ కొత్తూరు, ములకల పల్లి మండలం పుసుగుడెం, కమలాపురం, చంద్రుగొండ మండలం ఎఱ్ఱగుంట వద్ద ఉన్న పాయింట్, జూలూరుపాడు మండలం వినోబానగర్ ఉన్న పాయింట్ వరకు సందర్శన సాగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన పనులు ఇప్పటివరకు జరిగిన నిధుల ఖర్చు సాధించిన ఫలితాలు పై ప్రజలకు వాస్తవాలను వివరించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్ట్ పూర్తికాకుండానే ముఖ్యమంత్రి,మంత్రులు ఆగమేఘాలవీరీద నీటినిటిని విడుదల చేసి ప్రజలకు తప్పుడు సంకేతాలను ఇచ్చారని తెలిపారు. మరల ఇటివల మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారు గోదావరికి గండికొట్టి కాలువలకు నీటిని విడుదలచేయటం అక్రమంకాదా? అని సిపియం జిల్లాకార్యదర్శి ప్రశ్నించారు? .పాలకులు మారిన ప్రతిసారి ప్రాజెక్టు నమూనాను మార్చుకుంటూ జిల్లా రైతులకు తీవ్ర నష్టం కలిగించేవింధంగా ప్రాజెక్టు నిర్మాణం,కాలువల నిర్మాణం సాగుతుందని సిపియం తెలిపింది. మ్నెదట భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభూములకు నీళ్ళు ఇచ్చి జిల్లాను సస్యశాంలం చేయాలని సిపియం డిమాండ్ చేసారు. ప్రాజెక్ట్ నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేసి ముందు భద్రాద్రి జిల్లా చెరువులు కుంటలు నింపి ఇక్కడ రైతాంగానికి నీళ్ళు ఇచ్చిన తర్వాత నే ఖమ్మం జిల్లా కు నిరు తీసుకు పోవాలని ప్రభుత్వాన్ని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భూములకు విడుదల చేయకుండానే ఇతర ప్రాంతాలకు నీటిని తరలించడం సరైన పద్ధతి కాదని సిపిఎం పేర్కొన్నది. గోదావరి చెంతనే ఉన్నప్పటికీ జిల్లాలో అత్యధిక భాగం భూములు కి సాగునీటి కొరత తీవ్రంగా ఉందని ఇటువంటి నేపథ్యంలో జిల్లా ప్రగతికి మొదటి ప్రాధాన్యతని ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేసింది. ప్రాజెక్టు నిర్మాణంలో మొదట ప్రతిపాదించిన నమూనా లో రోల్లపాడు ప్రతిపాదన ఉన్నప్పటికీ కొత్త ప్రతిపాదన లో రోలపాటికి ఎటువంటి ప్రాధాన్యత లేకుండా నమూనాను మార్పు చేశారని సిపిఎం పేర్కొన్నది. ప్రాజెక్టు నిర్మాణ వ్యయానికి ప్రభుత్వం బడ్జెట్లో కేటాయిస్తున్న కేటాయింపులకు ఎటువంటి పొంతన లేకుండా ఉందని సిపిఎం పేర్కొన్నది. అవసరమైన బడ్జెట్ కేటాయింపు లేకుండా పనులు సకాలంలో పూర్తి కావని సిపిఎం నేతలు అభిప్రాయపడ్డారు. నిధులు కేటాయింపు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు కోర్టు ఆదేశాల ప్రకారం వెంటనే నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు వరప్రసానిగా మారాలని సిపిఎం అభిప్రాయపడుతుందని తెలిపారు. అయితే ఉమ్మడి జిల్లాకి ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రులు ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరితగతను పూర్తి చేయడం కోసం కృషి చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. ప్రాజెక్టు నిర్మాణంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని సిపిఎం జిల్లా మంత్రులకు విజ్ఞప్తి చేసింది ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమంలో ప్రాజెక్టు నిర్మాణ కేంద్రంతో పాటు బిజీ కొత్తూరు లోని పంప్ హౌస్ లను సదర్శించారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఎ జె రమేష్, జిల్లా సీనియర్ నాయకులు ఎల్లమంచి రవికుమార్, సర్గం బాల నరసయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మాచారి ఎంబి నర్సారెడ్డి కారం పుల్లయ్య అన్నవరపు సత్యనారాయణ రాపాకుల శ్రీనివాస్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాస్, నిమ్మల వెంకన్న, అమ్మగారి పల్లి సర్పంచ్ పాయం భద్రయ్య సిపిఎం, మండల కార్యదర్శి నరసింహారావు, సత్రం పల్లి సాంబశివరావు రైతు సంఘం నాయకులు బొల్లి సూర్యచంద్రరావు సిపిఎం అశ్వాపురం మండల నాయకులు మోకాళ్ళ రమేష్ అశోక్ రెడ్డి అశోక్ రెడ్డి సుధాకర్ రెడ్డి సంబిరెడ్డి రాములు పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఆకాశవాణి కేంద్రం 37 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా

**పచ్చని మొక్కలతో శుభాకాంక్షలు తెలిపి మొక్కలను నాటిన ప్రకృతి హరిత దీక్ష తీసుకున్న చిన్నారులు**







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 24
. కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని చుంచుపల్లి మండలం శ్రీ ఇంక్లైన్ గ్రామపంచాయతీ లో గల ఆకాశవాణి కొత్తగూడెం కేంద్రం ఆవిర్భవించి 36 సంవత్సరాలు పూర్తయి 37 ఆకాశవాణి కొత్తగూడెం కేంద్రం డైరెక్టర్ బైరి శ్రీనివాసన్ కి శంకర్ కి , శ్రీనివాసన్ కట్ట రామకృష్ణ కి మరియు సిబ్బంది సింగిరాల శ్రీనివాస్ కి మరియు అందరికీ పచ్చని మొక్కలతో శుభాకాంక్షలు తెలిపి మొక్కలు నాటించిన, షేక్ గౌస్ బాయ్ సింగరేణి ఐఎన్టియుసి సీనియర్ నాయకులు మనవడు మనవరాలు చిరంజీవి షేక్ రిషాన్(వయస్సు 4సం), చిరంజీవి షేక్. నైషా యాశ్మిన్ ( వయస్సు 2 సంవ)మరియు రామవరం పరిరక్షణ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ముస్తాఫా మనవడు చిరంజీవి మహమ్మద్ ఆఫాన్ (వయస్సు 5 సం) చిన్నారులను ఘనంగా సన్మానించి అభినందించి మెమెంటోలు అందించి ఆశీర్వదించిన ఆకాశవాణి కొత్తగూడెం కేంద్రం సిబ్బంది, ప్రధాని నరేంద్ర మోడీ కి ప్రశంసలు అందుకున్న ప్రకృతి ప్రేమికుడు కే ఎన్ రాజశేఖర్ ద్వారా ఈ చిన్నారులు కూడా ప్రకృతి హరిత దీక్ష తీసుకొని వందలాది మొక్కలు వివిధ శుభ కార్యక్రమాలలో అ మొక్కలను బహుమతిగా అందించి నాటినారు. ఇలా మన కొత్తగూడెం లో ఎందరో చిన్నారులు ఈ దీక్ష తీసుకొని మొక్కలు నాటి బహుమతిగా అందిస్తూ పేరు తెచ్చుకుంటున్నారు, ఆకాశవాణి కొత్తగూడెం కేంద్రం అధికారులు బైరి శ్రీనివాసన్, శంకర్, రామకృష్ణ, డివి రావు, దాట్ల రవీందర్ సిబ్బంది శ్రీనివాస్,మరియు రేడియో శ్రోతలు టెక్నీషియన్లు ఇతర అభిమానులు ఈ చిన్నారులను అభినందించారు

## సింగరేణి మహిళ కాంట్రాక్ట్ కార్మికుల మహిళా దినోత్సవ వేడుకలు







**ముఖ్య అతిథులుగా పాల్గొన్న సింగరేణి సేవ ఇంచార్జ్ అధ్యక్షురాలు పద్మజా కోటిరెడ్డి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మిసీఎం పిఎఫ్ కమిషనర్ కనకమ్మ ఫాతిమా రజాక్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 24. చుంచుపల్లి కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్ట్ మహిళ కార్మికులకి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముగింపు సభలను ఆదివారం రుద్రంపూర్ క్లబ్ లో ఎంతో అంగరంగ వైభోగంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా 300 మంది ఈ ముగింపు సభలు పాల్గొని వారు ఆటలు పాటలు పాటల పోటీలు ఆనందంగా ఈ రోజంతా గడపడం జరిగింది తర్వాత ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఎం పిఎఫ్ కమిషనర్ కనకమ్మ మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ కాపు సీతలక్ష్మి ఇంచార్జ్ సింగరేణి సేవా సమితి కొత్తగూడెం ఏరియా అధ్యక్షురాలు పద్మజా కోటిరెడ్డి నేషనల్ హ్యూమన్ రైట్స్ మెంబెర్ అయేషా సుల్తానా ఫాతిమా రజాక్ ప్రముఖ లాయర్ మల్లెల ఉష రాణి అనిత పాల్గొని మహిళలను ఉద్దేశించి ప్రసంగించినారు. ఈ సందర్భంగా విచ్చేసినటువంటి అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధాన ఉత్సవాలు నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ జ్ఞాపకను అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడు రాసూరి శంకర్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గూడలి యాకయ్య ట్రెజరర్ అనిల్ కుమార్ సెక్రెటరీ సాదిక్ మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ వరదల సమ్మయ్య డ్రైవర్ల విభాగం ఇంచార్జ్ భాష బోయిన రవికుమార్ సూపర్వైజర్ షకీల్ తదితరులు అన్ని ఏరియాల నుండి పాల్గొనడం జరిగింది

# భ్రూణ హత్యలు - విశ్వ మానవాళికే పెను శాపాలు

(25 మార్చి "అంతర్జాతీయ పుట్టబోయే బిడ్డ దినం" సందర్భంగా) పుట్టిన బిడ్డతో పోల్చితే తల్లి గర్భంలో పురుడు పోసుకున్న బిడ్డకు సమాన హక్కులు ఉండవు. తల్లితండ్రుల ఇష్టాయిష్టాలు బట్టి గర్భంలో దాగిన శిశువు జీవితం ఆధారపడి వుంటుంది. మూడు, నాలుగు నెలల గర్భవతి పలు కారణాలతో అబార్షన్ చేయించుకోవడం చూస్తున్నాం. తల్లి గర్భంలో మొలిచిన 3 లేదా 4 మాసాల చిరు ప్రాణం అమ్మాయిని తెలిసి తల్లితండ్రులు బలవంతంగా అబార్షన్ చేయించుకోవడం అనే అమానవీయ సంఘటనలను మనం నిత్యం చూస్తున్నాం. పోప్ జాన్ పాల్–2 ఆలోచనల పర్యవసానంగా 1999 నుంచి ప్రతి ఏట 25 మార్చి రోజున "అంతర్జాతీయ పుట్టబోయే బిడ్డ దినం లేదా ఇంటర్నేషనల్ అన్‌బార్న్ చైల్డ్"ను పాటించుట ఆనవాయితీగా మారింది. తల్లి గర్భంలో కోటి ఆశలతో జన్మించనున్న బిడ్డను తొలి మొగ్గ దశలోనే శిశువును బలవంతంగా అబార్షన్ పేరుతో చంపి వేయడం అమానుషం, ఘోర పాపం.భ్రూణ హత్యలకు కారణాలు: క్రీస్తు జన్మించిన 25 డిసెంబర్ కన్న 9 నెలల ముందు 25 మార్చిన ఈ వేడుకలను నిర్వహించడం సముచితంగా ఉన్నది. తల్లి గర్భంలో ఉన్న 3–4 మాసాల పసి గుడ్డును పలు కారణాలతో ఆదిలోనే అబార్షన్ రూపంలో తుంచి వేయడం అనే దుర్మార్గ ఆచారం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడానికి 25 మార్చిన ఈ వేదిక ఉపయోగపడుతున్నది. పిల్లలు ఇప్పుడే వద్దని, ఆర్థిక ఇబ్బందులు వస్తాయని, తల్లి ఆరోగ్యం బాగాలేదని, పలు లోపాలున్న శిశువు జన్మించవచ్చని, ఆడ బిడ్డ అని తెలుసుకొని, సామాజిక ఆర్థిక సమస్యలు, మహిళలపై గృహ హింసలు, ఆడ వారికి స్వేచ్ఛ లేకపోవడం, మగ పిల్లాడిపై ప్రేమ, కుటుంబ నియంత్రణతో చిన్న కుటుంబాల భావనలు పెరగడం లాంటి పలు కారణాలతో తల్లులు అబార్షన్ చేయించుకోవడం చూస్తున్నాం. వీటిలో ఆడ బిడ్డ గర్భంలో ఉందని తెలిసి, అమ్మాయి రేపటి బరువు అని తలచి, వరకట్నం ఇవ్వవలసి ఉంటుందని తెలిసి తల్లిదండ్రులు అబార్షన్ వరకు వెళ్లడం సోచనీయం. భారతంలో భ్రూణ హత్యలు:భారత్‌లో సాలీనా దాదాపు 15.6 మిలియన్ల అబార్షన్లు జరుగుతున్నాయని, ప్రతి వెయ్యి మంది తల్లుల్లో 48 మంది అబార్షన్ చేయించుకుంటున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. వీటిలో దాదాపు 75 శాతం ఆడ శిశువు అని తెలిసి జరుగుతున్నట్లు అర్థం అవుతున్నది. 2000–2019 మధ్య కాలంలో భారత్‌లో కనీసం 9 మిలియన్ల ఆడ శిశువు అబార్షన్లు జరిగినట్లు తెలుస్తున్నది. సాధారణంగా సహజ ప్రకృతి నియమాల ప్రకారం ప్రతి 100 మంది ఆడ శిశువులకు 103–107 వరకు మగ శిశువులు జన్మించడం గమనించారు. భారత్‌లో లైంగిక నిష్పత్తి మహారాష్ట్రలో 100 మంది ఆడ శిశువులకు 118 మగ శిశువులు, హర్యానాలో 120, జె అండ్ కెలో 116 మంది మగ శిశువులు జన్మించడం జరిగింది. ఆడ శిశువును గర్భంలోనే చంపేస్తున్నారని తెలుసుకున్న భారత ప్రభుత్వం ఆసుపత్రుల్లో లింగ నిర్ధారణ పరీక్షలను నిషేధించినప్పటికీ వైద్యుల నీచ బుద్ధులు, తల్లితండ్రుల అనాలోచిత నిర్ణయాలతో ఆడ బిడ్డలు పుట్టక ముందే తల్లి గర్భంలో చనిపోవడం బాధాకరం. అలాంటి అమానవీయ ఆలోచనలకు స్వస్తి పలికి ఆడ బిడ్డని శిశువుతో సమానంగా కనడం, పెంచడం చేసిన యెడల లింగ సమానత్వం సాధించడం సులభం అవుతుంది. అలాంటి లింగ ఆధారిత అబార్షన్ వ్యవస్థలను అదుపు చేసి ఇద్దరూ సమానమే అనబడే దివ్య భావనలకు పట్టం కడదాం, అష్టలక్ష్ముల దీవెనలతో ఆడ బిడ్డలను అపురూపంగా చూసుకుందాం,భ్రూణహత్యలనుబొందపెడదా **డా బుర్ర మధుసూదన్ రెడ్డి**

# చొప్పదండి మండల పంట నష్టపోయిన రైతులను

## ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం సందర్శించి భరోసా కల్పించాలి

**బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి.**



**చొప్పదండి** : పంట నష్టపోయిన రైతులను ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం పరామర్శించిభరోసా కలుగ చేసి నష్టపరిహారం ఇప్పించిఆదుకోవాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మండల ఎంపిటిసి ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు పంట నష్టపోయిన రైతులను, రాష్ట్ర మంత్రులు గాని, శాసనసభ్యులుగాని పరామర్శించకపోవడం విడ్డూరమని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకునే ఆలోచనలో లేదని రైతులు ఆందోళన చెందుతున్నారని సింగిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు.చొప్పదండి మండలం కాట్నపల్లి, మల్లన్నపల్లి గ్రామాల్లో అకాల వర్షం, గాలి దుమారాల ధాటికిదెబ్బ తిన్న వివిధ రైతుల మొక్కజొన్న, వరి పంటలను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మి నారాయణ,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి తో కలసి పరిశీలించి ప్రభుత్వం దృష్టికి రైతుల సమస్యను తీసుకు వెళ్తామని భరోసా కల్పించారు.అనంతరం సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఒక్క కాట్నపల్లి, మల్లన్నపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోనే సుమారు మూడు వందల ఎకరాల పంట నష్టం జరిగిందని ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టం అంచనాలు రూపొందించి నివేదిక పంపమని క్షేత్ర స్థాయి ఆదికారులను అదేశించలేదనిదీనితో గతంలో మాదిరే ఎలాంటి నష్ట పరిహారం అందదనే ఆందోళన లో రైతులు ఉన్నారనిఅందుకే స్థానిక శాసన సభ్యులు ఒక్కసారి నియోజక వర్గం పర్యటించి రైతుల్లో భరోసా నింపాలని ఆయన కోరారు.వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు తయారు చేస్తున్న పంట నష్ట పరిహార నివేదికలు ఏ రోజుకారోజు గ్రామ, మండల పంచాయతీ నోటీసు బోర్డులో అంటించాలని ప్రజల అభ్యంతరాలను పరిష్కరించాలని సర్వే పారదర్శకంగా సాగాలనిఅంతే కాని అధికార పార్టీ నాయకుల దొడ్ల లో కూర్చుని నివేదికలు రూపొందించవద్ధని ఆయన విజ్ఞప్తి చేశారు.ఒకవైపు భూగర్భ జలాలు తగ్గిపోయి రైతులు ఆందోళన లో ఉంటే మరోవైపు చేతికి అందివచ్చిన పంటలు అకాల వర్షాలతో నెలమట్టమవడం చూసిరైతులు ఆవేదన చెందుతున్నార న్నారు.ప్రకృతీ వైపరీత్యాలను తట్టుకోడానికి పంటల భీమాను అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చిన చేతిగుర్తు ప్రభుత్వం ఇప్పుడు రైతులకు మొండి చేయి చూపడం వలననే ఇలాంటి విపత్తు సంభవించినప్పుడు రైతులు నష్ట పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు తోట కోటేష్ , గొల్ల గట్టయ్య ,మొగిలి సారయ్య,, గన్ను నరసింహారెడ్డి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు,దొంతి సారపు సంపత్ , గుమ్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ విలసాగరం అంజయ్య , సాదుల రమేష్ వెంకటరమణ ,బండారి సంపత్ రైతులు చీకటి శ్రీనివాస్ ,ఎడవల్లి లచ్చయ్య, దొంతి సారపు కనకయ్య ,గన్ను బుచ్చి రామ్ రెడ్డి ,వెంకటస్వామి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

**రామచంద్రాపురం, :** తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి గేటెడ్ కమ్యూనిటీ కాలనీ మహిళలకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఇందులో విజేతలకు తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వరగారి రమణ, రేసింగ్ ఎహెడ్ డైరెక్టర్ శ్రీనివాసులు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ గేటెడ్ కమ్యూనిటీ కాలేజీకి చెందిన 60 మంది మహిళలు ఈ క్రికెట్ పోటీలలో పాల్గొన్నారు అని తెలిపారు. గేటెడ్ కమ్యూనిటీ కాలనీ వాసుల మధ్య మరింత స్నేహపూరిత వాతావరణం పెంపొందించాలని లక్ష్యంతో తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ క్రీడ పోటీల నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.తెలిపారు. గేటెడ్ కమ్యూనిటీ కాలనీ వాసుల మధ్య మరింత అందులో భాగంగా ఆదివారం మహిళలకు క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇందులో వివాంటిస్ స్ట్రైకర్స్ విజేతల నిలవగా మై ఫెయిర్ ముస్త్రాంగుస్స్ రన్నర్స్ గా నిలిచారని తెలిపారు. రేసింగ్ ఎహెడ్ డైరెక్టర్ శ్రీనివాస్ బహుమతుల అందించారు. ఈ సందర్భంగా ఎవరు మాట్లాడుతూ గేటెడ్ కమ్యూనిటీ కాలనీవాసులకు గత కొంతకాలంగా వివిధ క్రీడా పోటీల నిర్వహిస్తున్నమని తెలిపారు. మహిళా క్రికెట్ టోర్నమెంట్లో వివిధ గేటెడ్ కమ్యూనిటీ కాలేజీ నుంచి 60 మంది పైగా మహిళలు పాల్గొన్నారు. ఆదివారం రాత్రి జరిగిన ఫైనల్ పోటీలో వి ....... విజేతలుగా నిలిచారని తెలిపారు. మై ఫెయిర్ ముస్తాన్స్ వారి వివరించారు





# బండి సంజయ్ మానసిక పరిస్థితి సరిగ్గా లేదు.. ఎమ్మెల్యే కేపీ వివేకానంద ధ్వజం




**కరీంనగర్,** కేంద్రమంత్రి బండి సంజయ్ మా పార్టీ అధినేత కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. ఆధారాలు లేకుండా తీవ్ర ఆరోపణలు చేశారని మండిపడ్డారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే సంజయ్‌తో కలిసి మాట్లాడారు. బాధ్యతగల పదవిలో ఉండి కేసీఆర్ పట్ల చేసిన వ్యాఖ్యలను పార్టీతో పాటు తెలంగాణ ప్రజలు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు.బీజేపీ అధ్యక్ష పదవి పోటీ నెలకొన్న నేపథ్యంలో ఆ పదవి దక్కించుకోవడం కోసమే బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు చేశారని కేపీ వివేకానంద ఆరోపించారు. హోంశాఖ సహాయ మంత్రిగా ఉండి ఈ వ్యాఖ్యలు చేయడం ఆ పదవిని కించపరిచేలా ఉందని అన్నారు. బండి సంజయ్ మానసిక పరిస్థితి సరిగా లేదని విమర్శించారు. కేంద్ర మంత్రిగా ఉండి ఆయన చేస్తున్న ఈ వ్యాఖ్యలు దేశ గౌరవాన్ని కించపరిచేలా ఉన్నాయని అన్నారు. బండి సంజయ్‌కి దమ్ముంటే హైదరాబాద్‌కు ఒక నేషనల్ పార్క్ తీసుకురావాలని.. తెలంగాణకు నిధులు తీసుకురావాలని సూచించారు. ఆ దమ్ము, ఆ ధైర్యం లేక ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. రెచ్చగొట్టే మాటలతో రాజకీయాలు చేయాలని బండి సంజయ్ చూస్తున్నారని కేపీ వివేకానంద మండిపడ్డారు. ఇప్పటికైనా ఇలాంటి నాయకులను ప్రధాని మోదీ బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.బండి సంజయ్ వ్యాఖ్యలు సిగ్గుచేటు అని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ విమర్శించారు. బండి సంజయ్ వ్యాఖ్యలు కరీంనగర్ ప్రజలు సిగ్గుపడేలా ఉన్నాయని అన్నారు. కరీంనగర్‌కు గాని రాష్ట్రానికి గాని రావాల్సిన నిధుల కోసం ప్రయత్నించాలి.. తప్ప ఇలాంటి చిల్లర వ్యాఖ్యలతో మీ పదవిని కించపరచకండని హితవుపలికారు. చిల్లర వ్యాఖ్యలతో చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవాలని బండి సంజయ్‌కు సూచించారు.

# వాసవి స్వచ్ఛంద సంస్థ ఉచిత మంచినీటి సరఫరా ట్యాంకర్ ను ప్రారంభం.



**సంగారెడ్డి** :వేసవిలో సంగారెడ్డి పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం వాసవి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంగారెడ్డి మున్సిపాలిటీకి అందజేసిన ఉచిత మంచినీటి సరఫరా ట్యాంకర్ ను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి , క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం ప్రారంభించారు. వాసవి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా ఎండాకాలంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం మున్సిపాలిటీకి ట్యాంకర్ ను ద్వారా ప్రతిరోజు మంచినీటి సరఫరా వాసవి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలిపారు. చలికాలంలో వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు చలి నుండి కాపాడడం కోసం వాసవి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వాసవి స్వచ్ఛంద సంస్థ జిల్లాలో మంచి గుర్తింపు తెచ్చుకుందన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులను కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో వాసవి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు తోపాజి అనంత కిషన్, మున్సిపల్ కమిషనర్ ఎస్ సి వి కె చవాన్, వాసవి స్వచ్ఛంద సంస్థ, సభ్యులు, పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి.



**సంగారెడ్డి :** ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో సోమవారం మాట్లాడుతూ రోజుకో స్కూల్ వెలుస్తున్న జిల్లా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ఈ విద్యా సంవత్సరం పూర్తి కాకాముందే, నూతన విద్యా సంవత్స రంలో తమ పాఠశాలలో చేరాలని ప్రైవేట్ స్కూల్ ల యాజమాన్యాలు తల్లితండ్రు లను వేధిస్తున్నా యన్నారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి నాయకోటి రాజు, విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ గౌడ్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టీబీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి.

**వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడాలి. టి.బి కో ఆర్డినేటర్ అశోక్.**



**కరీంనగర్, :** యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వరల్డ్ టీబీ డే కార్యక్రమాన్ని ట్రైబల్ డిగ్రీ కళాశాల లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిబి జిల్లా కో ఆర్డినేటర్ అశోక్ హాజరై వరల్డ్ టీబి డే ని ఉద్దేశించి మాట్లాడారు.టీబీ వ్యాధి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని,అనుమానం ఉన్న వారంతా టీబి పరీక్ష చేయించుకోవాలన్నారు. ప్రాథమిక దశలోనే టీబీని గుర్తించి మందులు వాడితే సులభంగా నయమవుతుందన్నారు. ప్రభుత్వాసుపత్రి లోనూ టీబీ పరీక్ష అందు బాటులో ఉన్నాయని తెలిపారు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి టీబీ తొందర గావ్యాపిస్తుందని,అందువల్ల సమతుల పోషకాహారం తీసుకోవాలని సూచించారు.టీబీ వ్యాధి పరీక్షలకు (ప్రైవేట్ ఆసుపత్రిలో రూ.15 వేల వరకు ఖర్చు అవుతుందని,ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ పరీక్ష ఉచితంగా చేయడంతో పాటు మందులు అందిస్తారని తెలిపారు. ప్రభుత్వం తరపున ప్రతి నెలా టీబీ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న రూ.500 పోషకాహారానికి వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల కు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్,అధ్యాపకులు, యువ శక్తి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ పెట్టదు. అడుక్క తిననివ్వదు. కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ధ్వజం





**హైదరాబాద్ :** కాంగ్రెస్ పాలనలో పల్లెలన్నీ ధ్వంసమవుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. పారిశుధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని ధ్వజమెత్తారు. పల్లెలను పట్టించుకునే నాథుడు లేడు అని విమర్శించారు కేటీఆర్. రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో నెలకొన్న సమస్యలపై కేటీఆర్ స్పందించారు.అమ్మ పెట్టదు.. అడుక్క తిననివ్వదు.. అన్న చందంగా కాంగ్రెస్ పాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. పల్లెలు నాడు కేసీఆర్ పాలనలో ప్రగతి బాట పడితే.. నేడు 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధోగతి బాట పట్టాయన్నారు. 14 నెలలుగా సర్పంచులు లేక కేంద్రం నుండి నిధులు ఆగిపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు.12,754 గ్రామ పంచాయతీల్లో పాలన పడకేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందన్నారు. నాడు పచ్చబడ్డ పల్లెలు.. నేడు ఎండుతున్నాయి. తాగునీటికి గోస వచ్చిందన్నారు. వీధి దీపాలు వెలగడం లేదన్నారు. హరితహారం మొక్కల హాహాకారాలు.. పంచాయతీల నిర్వహణకు కార్యదర్శుల ఆపసోపాలు పాడుతున్నారని పేర్కొన్నారు.నాడు గ్రామాల కోసం పల్లె ప్రగతి.. పట్టణాల కోసం పట్టణ ప్రగతి నిర్వహించామని కేటీఆర్ తెలిపారు. హరితహారంలో మొక్కలు నాటించి గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం నిర్వహణ, మొక్కల సంరక్షణకు ట్రాక్టర్ల ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. వైకుంఠధామాలు, పల్లెప్రకృతి వనాల ఏర్పాటుతో దేశానికే అదర్శంగా నిలిచి అవార్డులు అందుకున్న తెలంగాణ పల్లెలు.. నేడు కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యంతో నిధులు లేక వెల వెలబోతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# 108 అంబులెన్సు వాహనంలో నిండు గర్భిణీ ప్రసవం..



**అనంతగిరి:**అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలానికి చెందిన బొర్రా గేటువలస పంచాయితీ కొయిటిగుడ గ్రామానికి చెందిన జన్ని పవిత్ర (25) తొమ్మిది మసాలా నిండు గర్భిణీ సోమవారం పురిటి నొప్పులు రావడంతో స్థానిక హెల్త్ ఆశ వర్కర్ సోమేల బంగారమ్మ సహాయంతో 108 సిబ్బందికి సంప్రదించి వాహనంలో తీసుకెళ్తుండగా,పురిటి నొప్పులు ఎక్కువ్వాడంతో మార్గం మధ్యలోనే ఆడబిడ్డకు జన్మనిచ్చింది.అనంతరం వారికి స్థానిక అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పరీక్షించి తల్లి బిడ్డ ఆరోగ్యంగానే ఉన్నారని ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

# హైబీపీ ఉన్నవారు తినాల్సిన పండ్లు ఇవి.. వీటిని తింటే బీపీ వెంటనే తగ్గుతుంది..!

మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాల్లో పొటాషియం కూడా ఒకటి. ఇది మనకు పలు రకాల పండ్లలో, ఇతర ఆహారాల్లో లభిస్తుంది. పొటాషియం ఉన్న ఆహారాలను తింటే రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. కనుకనే హైబీపీ ఉన్నవారు పొటాషియం అధికంగా ఉండే ఆహారాలను తినాలని వైద్యులు చెబుతుంటారు. పొటాషియం వల్ల బీపీని కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. అలాగే క్యాల్షియం, మెగ్నిషియం కూడా రక్తపోటును తగ్గించే సహాయ పడతాయి. పొటాషియం ఎక్కువగా మనకు పలు రకాల పండ్లలో లభిస్తుంది. ఆయా పండ్లలో ఫైబర్ కూడా అధికంగానే ఉంటుంది. అందువల్ల ఇది కొవ్వును కూడా తొలగిస్తుంది. కాబట్టి పొటాషియం మనకు అనేక విధాలుగా మేలు చేస్తుంది.పొటాషియం చేసే మేలు..పొటాషియం ఉన్న ఆహారాలను తింటే రక్తపోటు తగ్గుతుంది. బీపీ కంట్రోల్‌లో ఉంటుంది. మన శరీరంలోని అన్ని కణాలు సరిగ్గా పనిచేసేందుకు కూడా పొటాషియం అవసరం అవుతుంది. పొటాషియం ఒక మినరల్ కనుక శరీరంలో ఎలక్ట్రోలైట్లను సమతుల్యం చేసేందుకు కూడా పనికొస్తుంది. మనం రోజూ తినే ఆహారాల్లో ఉండే సోడియంను సమతుల్యం చేసేందుకు కూడా పొటాషియం ఉపయోగపడుతుంది. సోడియం అధికంగా ఉంటే బీపీ పెరుగుతుంది. కిడ్నీ సమస్యలు వస్తాయి. కనుక సోడియం స్థాయిలు నియంత్రణలో ఉండాలన్నా అందుకు పొటాషియం అవసరం అవుతుంది. ఇలా పొటాషియం మనకు పలు రకాలుగా మేలు చేస్తుంది.నేరేడు పండ్లు..నేరేడు పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. అలాగే విటమిన్ ఎ కూడా ఈ పండ్లలో అధికంగానే ఉంటుంది. ఈ సీజన్‌లో ఈ పండ్లు మనకు అధికంగా లభిస్తాయి. కనుక హైబీపీ ఉన్నవారు ఈ పండ్లను తింటే బీపీని నియంత్రించవచ్చు. అలాగే యాప్రికాట్‌లలోనూ మనకు పొటాషియం అధికంగానే లభిస్తుంది. ఇవి మనకు మార్కెట్‌లో డ్రై ఫ్రూట్స్ రూపంలో లభిస్తున్నాయి. ఈ పండ్లలో సోడియం తక్కువగా, పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తసరఫరాను మెరుగు పరిచి బీపీని తగ్గిస్తుంది. అలాగే అవకాడోలను ఆహారంలో భాగం చేసుకున్నా కూడా పొటాషియంను పొందవచ్చు. ఈ పండ్లలో మన ఆరోగ్యానికి మేలు చేసే కొవ్వులు ఉంటాయి. అలాగే పొటాషియం కూడా అధికంగానే ఉంటుంది. ఇవి రక్తపోటును తగ్గిస్తాయి.అరటి పండ్లు..అరటి పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. అయితే అరటి పండ్లను పొటాషియంకు మంచి నెలవుగా చెప్పవచ్చు. ఒక అరటి పండును తింటే సుమారుగా 2.83 గ్రాముల ఫైబర్, 422 మిల్లీగ్రాముల పొటాషియం లభిస్తుంది. ఇవి బీపీని తగ్గిస్తాయి. హైబీపీ ఉన్నవారు ఒక అరటి పండును తింటే వెంటనే బీపీ కంట్రోల్ అవుతుంది. అరటి పండ్లలో విటమిన్ సి కూడా అధికంగానే ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. తర్బూజా పండ్లను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. ఇందులో నీరు అధికంగా ఉంటుంది. ఈ పండ్లు పుచ్చకాయ కుటుంబానికి చెందినవి. పొటాషియం, విటమిన్లు ఎ, సి ఈ పండ్లలో అధికంగా ఉంటాయి. ఒక కప్పు అంటే 160 గ్రాముల తర్బూజాలను తింటే 495 మిల్లీగ్రాముల పొటాషియం లభిస్తుంది.ఈ పండును తొక్క తీసేసి తినాల్సి ఉంటుంది ఇలా పలు రకాల పండ్లను ఆహారంలో భాగం చేసుకుంటే పొటాషియం అధికంగా లభిస్తుంది. ఇవి బీపీని అదుపులో ఉంచుతాయి.

# మరణ రహస్యాలు..చివరి క్షణాల్లో కనిపించే మహాద్భుత దృశ్యాలు ఇవే..!

గరుడ పురాణం మరణం తరువాత జరిగే విషయాలను వివరిస్తుంది. మరణానికి ముందు కనిపించే కొన్ని ప్రత్యేక సంకేతాలను ఈ పురాణం వివరంగా చెప్పింది. మరణానికి సమీపంగా ఉన్న వ్యక్తి కొన్ని దృశ్యాలను, సంఘటనలను అనుభవిస్తాడని హిందూ గ్రంథాలు చెబుతున్నాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.హిందూ మతంలో అనేక శాస్త్రాలు, పురాణాలు ఉన్నాయి. వాటిలో గరుడ పురాణం ప్రత్యేక స్థానం పొందింది. ఈ పురాణం ముఖ్యంగా మరణం తరువాత జరిగే విషయాలను, మరణానికి ముందు వ్యక్తికి కనిపించే సంకేతాలను వివరంగా వివరిస్తుంది. గరుడ పురాణంలో గరుడుడు, విష్ణువు మధ్య సంభాషణలు ఉంటాయి. అందులో మరణానంతర జీవితం, ఆత్మ తరగింపు వంటి విషయాలు చెప్పబడతాయి.హిందూ మతంలో 18 మహాపురాణాలు ఉన్నాయి. వాటిలో గరుడ పురాణం ఒకటి. ఇందులో 19,000 శ్లోకాలు ఉన్నాయి. ఈ పురాణం విష్ణువుకు అంకితం చేయబడింది కాబట్టి దీనికి మహాపురాణ హోదా ఇవ్వబడింది. గరుడ పురాణం చదవడం ద్వారా మరణించిన వ్యక్తి ఆత్మకు మోక్షం లభిస్తుందని, అతని కుటుంబ సభ్యులకు ఆధ్యాత్మిక శాంతి లభిస్తుందని విశ్వాసం ఉంది. దీనితోపాటు ఆధ్యాత్మిక జ్ఞానం కూడా పొందవచ్చు. ఈ పురాణంలో వ్యక్తి మరణానికి ముందు కనిపించే సంకేతాల గురించి వివరణ ఇచ్చారు.గరుడ పురాణం ప్రకారం మరణానికి కొంత సమయం ముందు వ్యక్తి తన పూర్వీకులను చూస్తాడు. ఈ దర్శనం వ్యక్తి మరణం సమీపంలో ఉందని సూచిస్తుంది. పూర్వీకులను చూడటం ఒక ప్రత్యేక సంకేతంగా చెప్పబడింది. ఇది మరణం దగ్గర్లో ఉన్నట్లు తెలియజేస్తుంది.మరణానికి ముందు మరో ముఖ్యమైన సంకేతం వ్యక్తి తన నీడను చూడకపోవడం. గరుడ పురాణం ప్రకారం వ్యక్తి నీరు, నూనె, నెయ్యి, అద్దంలో తన నీడను చూడడు. ఇది మరణం సమీపంలో ఉన్న సంకేతం. ఈ దృశ్యం వ్యక్తి చివరి సమయం దగ్గరగా ఉన్నప్పుడు కనిపిస్తుంది.మరణ సమయం దగ్గరగా ఉన్నప్పుడు వ్యక్తి ఒక మర్మ ద్వారం కనిపిస్తుంది. ఈ ద్వారం నుండి వెలువడే తెల్లని కాంతి కిరణాలు మరణం సమీపంలో ఉందని సూచిస్తాయి. ఇది ఒక రహస్య ద్వారం అని గరుడ పురాణం చెబుతుంది.గరుడ పురాణంలో చెప్పబడిన మరో ముఖ్యమైన విషయం యమదూత దర్శనం. వ్యక్తి మరణానికి కొంత సమయం ముందు యమదూతలను కూడా చూస్తాడు. యమదూతలను చూడడం ద్వారా మరణానికి కేవలం కొన్ని క్షణాలే మిగిలి ఉన్నట్లు తెలుస్తుంది. మరణం తరువాత గరుడ పురాణాన్ని 13 రోజులపాటు పఠిస్తారు. దీనివల్ల ఆత్మ మోక్షం పొందుతుందని, మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆధ్యాత్మిక శాంతి కలుగుతుందని విశ్వాసం ఉంది. గరుడ పురాణం పఠించేటప్పుడు నియమాలు పాటించడం చాలా ముఖ్యం.

# కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటలు నిలుపుకోవాలి

### ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ధర్నా




**మంత్రాలయం :**ఎన్నికల ముందు ఇచ్చిన మాటలు కూటమి ప్రభుత్వం నిలుపుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి.అంజిబాబు డిమాండ్ చేశారు. సోమవారం ఆ పార్టీ మండల కార్యదర్శి హెచ్ జయరాజు ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ధర్నా నిర్వహించి డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ ఎస్ రవి కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని ఇల్లు లేని ప్రతి పేదవాడికి మూడు సెంట్లు స్థలం కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి జయరాజ్ మాట్లాడుతూ.. మండలంలో నెలకొన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యలను వెంటనే తీర్చాలని, ప్రధానంగా మండలంలో నెలకొన్న తాగునీటి కొరత ను దృష్టిలో ఉంచుకొని అవసరమైన చోట కొత్త పైపులైను ను ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యంగా మంత్రాలయం నుండి కల్లుదేవకుంట చిలకలదోన గ్రామాలకు వేసిన పాత ఎన్‌ఎపి పైపులైను తొలగించి కొత్త పైపులైను వేసి, నీటి సరఫరా చేయాలని, స్థానికంగా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును ఏర్పాటు చేయాలన్నారు. మండల పరిధిలోని గ్రామాలలో నీటి ఎద్దడిని నివారించి, గ్రామాల్లో ప్రతి ఇంటికి తాగునీటి కుళాయిలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని, నియోజకవర్గ కేంద్రంలో కనీసం వంద పడకల ఆసుపత్రి లేకపోవడం ప్రభుత్వానికి సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. అంతకు ముందు ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి రాఘవేంద్ర సర్కిల్ లో ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద కడుబూరు మండల కార్యదర్శి తిక్కన్న, కార్యకర్తలు లక్ష్మన్న, అనిల్, ప్రాణేషు, అంజి, మారెప్ప, సురేషు, వీరేష్, దావీదు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 27వ తేదీన ముఖ్యమంత్రి పోలవరం పర్యటన

### సిఎం పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు
### జేసీ పి.ధాత్రిరెడ్డి తో కలిసి పోలవరంలో సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



**పోలవరం:-**ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఈనెల 27వ తేదీన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పరిశీలన చేసేందుకు విచ్చేయుచున్న దృష్ట్యా ముఖ్యమంత్రి పర్యటనా ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సోమవారం ప్రాజెక్ట్ సైట్ లో పరిశీలించారు. అనంతరం ప్రాజెక్ట్ సైట్ సమావేశపు హాలులో జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించేందుకు పోలవరం విచ్చేస్తారని, ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులందరూ పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పనులలో డయాఫ్రమ్ వాల్, అప్పర్ కాఫర్ డాం, లోయర్ కాఫర్ డాం, గ్యాప్ 1, గాప్ 2 , వైబ్రో కంప్రెషన్,తదితర పనులను పరిశీలించే అవకాశం ఉందన్నారు. అనంతరం అధికారులతో సమీక్షిస్తారన్నారు.ముఖ్యమంత్రి పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించే ప్రదేశాలలో పనుల ప్రగతి సూచించే విధంగా ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటుచేసి, వివరాలు సీఎం కి తెలియజేయాలన్నారు. ఆయా ప్రదేశాలలో ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయి అధికారులను నోడల్ అధికారులుగా నియమించడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు చేయాలనీ పోలీస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు వచ్చే శాసనసభ్యులు, ప్రముఖులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు.వేసవి తీవ్రత దృష్ట్యా ముఖ్యమంత్రి వర్యులు పాల్గొనే ప్రదేశాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి,ఓ.ఆర్.ఎస్.ప్యాకెట్లు,వడదెబ్బ నివారణకు సంబంధించిన మందులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అంతకుముందు డయాఫ్రమ్ వాల్, అప్పర్ కాఫర్ డాం, లోయర్ కాఫర్ డాం, గ్యాప్ 1, గాప్ 2 , వైబ్రో కంప్రెషన్, తదితర పనులను కలెక్టర్ పరిశీలించారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పిధాత్రిరెడ్డి, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాములు నాయక్, అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు,ఆర్డీఓ రమణ, పోలవరం ప్రాజెక్ట్ సూపెరింటెం డెంటింగ్ ఇంజనీర్ రెడ్డి రామచంద్రరావు, డిఈ డి.శ్రీనివాస్, సిఐ బాల్ సురేష్ బాబు, ఎస్ఐ పవన్ కుమార్, పోలవరం ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

# చింతలపూడి నగర పంచాయతీలోని చెరువులను కాపాడండి మహాప్రభు



**చింతలపూడి:-**చింతలపూడి నగర పంచాయతీలో ఉన్న చెరువులను సర్వే చేసి చెరువు ముందు చెరువు వెనక ఉన్న ఆక్రమణలను తొలగించాలని సిపిఐ చింతలపూడి పట్టణ కమిటీ డిమాండ్. చింతలపూడి నగర పంచాయతీలో మొత్తం 21 చెరువులు ఉన్నాయని దీనిలో ఆర్ఎస్ నెంబర్ 798/2 విస్తీర్ణం 2.09 రావికోయకుంట 1513 విస్తీర్ణం 9 ఎకరాల 58 సెంట్లు మాదిగకుంట 1120 /2 నాచుకుంట ఇవి పూర్తిగా కనుమరుగయ్యి వివిధ పేర్లతో ఆన్లైన్ అడంగల్ లో నమోదయి ఉన్నాయని. చింతలపూడి పెద్ద చెరువు బోయగూడెం చెరువు వేగి లింగేశ్వర స్వామి చెరువు మొహిద్దిన్ కుంట ఈ చెరువుల ముందు భాగం వెనుక భాగం ఆక్రయించబడి బిల్డింగులు కట్టబడ్డాయి ఇంకా భవన నిర్మాణాలు జరుగుతున్నాయని మిగిలిన చెరువులు సైతం ఆక్రమించబడి సాగుభూములుగా మారుతున్నాయని వీటిని సర్వే చేయాలని ఆక్రమణలు తొలగించాలని. 18.3.2025 తేదీన సిపిఐ పట్టణ కమిటీ చింతలపూడి మున్సిపల్ కమిషనర్ గారికి కలిసి వినతి పత్రం ఇచ్చామని. కమిషనర్ గారు సర్వేర్ల కొరత ఉన్నారని రెవెన్యూ డిపార్ట్మెంట్ వారిని అడిగామని కొంత సమయం కావాలన్నారని దీనిపై ఈరోజు జిల్లా జాయింట్ కలెక్టర్ గారిని కలిసి చింతలపూడి నగర పంచాయతీలో ఉన్న చెరువులను సర్వే చేయాలని చెరువుల ఆక్రమణలు తొలగించాలని చింతలపూడి నగర పంచాయతీకి సర్వేర్ను కేటాయించాలని కోరినట్లు సిపిఐ చింతలపూడి మండల సహాయ కార్యదర్శి తొర్లపాటి బాబు తెలిపారు.ఈ వినతి పత్రాన్ని అడిషనల్ డైరెక్టర్ సర్వే డిపార్ట్మెంట్ అన్సార్ కి సమర్పించడం జరిగింది.తెలిపారు ఈ కార్యక్రమంలో చింతలపూడి సిపిఐ సిపిఎం నాయకులు పాల్గొన్నారు

# అడవిని తలపిస్తున్న లింగపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

### ఎమ్మెల్యే ఆదేశాలను పట్టించుకోని వైనం..
### ఆసుపత్రి ముంగిట అపరిశుభ్ర వాతావరణం..
### పిచ్చి మొక్కలతో ఆసుపత్రి






**లింగపాలెం:-**లింగపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో విపరీతమైన పిచ్చి మొక్కలు మరియు చెత్త చెదారం అంతేకాకుండా ప్రవేట్ వాహనాలు పెట్టడం వలన ఆసుపత్రికి వచ్చే రోగులకు చాలా ఇబ్బందికరంగా మారింది. ఆసుపత్రికి రావడానికి కూడా రోగులు భయపడే సందర్భాలు ఉన్నాయని విమర్శలు వస్తున్నాయి. ఎందుకంటే ఆసుపత్రి ఆవరణ చుట్టు ప్రక్కల శుభ్రం లేకపోవడం, ఆసుపత్రి కి వచ్చే రోగులకు దోమల బెడద బారిన పడుతున్నారు. ఆసుపత్రి యాజమాన్యం కూడా పట్టించుకోకపోవడం పరిపాటి అయ్యింది. గతంలో అయితే ఈ ఆరోగ్య కేంద్రానికి కమిటీ మెంబర్లు ఉండేవారు అప్పటి చైర్ పర్సన్ ఆరోగ్య కేంద్రం చుట్టూ ప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేవారు.అయితే ప్రస్తుతం ఆసుపత్రి కమిటీ లేకపోవడంతో ఆవరణం మొత్తం పిచ్చి మొక్కలతో నిండిపోయి అడవిని తలపిస్తుంది.గత ప్రభుత్వం హయాంలో ఆసుపత్రికి మౌలిక సదుపాయాలు కల్పించలేదు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఆసుపత్రి కి నిధులు ఇచ్చి కార్పొరేట్ ఆసుపత్రి హంగులతో ఉండేలాగా ఆసుపత్రిని అభివృద్ధి చేయాలనీ ప్రజలు కోరుతున్నారు

# పేపర్ కప్పులో టీ, కాఫీ తాగుతున్నారా?.. తస్మాత్ జాగ్రత్త!



నిద్ర లేచిన దగ్గర నుంచి పడుకునే వరకు ప్లాస్టిక్ లేకుండా మానవులకు ఏ పనికావడం లేదు. టీ, కాఫీ, టిఫిన్, భోజనం ఇలా అన్నింటిని నిషేధిత ప్లాస్టిక్ కవర్లలో తెచ్చుకొని ఆరగిస్తున్నాం. సిటీలో ప్రతి గల్లీకో కర్రీ పాయింట్ ఉంటుంది. అడుగడుగున ఓ టీ స్టాట్ ఉంటుంది. వాటిలో ప్లాస్టిక్ విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. వేడి వేడి కూరలు, సాంబార్, వేడి వేడి టీ ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్ చేసి ఇస్తుంటారు. ఇలా వేడి వేడి పదార్థాల ప్లాస్టిక్‌లో ప్యాక్ చేయడం వల్ల ఆరోగ్యానికి ప్రమాకరంగా మారుతోంది.పర్ కప్పుల్లో టీ, కాఫీ తాగడం డేంజర్ అని హెచ్చరిస్తున్నారు వైద్యులు. పేపర్ కప్పుల్లో తాగితే స్లో పాయిజన్ తాగినట్లేనని చెబుతున్నారు. ఎందుకంటే పేపర్ కప్పులో ద్రవం ఉండదు. వాటర్ప్రూఫింగ్ కోసం కాగితం కప్పులలో చాలా సన్నని ప్లాస్టిక్ పొర ఉంటుంది. దీన్నే మైక్రోప్లాస్టిక్స్ అంటారు. ఈ మైక్రోప్లాస్టిక్స్ ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం. అయితే మనం టీ తాగడానికి వెళ్లినప్పుడు పేపర్ కప్పే మందిదనుకొని దాంట్లోనే టీ తాగుతాం.కర్రీ పాయింట్‌లో ప్రతి దాన్ని కవర్లలో కట్టి ఇస్తుంటారు. ఈ వేడి పదార్థాలను ప్లాస్టిక్ కవర్లలో తీసుకెళ్లి తినడం వల్ల శరీరానికి హాని చేసే కారకాలు మన శరీరంలో చేరుతున్నాయి. ఇవి రక్తంలోని హార్మోన్ల వ్యవస్థను దెబ్బతీసి రక్తప్రసరణకు ఆటంకంగా మారుతాయి. గతంలో ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు ఓ సంచి తమ వెంట తీసుకెళ్లేవారు ప్రజలు. నిత్యావసరాలు, కూరగాయలు ఆ సంచిలో తెచ్చేవారు. ఇప్పుడు మా పరిస్థితి లేదు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించకపోతే చాలా ప్రమాదమని వైద్యులు, పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు.ఎన్నో నివేదికలు హెచ్చరిస్తున్నాయి. ఎంతోమంది నిపుణులు సలహాలు, సూచనలు ఇస్తున్నారు. అయినా ఇదే తీరు. ఏమవుతుందిలే అన్న నిర్లక్ష్యం. వెరసి ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతోంది. ప్లాస్టిక్ కాలుష్యం కారణంగా ఏటా 10 లక్షలమంది ప్రాణాలు కోల్పోతున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి.

# పై బాల్ ట్యాంపరింగ్ ఆరోపణలు..



ఐపీఎల్ 2025 మూడో మ్యాచ్ నిన్న చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో ముంబై ఇండియన్స్ చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య జరిగింది. ఈ మ్యాచులో చెన్నై నాలుగు వికెట్ల తేడాతో ముంబైపై విజయం సాధించింది. కానీ మ్యాచ్ సమయంలో చెన్నై ఆటగాళ్లు బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారనే ఆరోపణలు వస్తున్నాయి. ఎందుకంటే అందుకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.ఆ వీడియోలో ఏముందంటే..వీడియోలో చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, లెఫ్ట్ హ్యాండ్ పేసర్ ఖలీల్ అహ్మద్‌ను ఏదో సైగ చేస్తూ కెమెరాకు చిక్కాడు. ఆ క్రమంలో ఖలీల్ అహ్మద్ తన ప్యాంటు జేబులోంచి ఏదో తీస్తున్నట్లు కనిపిస్తుంది. అలాగే, రుతురాజ్ గైక్వాడ్ కూడా అతనికి ఏదో ఇచ్చిన తర్వాత, అతను దానిని తన జేబులో ఉంచుకున్నాడు. ఇది ఇద్దరు ఆటగాళ్ల మధ్య జరిగిన రహస్య సంభాషణగా అనిపిస్తుంది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో చెక్కర్లు కోడుతోంది.అసలు ఏం ఇచ్చాడు..ఈ వీడియో ప్రస్తుతం పెద్ద చర్చకు దారితీసింది. ఎందుకంటే ఈ వీడియో చూసిన అనేక మంది ఈ ఆటగాళ్లు బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారని ఆరోపిస్తున్నారు. రుతురాజ్‌కు పేసర్ ఖలీల్ అహ్మద్ ఇసుక లాంటి అట్ట ముక్క ఇచ్చాడని పలువురు ఆరోపిస్తున్నారు. ఆ ఇసుక అట్టను బంతిపై రుద్దడం వల్ల బంతి బౌలర్లకు సహాయపడుతుందని అంటున్నారు. ఇది ఫాస్ట్ బౌలర్ల బంతిని స్వింగ్ చేయడానికి సులభతరం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు.చెన్నైపై రెండేళ్ల వేటు తప్పదా..ఈ ఆరోపణల నేపథ్యంలో ఐపీఎల్ బోర్డ్ ఈ అంశంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి మరి. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఇప్పటికే గతంలో ఇలాంటి ఫిక్సింగ్ ఆరోపణలపై 2 సంవత్సరాల నిషేధాన్ని ఎదుర్కొంది. ఇప్పుడు అదే చెన్నై జట్టుపై మళ్ళీ బాల్ ట్యాంపరింగ్ ఆరోపణలు వచ్చాయి. దీనిపై చెన్నై ఫ్రాంచైజీ నుంచి ఇంకా ఎలాంటి సమాచారం రాలేదు. ఇది చూసిన నెటిజన్లు మాత్రం చెన్నైకి మరో రెండేళ్ల వేటు తప్పదని కామెంట్లు చేస్తున్నారు.

# నల్ల ట్యాక్సీ అంటూ ఆర్చర్‌పై వివాదస్పద వ్యాఖ్యలు.. హర్భజన్‌పై తీవ్ర ఆగ్రహం





తనదైన శైలిలో ఎప్పుడూ దూకుడుగా మాట్లాడే హర్భజన్ సింగ్ తాజాగా మరో వివాదంలో చిక్కుకున్నాడు. ప్రస్తుతం ఐపీఎల్ కామెంటేటర్‌గా వ్యవహరిస్తున్న హర్భజన్ సింగ్ తాజాగా ఉప్పల్‌లో జరిగిన సన్ రైజర్స్ హైదరాబాద్, రాజస్తాన్ రాయల్స్ మ్యాచ్ సందర్భంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. రాజస్తాన్ రాయల్స్ తరఫున ఆడుతున్న ఇంగ్లండ్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ రంగును ఉద్దేశించి మాట్లాడాడు. అవి జాత్యాహంకార వ్యాఖ్యలు అంటూ నెటిజన్లు తప్పుపడుతున్నారు ఆదివారం ఎస్ఆర్‌హెచ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్చర్ భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. 4 ఓవర్లు వేసి ఒక్క వికెట్ కూడా తీయకుండా 76 పరుగులు ఇచ్చాడు. ఎస్ఆర్‌హెచ్ ఇన్నింగ్స్ 18వ ఓవర్ వేసిన ఆర్చర్ బౌలింగ్‌లో హెన్రిచ్ క్లాసెన్ రెండు ఫోర్లు బాదాడు. ఆ సందర్భంగా హర్భజన్ మాట్లాడుతూ.. లండన్‌లో నల్ల ట్యాక్సీల మీటర్ వేగంగా పరిగెడుతుందని, ఇక్కడ ఆర్చర్ సాబ్ మీటర్ కూడా వేగంగా పరిగెడుతోంది అంటూ హర్భజన్ కామెంట్ చేశాడు. ఆర్చర్ రంగును పరోక్షంగా ఉద్దేశిస్తూ.. ఆ నల్ల ట్యాక్సీలతో పోల్చడంపై వివాదం రాజుకుంది.ఈ వ్యాఖ్యలు నెటిజన్ల దృష్టికి వెళ్లడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హర్భజన్ మాట్లాడిన మాటలకు సంబంధించిన వీడియోను షేర్ చేస్తూ అతడిపై విమర్శలు చేస్తున్నారు. భజ్జీని వెంటనే కామెంట్రీ ప్యానల్ నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

# గుడ్ న్యూస్..ఈ ఛార్జీలను తొలగించిన అమెజాన్..



ప్రముఖ ఈ కామర్స్ సంస్థ అమెజాన్ ఇటు యూజర్లకు డిస్కౌంట్లు ఇవ్వడంతోపాటు మరోవైపు విక్రయదారులకు కూడా ప్రత్యేక రాయితీలను అందిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా అమెజాన్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. ఆ వివరాలేంటో ఇక్కడ చూద్దాం. ప్రస్తుత రోజుల్లో అనేక మంది వారు తయారు చేసిన ఉత్పత్తులను ఆన్ లైన్ విధానంలో ఫ్లిప్ కార్ట్, అమెజాన్ వంటి సంస్థల ద్వారా సేల్ చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. అలాంటి వారికి అమెజాన్ ఇండియా తాజాగా గుడ్ న్యూస్ తెలిపింది. ఈ క్రమంలో రూ.300 కంటే తక్కువ ధర ఉన్న 1.2 కోట్ల ఉత్పత్తులపై రిఫెరల్ ఫీజులను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.పెద్ద ఉపశమనంఇప్పటివరకు అమెజాన్ ప్లాట్‌ఫామ్‌పై అమ్మకాలు జరిపే ప్రతి విక్రేతకు రిఫెరల్ ఫీజు అనేది ప్రధాన భారంగా ఉండేది. కానీ ఇప్పుడు వారి ఉత్పత్తులు అమ్ముతున్నవారికి ఈ ఫీజును తొలగించడంతో అమెజాన్ ద్వారా అమ్మకాలు చేస్తున్న వ్యాపారాలకు పెద్ద ఉపశమనం కలిగింది. ఈ మార్పుతో విక్రేతలకు, ముఖ్యంగా చిన్న వ్యాపారాలకు తమ ఉత్పత్తులకు సంబంధించి మరిన్ని లాభాలు రానున్నాయి.విక్రేతలకు మెరుగైన అవకాశాలుఈ కొత్త నిర్ణయం ద్వారా ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న విక్రేతలు, చిన్న వ్యాపారాలు, అమెజాన్ ప్లాట్‌ఫామ్‌లో మరింత స్థిరపడేందుకు అవకాశం లభిస్తుంది. ఈ నేపథ్యంలో అమెజాన్ ప్రస్తుతం 135 విభాగాల్లో రిఫెరల్ ఫీజును తొలగించింది. వాటిలో దుస్తులు, బూట్లు, ఫ్యాషన్ ఆభరణాలు, కిరాణా ఉత్పత్తులు, గృహ అలంకరణ, అందం, బొమ్మలు, వంటగది ఉత్పత్తులు, ఆటోమోటివ్ వస్తువులు, పెంపుడు జంతువుల వంటి పలు రకా ల ఉత్పత్తులు ఉన్నాయి.మరోవైపు కస్టమర్లకు కూడా..అమెజాన్ ఒక కిలో కంటే తక్కువ బరువున్న వస్తువుల నిర్వహణ రుసుములను కూడా తగ్గించింది. ఈ మార్పుతో, విక్రేతలు తక్కువ రుసుము చెల్లించి తమ ఉత్పత్తులను సులభంగా స్టోర్ చేసుకోవచ్చు. ఇదే సమయంలో అమెజాన్ ఫ్లాట్ రేట్ షిప్పింగ్ విధానాన్ని కూడా ప్రవేశపెట్టింది. ఈ వ్యవస్థ ద్వారా, ఉత్పత్తుల బరువు, పరిమాణం లేదా దూరం వంటి అంశాలు కాకుండా, ఒక స్థిరమైన ధరను మాత్రమే వసూలు చేస్తాయి.ఈ కొత్త రేట్ ఇకపై 75 నుంచి రూ.65కి తగ్గింది. ఇది షిప్పింగ్ ఖర్చులను మరింత తగ్గిస్తుంది. ఈ క్రమంలో రుసుములను తగ్గించడం వల్ల కస్టమర్లకు కూడా తక్కువ ధరలకు ఉత్పత్తులు లభించనున్నాయి. ఈ కొత్త నిర్ణయాలు, కొత్త రుసుములు అమల్లోకి వస్తాయి.

## భారీ లాభాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు

ఇవాళ స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో ముగిశాయి. గత వారం వరుసగా ఐదు రోజుల పాటు భారీ స్థాయిలో పెరిగిన భారత స్టాక్ మార్కెట్లు ఈ వారం ప్రారంభం రోజున సైతం అదే తీరు కొనసాగించాయి. మార్కెట్లకు విదేశీ జోష్, ఫెడ్,ఎఫ్ఐఐల పెట్టుబడుల బూస్టింగ్ భారీగా ప్రభావం చూపింది. ఈ ఉదయం మార్కెట్ ప్రారంభమైన కొన్ని నిమిషాలు ఒడిదుడుకులు ఎదుర్కొని ఆ తర్వాత నుంచి ఏకబిగిన మార్కెట్లు భారీగా పెరిగాయి.తొలుత మార్కెట్ సెంటిమెంట్ బాగుండడంతో అన్ని ఇండెక్స్ లు ఈ వారాన్ని లాభాలతో ప్రారంభించాయి. మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,079 పాయింట్లు పుంజుకొని 77,984 వద్ద నిలిచింది. ఒక దశలో సెన్సెక్స్ 80వేల మార్క్ ని టచ్ చేయడం ఇవాళ్టి ట్రేడింగ్ లో ఒక



విశేషం. ఇక, నిఫ్టీ 308 పాయింట్లు ఎగబాకి 23,658 దగ్గర నిలిచింది. బ్యాంక్ నిఫ్టీ ఇవాళ ఏకంగా 1,111 పాయింట్లు పెరిగి 51,704 దగ్గర ముగిసింది. ఫిన్ నిఫ్టీ 489 పాయింట్లు పెరిగి 25, 057 దగ్గర ముగియగ, బ్యాంక్ ఎక్స్ భారీగా 1,471 పాయింట్లు పెరిగి 59,644 దగ్గర ముగిసింది.అటు, మిడ్ క్యాప్ ఇండెక్స్‌లు కూడా లాభాల్లోనే ముగిశాయి. డాలరుతో పోలిస్తే రూపాయి విలువ రూ. 85.59 దగ్గర ఉంది. ముఖ్యంగా బ్యాంకింగ్ స్టాక్స్ అన్ని ఇండెక్స్ లను ముందుకు నడిపించాయి. దీంతో వరుసగా ఆరో ట్రేడింగ్ సెషన్‌లోనూ సూచీలు భారీగా లాభపడ్డాయి. దీంతో మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలోని ఆయా కంపెనీల మార్కెట్ విలువ దాదాపు రూ.5 లక్షల కోట్ల మేర పెరిగి

## ఒకే రీఛార్జ్‌తో ముగ్గురికి ఉపయోగం.. సరికొత్త ప్లాన్ ప్రవేశపెట్టిన బీఎస్ఎన్ఎల్





భారత టెలికాం రంగంలో ఆయా కంపెనీల మధ్య పోటీ క్రమంగా పెరుగుతోంది. ఈ క్రమంలో ప్రధానంగా ప్రభుత్వ సంస్థ వినియోగదారులను ఆకట్టుకునేందుకు ప్రత్యేక ఆఫర్లను ప్రకటిస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా, బీఎస్ఎన్ఎల్ కొత్త ఫ్యామిలీ ప్లాన్‌ను అనౌన్స్ చేసింది. దీని స్పెషల్ ఏంటంటే ఒకే రీఛార్జ్‌తో ముగ్గురు కుటుంబ సభ్యులు సేవలను పొందవచ్చు. ఈ ప్లాన్ అన్ని పోస్ట్‌పెయిడ్ వినియోగదారుల కోసం అమల్లో ఉంటుందని కంపెనీ తెలిపింది.ఫ్యామిలీ ప్లాన్‌దీంతో కొత్తగా ప్రవేశపెట్టిన రూ.999 ఫ్యామిలీ ప్లాన్, వినియోగదారుల ఆదరణను క్రమంగా పెంచుకుంటోంది. ఈ ప్లాన్ ద్వారా ఒక వ్యక్తి రీఛార్జ్ చేసుకుంటే, మరో ఇద్దరు కూడా దీని సేవలను పొందవచ్చు. ఈ విధంగా, ముగ్గురు కుటుంబ సభ్యులు ఒకే ధరకు సేవలను వినియోగించుకోవచ్చు. ప్రత్యేకంగా ఈ ప్లాన్ ద్వారా వ్యక్తిగత ప్లాన్‌ల అవసరాన్ని తొలగించి, కుటుంబంలో ఉన్న వారందరికీ సమానమైన సేవలు అందించడం సాధ్యమవుతుంది.ఒకే రీఛార్జ్‌తో ముగ్గురికి సేవలుబీఎస్ఎన్ఎల్ ఫ్యామిలీ ప్లాన్ ప్రత్యేకత ఏమిటంటే, ఇది మూడు వేర్వేరు కనెక్షన్‌లను ఒకే రీఛార్జ్‌తో అనుసంధానం చేసుకోవచ్చు. దీంతో, వేర్వేరు వ్యక్తుల కోసం ప్రత్యేక రీఛార్జ్‌లు చేయాల్సిన అవసరం కూడా ఉండదు. ఒకే ప్లాన్‌లో ముగ్గురు కుటుంబ సభ్యులు సేవలను పొందవచ్చు. ఆ క్రమంలో ప్రతి యూజర్‌కు సొంతంగా 75 డేటా, రోజు 100 ఉచిత , అపరిమిత ఉచిత కాలింగ్ సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి.రూ.999 ఫ్యామిలీ ప్లాన్‌లో భాగంగా ప్రతి వినియోగదారునికి 75 డేటా కేటాయించబడుతుంది. అంటే ఇది మొత్తం ముగ్గురికి కలిపి 300డేటా లభిస్తుంది. ముఖ్యంగా కుటుంబ సభ్యులు ఒకేసారి వాడటానికి, అలాగే, ప్రతి యూజర్‌కు రోజుకు 100 ఉచిత లభిస్తాయి.అపరిమిత కాలింగ్ సేవలుఈ ప్లాన్ మరో ముఖ్యమైన ప్రయోజనం ఏంటంటే అపరిమిత ఉచిత కాలింగ్. ఇది ప్రాథమిక వినియోగదారుకు మాత్రమే కాకుండా, కనెక్ట్ చేయబడిన ఇతర నంబర్లకు కూడా అపరిమిత ఉచిత కాలింగ్ సేవలను అందిస్తుంది.

## ధోని ఏ భాషకు ఎక్కువగా ఆకర్షితుడయ్యాడు.. హిందీ, ఇంగ్లీష్, తమిళ్ మాత్రం కాదు



క్రికెట్ ప్రపంచంలో మహేంద్ర సింగ్ ధోని గురించి తెలియని వారు దాదాపు ఉండరని చెప్పవచ్చు. ఎన్నో రికార్డులు నెలకొల్పిన ధోని, ఎప్పటికప్పుడు తన ఆట తీరుతో అభిమానులను ఆకర్షిస్తూనే ఉంటాడు. కొత్త కొత్త ప్రయోగాలు చేస్తూ వార్తల్లో నిలుస్తుంటాడు. ఈ క్రమంలోనే తాజాగా ధోని ఓ మీడియాతో మాట్లాడిన క్రమంలో తనకు ఎంతో ఇష్టమైన కామెంట్రీ, ప్రాంతీయ భాష గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నాడు.ఆసక్తికరంగా ఉంటుందని..ఆ క్రమంలో మాట్లాడిన ధోని హిందీ, ఇంగ్లీష్, తమిళ భాషలపై ఆసక్తి చూపకుండా, విభిన్న ప్రాంతీయ భాష గురించి ప్రస్తావించడం విశేషం. ఆయన చెప్పినట్లు తనకు హర్యాన్వి భాషలో ఉన్న కామెంట్రీ అంటే ఇష్టమని ధోని తెలిపాడు. ఇది చాలా ఉత్సాహభరితంగా ఉంటుందని, చాలా ఆత్మీయంగా అనిపిస్తుందన్నారు. ఇది తన స్కూల్ సమయంలో రేడియో కామెంట్రీని గుర్తుకు తెస్తుందనీ ప్రస్తావించారు. ఆ పద్ధతి ఆసక్తికరంగా ఉంటుందని, ఆటను అనుభవించడానికి కొత్తగా అనిపిస్తుందన్నారు.అనేక విషయాలనుఈ క్రమంలో తాను ప్రాంతీయ భాషలలో ఉన్న కామెంట్రీని పెద్దగా వినలేదని, కానీ ముఖ్యంగా బిహారీ (భోజ్‌పురి) కామెంట్రీ ఉత్సాహంగా ఉంటుందని ధోని అభిప్రాయం వ్యక్తం చేశాడు. ప్రస్తుతం ఎక్కువగా ఇంగ్లీష్ లేదా హిందీ చూస్తున్నానని, కానీ వివిధ టోర్నమెంట్లలో ఉన్న అనుభవం ప్రతి ఒక్కరికి కొత్త అనుభూతులను ఇస్తుందన్నారు. ఆ క్రమంలో వారు మాకు అనేక విషయాలను పరిచయం చేస్తారని, అదే సమయంలో ఇతర విషయాలను కూడా పరిశీలిస్తామన్నారు.ప్రాంతీయ భాషల్లోప్రత్యేకంగా జట్టు వ్యూహం, వాటి మెరుగుదల కోసం విభిన్న ప్రాంతీయ భాషల్లో కామెంట్రీ వినడం ఎంతగానో సహాయపడుతుందన్నారు. ఆ విధంగా, జట్టు విషయంలో మార్పు చేసే అవకాశాలు పెరుగుతాయన్నారు. దీనిని బట్టి చూస్తే ధోని స్థానిక సమాజం, వారి అభిరుచులకు కూడా గౌరవం ఇస్తుందన్నారు.

## వైజాగ్‌లో వాతావరణం ఎలా ఉంది.. మ్యాచ్‌కు వర్షం అడ్డుపడుతుందా




వైజాగ్‌లో ఐపీఎల్ మ్యాచ్‌కు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. 1,700 మంది పోలీసులతో భారీ భద్రతా ఏర్పాటు చేశారు. స్టేడియం సమీప ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నారు. ఇప్పటికే అభిమానులు భారీ సంఖ్యలో స్టేడియంకు చేరుకున్నారు. అయితే వైజాగ్‌లో వాతావరణ పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది.విశాఖపట్నం ఓ ఐపీఎల్ మ్యాచ్‌కు ఆతిథ్యమివ్వబోతోంది. సోమవారం రాత్రి 7.30 గంటలకు ఢిల్లీ క్యాపిటల్స్ లక్నో సూపర్ జెయింట్స్ తలపడుతున్నాయి. ఈ మ్యాచ్‌కు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. 1,700 మంది పోలీసులతో భారీ భద్రతా ఏర్పాటు చేశారు. స్టేడియం సమీప ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నారు. ఇప్పటికే అభిమానులు భారీ సంఖ్యలో స్టేడియంకు చేరుకున్నారు. అయితే వైజాగ్‌లో వాతావరణ పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది వైజాగ్ చుట్టు పక్కల ప్రాంతాలు, అనకాపల్లి జిల్లాలో మధ్యాహ్నం వర్షం కురిసింది. వైజాగ్‌లో మాత్రం వర్షం కురవకపోయినప్పటికీ ఆకాశం మేఘావృతమై ఉంది. వర్షం కురిసే సూచనలు కనిపిస్తున్నాయి. వాతావరణ శాఖ కూడా వైజాగ్‌లో వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అయితే సోమవారం సాయంత్రం వరకు వైజాగ్ నగరంలో వర్షం కురవలేదు. మ్యాచ్ జరిగే సమయంలో కూడా వర్షం కురవకపోతే క్రికెట్ అభిమానులకు పండగే.

## ఐపీఎల్ బాగానే ఉంది.. మరింత మసాలా అవసరం లేదు: ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌పై ధోనీ స్పందన



ఐపీఎల్‌లో ఇంపాక్ట్ ప్లేయర్ అంటూ 2023లో ప్రవేశపెట్టిన కొత్త వెసులుబాటు పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఈ నియమం ప్రకారం.. ఓ జట్టు ఒక ఆటగాడిని మరొక ఆటగాడితో భర్తీ చేసుకోవచ్చు. ఉదాహరణకు ఓ జట్టు బౌలింగ్ పూర్తి చేసిన తర్వాత, తమ బౌలర్‌ను ఓ బ్యాటర్‌తో భర్తీ చేసుకోవచ్చు.ఐపీఎల్‌లో ఇంపాక్ట్ ప్లేయర్ అంటూ 2023లో ప్రవేశపెట్టిన కొత్త వెసులుబాటు పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఈ నియమం ప్రకారం.. ఓ జట్టు ఒక ఆటగాడిని మరొక ఆటగాడితో భర్తీ చేసుకోవచ్చు. ఉదాహరణకు ఓ జట్టు బౌలింగ్ పూర్తి చేసిన తర్వాత, తమ బౌలర్‌ను ఓ బ్యాటర్‌తో భర్తీ చేసుకోవచ్చు. అంటే బౌలింగ్ ఒకరితో, బ్యాటింగ్ మరొకరితో చేయించుకోవచ్చు. ఇది జట్టుకు అదనపు ప్రయోజనాన్ని ఇస్తుంది. అయితే, ఈ ఇంపాక్ట్ ప్లేయర్ అనేది అంతర్జాతీయ ఫార్మాట్‌లో అందుబాటులో లేదు.ఈ ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధనను చాలా మంది మాజీలు తప్పు పడుతున్నారు. ఈ నిబంధన కారణంగా ఆల్ రౌండర్ల అవసరం తగ్గుతుందని అభిప్రాయ పడుతున్నారు. చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ఎంఎస్ ధోనీ కూడా ఈ నిబంధన పట్ల అంత సానుకూలంగా లేడు. 2024లో ధోనీ కూడా ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగినప్పటికీ, 2023లో మాత్రం ఈ నిబంధనను వ్యతిరేకించాడు. ఇంపాక్ట్ ప్లేయర్ గురించి 2023లో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఐపీఎల్ ప్రస్తుతం మంచి స్థానంలో ఉందని, దానికి మరింత మసాలా యాడ్ చేయాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించాడు.ఐపీఎల్ నిజంగా అద్భుతం. నాణ్యమైన క్రికెట్ ఆడుతున్నాం. ప్రతిభావంతులైన క్రికెటర్లు వస్తున్నారు. యువ క్రికెటర్లకు మంచి వేదిక దొరికింది. టీఆర్పీ బాగుంది. అది చాలు.. ఇంపాక్ట్ ప్లేయర్ అనేది ఆల్‌రౌండర్ల అవసరాన్ని తగ్గిస్తుంది లి అని ధోనీ వ్యాఖ్యానించాడు. ఇక, చెన్నై కెప్టెన్సీ విషయంలో కూడా ధోనీ స్పందించాడు. మ్యాచ్‌కు సంబంధించి 99 శాతం నిర్ణయాలన్నీ రుతురాజ్ మాత్రమే తీసు కుంటాడని, తాను కేవలం అతడికి అప్పుడప్పుడు సలహాలు మాత్రమే ఇస్తుంటానని ధోనీ చెప్పాడు.

## ఢిల్లీ, లక్నో హెడ్ టూ హెడ్..విన్ ప్రిడిక్షన్ ఎలా ఉందంటే..



18వ సీజన్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ నాల్గో మ్యాచ్ కాసేపట్లో ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్ల మధ్య మొదలు కానుంది. ఈ మ్యాచ్ విశాఖపట్నం వైఎస్సార్ స్టేడియంలో రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కానుంది. రాత్రి 7:00 గంటలకు టాస్ జరుగుతుంది. ఈ క్రమంలో ఇరు జట్లు కూడా ఈ మ్యాచులో ఎలాగైనా గెలిచి తీరాలని చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు జట్లు హెడ్ టూ హెడ్ ఆడిన మ్యాచులలో ఏ జట్టు ఎక్కువగా గెలిచింది. ఇప్పుడు ఎవరు గెలిచే ఛాన్స్ ఎక్కువగా ఉందనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

ఈసారి ఎవరు గెలిచే ఛాన్స్..ఐపీఎల్ 2008 నుంచి ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య మొత్తం ఐదు మ్యాచ్‌లు జరిగాయి. వాటిలో లక్నో 3 మ్యాచ్‌ల్లో గెలువగా, ఢిల్లీ క్యాపిటల్స్ 2 సార్లు విజయం సాధించింది. అయితే, గత సీజన్ గురించి మాట్లాడుకుంటే, రెండు జట్లు మొత్తం 2 సార్లు తలపడ్డాయి. ఇందులో లక్నో సూపర్ జెయింట్స్ రెండు సార్లు ఢిల్లీ క్యాపిటల్స్ చేతిలో ఓటమి పాలైంది. ఇక ఈసారి మాత్రం గూగుల్ గెలుపు అంచనా ప్రకారం చూస్తే ఢిల్లీ క్యాపిటల్స్ 54 శాతం గెలిచేందుకు అవకాశం ఉండగా, లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు 46 శాతం ఛాన్సుంది.ఈ స్టేడియంలో ప్రధానంగా..విశాఖపట్నం వైఎస్సార్ స్టేడియం పిచ్‌పై మొత్తం 15 ఐపీఎల్ మ్యాచ్‌లు జరిగాయి. వాటిలో మొదట బ్యాటింగ్ చేసిన జట్టు 8 మ్యాచ్‌ల్లో గెలిచింది. ఛేదించిన జట్టు 7 మ్యాచ్‌ల్లో గెలిచింది. ఇది కాకుండా టాస్ గెలిచిన జట్టు 8 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా, టాస్ ఓడిన జట్టు 7 మ్యాచ్‌ల్లో గెలిచింది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక

www.news9-india.com

news9.india News9India_ news9telugudaily

# ఓటీటీలో ధనుష్ హాలీవుడ్ మూవీ



పాన్ ఇండియా కల్చర్ కు అలవాటు హీరోల మనసు ఇప్పుడు గ్లోబల్ రీచ్ పై పడింది. అప్ కమింగ్ మూవీస్... హాలీవుడ్ రేంజ్ లో ఉండాలని ఆశపడుతున్నారు. ప్రజెంట్ హీరోల టార్గెట్ పాన్ వరల్డ్ అయితే.. అప్పుడెప్పుడో ఏకంగా హాలీవుడ్ మూవీలో నటించాడు కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ దాదాపు ఏడేళ్ల క్రితం 'ది ఎక్స్‌ట్రార్డినరీ జర్నీ ఆఫ్ ది ఫకీర్ మెరిశాడు. సినిమా టాక్ ఎలా ఉన్నా... ధనుష్ నటనకు మంచి మార్కులే పడ్డాయి. పలువురిని మెప్పించిన ఈ మూవీ ఇప్పుడు ఓటీటీకి వచ్చేస్తుండటంతో ధనుష్ ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. 2019లో వచ్చి థియేటర్లలో మాత్రమే సందడి చేసిన ఈ సినిమా ప్రస్తుతం యాపిల్ టీవీప్లస్ లో స్ట్రీమింగ్ అవుతోంది. అయితే ఇది కేవలం ఇంగ్లిష్ వెర్షన్‌లో మాత్రమే ఉంది. ఇప్పుడీ చిత్రాన్ని తెలుగులోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మార్చి 26 నుంచి ఆహాలో స్ట్రీమింగ్ కానున్నట్లు ప్రకటించారు. గోల్డ్ సబ్‌స్క్రిప్షన్ ఉన్న వారికి ఈ నెల 25 నుంచే అందుబాటులోకి రానుంది. కేవలం 92 నిమిషాల నిడివి ఉన్న ఈ చిత్రాన్ని దాదాపు రూ.175 కోట్లతో తెరకెక్కించారు. 'హు ట్రాప్డ్ ఇన్ యాన్ ఐకియా వార్డ్‌రోబ్' అనే ఫ్రెంచ్ నవల ఆధారంగా కెన్ స్కాట్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. హాలీవుడ్ నటులు బెన్ మిల్లర్, హెరిన్ మోరియార్టీ కీలక పాత్రల్లో నటించారు. ముంబైకి చెందిన లవశ్ పటేల్ స్ట్రీట్ మెజీషియన్. తనకు మంత్ర శక్తులు తెలుసునని అందరినీ నమ్మిస్తుంటాడు. తల్లి మరణాంతరం... పారిస్‌లో ఉన్న తన తండ్రిని వెతుక్కుంటూ వెళ్తాడు. అక్కడ ఊహించని పరిస్థితుల్లో ఐకియా వార్డ్ రోబ్‌లో చిక్కుకుంటాడు. ఆ తర్వాత ఏమైంది అన్న ఆసక్తికరమైన అంశాలు సినిమా చూస్తే అర్థమవుతోంది.

## జ్యోతిరావు పూలే జయంతికి బయోపిక్



సమాజంలోని అసమానతలపై పోరాటం చేసిన మహాత్ముడు జ్యోతిరావు పూలే బ్రిటీషర్స్ నుండి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను పొందడంతో పాటు, భారతదేశంలోని అట్టడుగు వర్గాలపై జరుగుతున్న దాష్టికాలపై పోరాటం చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే. తన జీవితాన్ని, భార్య సావిత్రిబాయి సహకారంతో పోరాటం, ప్రతిఘటన, సంస్కరణకు అంకితం చేసిన మహోన్నతుడాయన. కోట్లాది మంది జీవితాలలో వెలుగు నింపే ప్రయత్నం చేసిన జ్యోతిరావు పూలే జీవిత చరిత్రను అనంత్ మహదేవన్ వెండితెరపై ఆవిష్కరించారు. మార్చి 24న ఈ మూవీ ట్రైలర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఏప్రిల్ 11 జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఈ సినిమా జనం ముందుకు రాబోతోంది. ఇందులో జ్యోతీరావు పూలేగా ప్రతీక్ గాంధీ నటించగా, ఆయన భార్య సావిత్రిబాయిగా పత్రలేఖ నటించారు. మహారాష్ట్రలో అగ్ర వర్ణాల వారి దాడులను తట్టుకుని, మొక్కవోని విశ్వాసంతో కుల వివక్ష, బాలికల విద్యాబోధన, వితంతు మహిళల హక్కులకై పోరాడిన ఈ దంపతుల జీవిత గాథను స్ఫూర్తి దాయకంగా అనంత్ మహదేవన్ తెరకెక్కించినట్టు ఈ ట్రైలర్ చూస్తుంటే అర్థమౌతోంది.

## ఆవారాపన్ -2 ఆగమనం ఎప్పుడంటే



ప్రముఖ బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ఇప్పుడు తెలుగులో రెండు సినిమాలు చేస్తున్నాడు. అయితే... ఈ రెండు సినిమాల విడుదల... అనివార్య కారణంగా వాయిదా పడుతూ వచ్చింది. అందులో ఒకటి పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఓజీ' కాగా మరొకటి అడివి శేష్ 'జి2'. ఈ రెండు సినిమాలతో పాటు కొన్ని హిందీ చిత్రాల్లోనూ ఇమ్రాన్ హష్మీ నటిస్తున్నాడు. మార్చి 24 అతని పుట్టిన రోజు. ఆ సందర్భంగా ఇమ్రాన్ హష్మీ 2007లో వచ్చిన తన సక్సెస్ ఫుల్ మూవీ 'ఆవారాపన్'కు సీక్వెల్ చేయబోతున్నట్టు ప్రకటించాడు. నిజానికి కొద్దిరోజుల క్రితం 'ఆవారాపన్' సీక్వెల్ ఉండబోతోందని సోషల్ మీడియా ద్వారా ఇమ్రాన్ హింట్ ఇచ్చాడు. ఇక సోమవారం ఆ మూవీ రిలీజ్ డేట్ నూ ఇమ్రాన్ హష్మీ ప్రకటించాడు. అప్పట్లో 'ఆవారాపన్' మూవీని మోహిత్ సూరి దర్శకత్వంలో ముఖేశ్ భట్ నిర్మించారు. ఇప్పుడీ సీక్వెల్ ను నితిన్ కక్కర్ దర్శకత్వంలో విశేష్ భట్ నిర్మించబోతున్నాడు. తాజాగా విడుదల చేసిన 'ఆవారాపన్ -2' టీజర్ లో మూవీని వచ్చే ఏడాది ఏప్రిల్ 3న రిలీజ్ చేయబోతున్నట్టు తెలిపారు.

# 18 ఏళ్ల తర్వాత ఫ్యాన్స్ ముందుకు 'ఓజీ' విలన్.. ఆ సినిమాతో




బాలీవుడ్ స్టార్ యాక్టర్ ఇమ్రాన్ హష్మీ ఈరోజు తన 46వ పుట్టినరోజును జరుపుకుంటున్నారు. ఇమ్రాన్ హష్మీ అనగానే మనకు ఆయన ఇంటెన్స్ యాక్టింగ్ మాత్రమే గుర్తొస్తుంది. ఇమ్రాన్ హష్మీ 2003లో ఫుట్‌పాత్ సినిమాతో బాలీవుడ్‌లోకి రంగప్రవేశం చేశారు. కలియుగ్ (2005), అక్సర్ (2006), గ్యాంగ్‌స్టర్: ఎ లవ్ స్టోరీ (2006), జన్నత్ (2008), రాజ్: ది మిస్టరీ కంటిన్యూస్ (2009), మర్డర్ 2 (2011), ది డర్టీ పిక్చర్ (2011), జన్నత్ 2 (2012), మరియు రాజ్ 3 (2012) లాంటి పలు సినిమాల్లో తన నటనతో మెప్పించారు.
అయితే సోషల్ మీడియాకు ఇమ్రాన్ హష్మీ దూరంగా ఉంటారు. తన సినిమాలు ఏమైనా ఉంటేనే ప్రొమోషన్స్ కు బయట కనిపిస్తారు. లేకపోతే ఎక్కువ సమయం ఫ్యామిలీతోనే ఉంటారు. ఇక ప్రస్తుతం ఇమ్రాన్ హష్మీ 2025 లో మూడు చిత్రాల్లో నటిస్తున్నారు. వాటిలో పవన్ కళ్యాణ్ నటిస్తున్న మోస్ట్ ఎవేయిటెడ్ మూవీ ఒకటి. ఈ చిత్రంతోనే ఆయన టాలీవుడ్ లోకి గ్రాండ్ గా అడుగుపెట్టబోతున్నారు. ఈ సినిమాకు సుజీత్ రచన, దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌లో ఇమ్రాన్.. ఓమి భావు పాత్రలో మెరవనున్నారు. ఈ సినిమాను డీవీవీ దానయ్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. దీంతోపాటు.. తేజస్ విజయ్ డియోస్కర్ దర్శకత్వం వహించిన 'గ్రౌండ్ జీరో' సినిమాలోనూ ఇమ్రాన్ నటిస్తున్నారు. ఇది కాకుండా ఇమ్రాన్.. మరో తెలుగు చిత్రంలోనూ కనిపించనున్నారు. అదే అడివి శేష్ హీరోగా నటిస్తున్న గూఢచారి 2. ప్రస్తుతం ఈ మూవీ చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది. అయితే తాజాగా ఇమ్రాన్ హష్మీ.. తన ఫ్యాన్స్ ను గ్రీట్ చేశారు. తన 46వ బర్త్ డే సందర్భంగా కొత్త చిత్రం 'ఆవారాపాన్- 2' ను ప్రకటించారు. ఈ మూవీ 2007లో రిలీజైంది. అయితే ఈ మూవీకి కొనసాగింపుగా పార్ట్ 2 ను త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఇమ్రాన్ హష్మీ తెలిపారు. ఈ మూవీని ఏప్రిల్ 2026లో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. కొంచెం లేట్ అయింది కదూ అంటూ తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

# షాకింగ్ లుక్‌లో దర్శనం ఇచ్చిన అక్కినేని కోడలు



తెలుగు అమ్మాయిలు హీరోయిన్‌గా ఆఫర్లు దక్కించుకోవడం కష్టం అనుకుంటున్న సమయంలో బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్‌లోనూ సినిమాలు చేసి నటిగా తనను తాను నిరూపించుకున్న ముద్దుగుమ్మ శోభితా ధూళిపాళ. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన శోభితా రాణా,కోల్గేట్, రిలయన్స్ ట్రెండ్స్, గోద్రెజ్ వంటి బ్రాండ్‌లకు మోడల్‌గా వ్యవహరించింది. ఇండియాస్ బెస్ట్ సినీస్టార్స్ కి ఖోజ్ అనే రియాల్టీ షోలో వైల్డ్ కార్డ్ పెర్ఫార్మర్‌గా కూడా పాల్గొంది. 2013లో మిస్ ఇండియా పోటీల్లో పాల్గొని మిస్ ఇండియా ఎర్త్ 2013 టైటిల్‌ను గెలుచుకుంది. ఆ తర్వాత సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా మారింది. రామన్ రాఘవ్ 2.0 (సైకో రామన్)తో తన అరంగేట్రం చేసింది. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో నటిస్తూ తనకంటే ప్రత్యేక గుర్తింపు దక్కించుకుంది. ఇదే సమయంలో హీరో నాగ చైతన్యతో ప్రేమయాణం సాగించి మరింత వార్తల్లో నిలిచింది. ముఖ్యంగా నాగ చైతన్య వల్లే శోభిత ధూళిపాళ లైఫ్ లైన్‌లోకి వచ్చింది. సమంతతో విడాకుల తీసుకున్న తర్వాత తెలుగు హీరోయిన్ శోభిత ధూళిపాళతో రిలేషన్‌లో మెయిన్‌టైన్ చేశాడు. ఈక్రమంలోనే డిసెంబర్ 4వ తేదీన వీరి వివాహం జరిగింది. అతి కొద్దిమంది సమక్షంలోనే వీరి వివాహం జరిగింది. పెళ్లి తర్వాత తన సినిమాలతో బిజీ అయిపోయింది శోభిత. పెళ్లి అనంతరం అటు నాగ చైతన్య తిరిగి తన సినిమాలతో బిజీగా అయిపోగా, ఇటు శోభిత సైతం సినిమా షూటింగ్‌ల్లో పాల్గొంటుంది. వీరిద్దరు తమ సినిమా షూటింగ్‌లకు కొంత గ్యాప్ ఇచ్చిన హనీమూన్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. పెళ్లి తర్వాత ఇద్దరు తమ తమ సినిమాలతో బిజీగా మారారు. వీరిద్దరు తమ హనీమూన్ పీరియడ్‌ను సైతం పూర్తి చేసుకున్నారు. ఇటీవలే 'వోగ్' మ్యాగజైన్ కోసం ఫోజులిచ్చారు.

## విజయ్ ఆఖరి చిత్రం రిలీజ్ డేట్ ఫిక్స్.. ఎన్నికల సమయంలోనే





ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ ప్రస్తుతం రాజకీయాల్లో బిజీగా ఉన్నారు. 2026లో తమిళనాడులో జరిగే శాసనసభ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా ప్రణాళికలు వేస్తున్నారు. అయితే విజయ్ ఆఖరి చిత్రం జన నాయగన్ పై అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. విజయ్ ను స్క్రీన్ పై చూసే ఆఖరి చిత్రం కావడంతో ఫ్యాన్స్ భారీ ఆశలు పెట్టుకున్నారు. అయితే ఈ మూవీ రిలీజ్ డేట్ ను తాజాగా ప్రకటించారు. ఈ మూవీని 2026 సంక్రాంతి కానుకగా జనవరి 9, 2026లో రిలీజ్ చేయనున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. జన నాయగన్ మూవీలో పూజా హెగ్డే ఫీమేల్‌లీడ్‌లో నటిస్తోంది. బాబీ దేవోల్, మమితా బైజూ ప్రియమణి, ప్రకాశ్ రాజ్ లాంటి స్టార్స్‌కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి హెచ్. వినోద్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా సాగుతోంది. గతేడాది ఫిబ్రవరిలో విజయ్ రాజకీయ పార్టీ తమిళగ వెట్రి కళగం(టీవీకే) ప్రారంభించారు. అయితే లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం పోటీ చేయలేదు. ఇతర పార్టీలకు కూడా మద్దతు ఇవ్వలేదు. 2026లో జరిగే రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో ఇప్పటికే ప్రకటించారు.

## హీరోయిన్‌ని ప్రెగ్నెంట్ చేసి రూ. 2 కోట్లు ఇచ్చి తప్పించుకున్న తెలుగు స్టార్ హీరో



రొమాన్స్, ఎఫైర్లు అనేవి ఈ రోజుల్లో సర్వసాధారణం. ఇక సినీ సెలబ్రిటీల గురించి అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తెలుగుతో పోలిస్తే బాలీవుడ్‌లో ఇలాంటివి కాస్తా ఎక్కువుగా కనిపిస్తుంటాయి. బాలీవుడ్‌లో హీరో, హీరోయిన్ల మధ్య రూమర్స్ చాలానే వినిపిస్తుంటాయి. అయితే హీరో కారణంగా ఓ హీరోయిన్ ప్రెగ్నెంట్ అయిందనే వార్త ఇప్పుడు తెలుగు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. తెలుగు ఇండస్ట్రీలో పెద్ద కుటుంబానికి చెందిన ఓ హీరో తనతో నటించిన హీరోయిన్‌తో ప్రేమలో పడ్డాడు. సదరు హీరోయిన్ కూడా మనోడితో ప్రేమలో మునిగిపోయింది. ప్రేమ పేరుతో ఆ నటుడు హీరోయిన్ ఇంటికి వెళ్లడం .. ఆమె అతని ఇంటికి వెళ్లడం వంటివి చేస్తుండేవారు. వీరిద్దరు లివ్ ఇన్ రిలేషన్షిప్‌లో ఉండటంతో హీరోయిన్ గర్భవతి అయింది. దీంతో అందరు ఆమెను ఆ హీరో పెళ్లి చేసుకుంటాడని భావించారు. కానీ హీరోయిన్‌ను పెళ్లి చేసుకోవడం ఆ హీరోకు ఇష్టం లేదని తెలుస్తోంది. తో తమ రిలేషన్‌కు గుడ్ బై చెప్పాలని చూస్తున్నారట. దీనిలో భాగంగానే ఆ హీరోయిన్‌ను అబార్షన్ చేయించుకోవాలని ఒత్తిడి చేస్తున్నట్టు తెలుస్తోంది.

# మేకప్ లేకపోతే ఈ హీరోయిన్ ఏంటి ఇలా ఉంది



మేకప్ అంటే ముఖం మీద అందంగా తీర్చిదిద్దుకోవడానికి ఉపయోగించే వివిధ రకాల ఉత్పత్తుల సముదాయం. ఇది ప్రతి ఒక్కరి అభిరుచి మరియు అవసరాలను బట్టి మారుతూ ఉంటుంది. కొంతమందికి లైట్ మేకప్ నచ్చగా, మరికొందరికి హెవీ మేకప్ నచ్చుతుంది .హీరోయిన్ల మేకప్ గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. మేకప్ లేకుండా హీరోయిన్లు బయటకు రారు. కొంతమంది హీరోయిన్లు మేకప్ లేకుండా బయటకు వస్తే గుర్తించడం కాస్తా కష్టమే. సరిగ్గా ఇప్పుడు ఇలాంటి ఘటనే ఒకటి వెలుగులోకి వచ్చింది.
ఓ హీరోయిన్ మేకప్ లేని ఫొటోను షేర్ చేసింది. దీంతో ఈ ఫొటోలో ఉన్నది ఎవరా అని గుర్తించడం నెటిజన్లకు కాస్తా కష్టంగా మారింది. ఆ హీరోయిన్ మరెవరో కాదు బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా కపూర్. హీరోయిన్ కరీనా కపూర్ క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన కరీనా కపూర్ ..ఆ తర్వాత హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. సల్మాన్, షారుక్ వంటి స్టార్ హీరోలతో నటించి ఫుల్ క్రేజ్‌ను సంపాదించుకుంది. ఇక ఎఫైర్ల విషయంలో కూడా కరీనా కపూర్ ముందు వరుసలో ఉందనే చెప్పాలి. పలువురు హీరోలతో సాగించిన ఎఫైర్స్ కూడా ఆమెకు క్రేజ్‌ను తెచ్చిపెట్టింది. బాలీవుడ్ స్టార్ హీరో షాహిద్ కపూర్‌తో కరీనా కపూర్ ప్రేమయాణం సాగించింది. వీరిద్దరు కొన్నాళ్లు రిలేషన్‌లో ఉన్నారు. పెళ్లి చేసుకుంటానుకున్న వీరిద్దరు అభిప్రాయభేదాలు తలెత్తడంతో విడిపోయారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861